ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ కరుణాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి పుల్ల కరుణాకర్ సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, 24గంటలు అందుబాటులో ఉంటారని అన్నారు. ఏదైనా సహాయం కోసం డయల్100 కి గానీ, దగ్గరలో ఉన్న పోలీసు లకు గాని సమాచారమిస్తే చర్యలు చేపడతామన్నారు. మానేరు, గోదావరి పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జలాశయాలు, చెరువులు, వాగుల ,ప్రాజెక్టుల వద్దకు ప్రజలు, మత్స్యకారులు కూడా చేపల వేటకు వెళ్లకూడదని సూచించారు. గ్రామాలలో పాత ఇండ్లు, గుడిసెలలో,శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కూలిపోయే పరిస్థితిలో ఉంటే సమాచారం అందిస్తే సురక్షిత ప్రదేశాలకు తరలిస్తామన్నారు. ఎక్కడైనా రోడ్లు తెగిపోయినా, వరద ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్, హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, ముందు జాగ్రత్తగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని ఆదేశించారు. ఇతర శాఖ ల అధికారులతో సమన్వయంతో పనిచేసి ఎలాంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.భారీ వర్షం, బలమైన గాలుల సమయంలో విద్యుత్ తీగలు, స్తంబాలు, ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండాలని, తడి చేతులతో స్విచ్ బోర్డులు ముట్టకోవద్దని పేర్కొన్నారు. అత్యవసరం అయితేనే బయటికి రావాలని ఎస్పి కరుణాకర్ సూచించారు. ప్రజలందరూ ఈ భారీ వర్షాల దృష్ట్యా తగిన జాగ్రత్తలు పాటిస్తూ వరదల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.



ముంపు నివారణకు చర్యలు : మేయర్

నవతెలంగాణ-వరంగల్



నగరంలో ముంపు నివారణకు చర్యలు చేప డుతున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బుధవారం కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషాతో కలిసి క్షేత్ర స్థాయిలో వరంగల్‌లోని ముంపు ప్రాంతాలను పరిశీలించారు. వరద తీవ్రత ఉన్న ఎన్‌టీఆర్ నగర్‌లో పర్య టించి త్వరలో సమస్య పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. నగరంలో చాలా ఏళ్లగా కొన్ని ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని, దీనని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా 43 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారని, ప్రస్తుతం ఒక కేంద్రం లో ప్రజలు ఆవాసం పొందుతున్నారని అన్నారు. భవిష్యత్తులో నగరం ముంపు బారిన పడకూడదనే చర్యలు చేప డుతున్నట్టు చెప్పారు. వరంగల్ నగరానికి స్ట్రోమ్ వాటర్ డ్రైన్‌ల నిర్మాణాలకు నిధులు విడుదల చేయడం వల్ల శివనగర్, ప్రాంతంలో పనులు కొనసాగుతున్నాయని అన్నారు. హన్మకొండ పరిధిలో నిధుల కేటాయింపు వల్ల నయీంనగర్ డక్ట్ నిర్మాణం వల్ల ఆ ప్రాంతం ముంపునకు గురికాలేదని అన్నారు. వరంగల్ ప్రాంతం లో అభివృద్ధి పనులు కొనసాగుతూ న్నాయని, బల్దియా పరిధి లోని అన్ని నియోజక వర్గాలలో లో అట్టి పనులు పూర్తయ్యే క్రమం లో ముంపు పరిస్థితి ఉండబోదని అన్నారు. ఎన్‌టీఆర్ నగర్‌కు శాశ్వత పరిష్కారం కోసం బొంది వాగు నాలా వద్ద ఫాలింగ్ శెట్టర్‌ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. వచ్చే వర్షాకాలం లోగా సమస్య కు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అందిస్తున్న నిధుల వల్ల స్టాం వాటర్ డ్రైన్ లకు పరిష్కారం లభించనుందని అన్నారు. 30 ఏళ్ల నుండి సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యకు పరి ష్కారం లభిస్తుందని అన్నారు. గతం లో అనేక ప్రభుత్వా లు మారాయని, తెలంగాణ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులకు వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్టు చెప్పారు. దీంతో ఎన్నో ప్రాంతాలు అభివద్ధి చెందాయని తెలిపారు. కీర్తి బార్ ఏరియా, పెరుక వాడ,జన్మభూమి జంక్షన్, చెన్నా రెడ్డి కాలనీ ప్రాంతాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు సిద్దం రాజు, ముష్కమల్ల అరుణ సుధాకర్, వస్కుల బాబుతో పాటు సీఎంహెచ్‌ట డాక్టర్ రాజేష్, బయలజిస్ట్ మాధవ రెడ్డి, డీసీపీ ప్రకాష్ రెడ్డి, ఈఈ సంజయ్, ఎంహెచ్‌ట డాక్టర్ జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలి

మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం మానుకోటలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తోపాటు కలెక్టర్ శశాంక శరత్ చంద్ర తోపాటు మానుకోట శివారు మున్నేరు వాగును మంత్రి సందర్శించి మాట్లాడారు. వర్షాల దృష్ట్యా అధికారులు, పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎవరికి ఏ సహాయం కావాలన్నా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. మహబూబాబాద్ లోని పలు కాలనీల్లో నిలిచిన నీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు సాధ్యమైనంతవరకు ఇంటి బయటకు రావద్దని కోరారు.

వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

జిల్లాల్లో ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం యావత్తు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. బుధవారం మహబూబాబాద్‌లో మహబూబాబాద్, ములుగు భూపాలపల్లి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. భారీ వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్ధవంతంగా



ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది అందరూ తమ తమ కార్య స్థానాల్లోనే అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎవరు కూడా సెలవుల్లో వెళ్లకుండా, పూర్తి అప్రమత్తతో విధులు నిర్వర్తించేలా చూడాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టి, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రోడ్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా సత్వర చర్యలు తీసుకోవాలని, వరద ఉధృతి తగ్గిన వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌లకు వర్ష ప్రభావిత ప్రాంతాల నుండి ఏదైనా సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా సిబ్బందిని సమాయత్త పర్చాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా చేపలు పట్టే వారు, ఈత సరదా కోసం పిల్లలు, యువత చెరువులు, వాగులోకి దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

హోటల్‌లో సందడి చేసిన మంత్రి

నవతెలంగాణ-తొర్రూరు



ప్రతినిత్యం ఒకవైపు పాలనతో.. మరోవైపు రాజకీయాల్లో నిత్యం బిజీబిజీగా గడిపే మంత్రి సత్యవతి రాథోడ్ బుధవారం తొర్రూరులోని హెూటల్‌లో స్వయంగా ఆమ్లెట్ వేసి సందడి చేశారు. మహబూబాబాద్ పర్యటన ముగించుకొని హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో భోజనం విరామం సమయంలో తొర్రూరులోని రోడ్డు సమీపంలో ఉన్న ఓ హెూటల్ వద్ద ఆగారు. హెూటల్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బందితో మంత్రి ముచ్చటించారు. వారు వంట చేస్తుండగా వారితో కలిసి మంత్రి స్వయంగా ఆమ్లెట్ వేసి సిబ్బందికి వడ్డించారు. దీంతో హెూటల్ సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. సమయం దొరికినప్పుడల్లా కుటుంబ సభ్యులకు తాను స్వయంగా వంట చేసి పెడతానని ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ వెల్లడించారు.




ప్రజలకు ప్రమాదకరంగా బీజేపీ విధానాలు

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్

నవతెలంగాణ - మట్టెవాడ

దేశంలో బీజేపీ అనుసరిస్తున్న విధానాలు ప్రజలకు ప్రమాదకరంగా ఉన్నాయని, మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను మరో వర్గం నగ్నంగా ఊరేగించిన ఘటన దేశాన్ని కుదిపేస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్ అన్నారు. వరంగల్ జిల్లా ఖిలావరంగల్ మండలం రామ సురేందర్ భవన్‌లో పార్టీ బూత్ లెవెల్ కమిటీ సమావేశం డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అదితిగా ఆయన హాజరై మాట్లాడారు. బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనతో దేశంలో దారుణాలు జరుగుతున్నాయని అన్నారు. మణిపూర్ సంఘటన ఈ కోవలోకే వస్తుందని అన్నారు.రెండు అదివాసి తెగల మధ్య చిచ్చు పెట్టి హింసాత్మక సంఘటనలకు అంకురార్పణ చేసిందని అన్నారు. మణిపూర్‌లో మహిళల పై జరిగిన దారుణాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా మణిపూర్ అండగా సేవ్ మణిపూర్ పేరిట సీపీఐ(ఎం) భారీ ర్యాలీ నిర్వహించారు. మణిపూర్ రాష్ట్రం కోసం వరంగల్ జిల్లాలో కూడా పార్టీ నాయకులు వేలాది మంది ప్రజలు నల్లదుస్తులు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారన్నారు. బాధిత గిరిజన మహిళలకు న్యాయం చేయాలని, దారుణానికి ఒడిగట్టిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేయకపోవడం గమనార్హమన్నారు. జిల్లాలో ఉన్న కార్యకర్తలు అందరు రోబోయే రోజులలో క్రమ శిక్షణతో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి రంగయ్య మాట్లాడుతూ మణిపూర్ కేసును సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించి కేంద్రంను, రాష్ట్రంను హెచ్చరించే వరకు బీజేపీ ప్రభుత్వానికి అర్థం కాలేదన్నారు. మణిపూర్ లాంటి ఘటనలు రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనేనని, ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగశాయిపేట ఏరియా కమిటీ కార్యదర్శి మాలోతు సాగర్, ఏరియా కమిటీ సభ్యులు మాలోతు ప్రత్యుష, జ్యోతి, గణేపాక ఓదెలు, లక్క రమేష్, దాసు, కేవీపీస్ ఏరియా కార్యదర్శి కుమార్, సోషల్ మీడియా కార్యదర్శి చందు, తదితరులు పాల్గొన్నారు.



కేటిపీపీకి తగ్గిన బొగ్గు నిల్వలు

నవతెలంగాణ-గణపురం

మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షంతో కేటీపీపీలో బొగ్గు నిల్వలు తగ్గిపోయాయి. మొరంచవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది మండలంలో ఉన్న చిన్నచిన్న చెరువులు పూర్తిగా నిండి ముత్తడి పడుతుండగా బుధవారం నాటికి ఘనప సముద్రం చెరువులో 23 అడుగుల నీరు చేరుకుంది కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు నిల్వలు నిండుకునే పరిస్థితి ఏర్పడింది. సింగరేణిలో భారీ వర్షాల కారణంగా బొగ్గు తీయడంలో అంతరాయం కలగడంతో కేటీపీపీకి చేరుకునే బొగ్గు నిలువలు తగ్గిపోయాయి. ఇలాగే వర్షాలు కురిస్తే ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం ఉంది.

ఎడతెరపి లేని వాన... ఎర్రబారుతున్న పత్తి మొక్కలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో చెరువులు, కుంటలు, వాగులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గ్రామాల్లో రోడ్లన్నీ బురదలో చిత్తడిగా మారాయి. పత్తి పంటలు నీట మునిగాయి. పాత పూరిల్లు పాక్షికంగా దెబ్బతిని ఇంటి గోడలు నేలమట్టమవుతున్నాయి. మండలంలో ఈ ఏడాది తొలకరి జల్లులు ఆలస్యంగా పలకరించడంతో 15 గ్రామాల్లో మొత్తం 5,620 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. నెలరోజుల క్రితం అడపాదడపా పడిన తేలికపాటి వర్షానికి మొక్కలు మంచిగా మొలిసి ఏపుగా పెరుగుతున్న దశలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు రైతన్నలకు శాపంగా మారి తీరని నష్టాన్ని మిగిల్చాయి. వ్యవసాయ అధికారుల అంచనా ప్రకారం 500 ఎకరాల్లో పత్తి పంట నిట మునిగి కొట్టుకపోయింది. చేన్లలో ఇసుక మెటలు పెట్టి భారీగా ఒర్రెలు





కోశాయి. దుక్కులు దున్నుడు మొదలుకొని విత్తనాలు, కూలీల వరకు ఒక్కొక్క రైతు ఎకరాకు రూ.10 నుంచి రూ.12 వేల వరకు ఖర్చు చేశాడు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి చేన్లలో నీరు నిలిసి పత్తి ఎర్రబారడం,తెగుళ్ల ఆశించించడంతో పత్తి రైతులకు మళ్ళీ తీవ్రంగా నష్టాలు సభవించేలా ఉన్నాయి. నిలిచిన నీరును సాధ్యమైనంత వరకు బయటకు పంపించాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచనలు ఇస్తున్నారు.

తీవ్రంగా నష్టపోయాం : సమ్మయ్య, రైతు

ఈ ఏడాది 5 ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి సాగు చేశాను. కౌలుతో కలుపుకొని రూ.1.50 లక్షల పెట్టుబడి అయింది.కురుస్తున్న వర్షాల కారణంగా తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. పత్తి ఎర్రబారడంతోపాటు మొక్కలు నీటిలో మునిగిపోయాయి.

ప్రభుత్వం ఆదుకోవాలి : పెరక రమేష్ రైతు

నాకున్న నాలుగు ఎకరాల్లో పత్తి వేశాను,ఇటీవల వారం రోజులు కురిసిన భారీ వర్షాలకు ఇప్పటికే రెండెకరాల్లో పత్తి నీట మునిగిపోయి చెను ఇసుక మేటలు పెట్టాయి. ఉన్న కాస్త రెండెకరాల పత్తిని కాపాడుకుందామంటే రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి ఎర్రబారుతోంది.

రైతులు ఉదయం, సాయంత్రం చెనుల్లో నిలిసిన వరదనీటిని బయటకు పంపించే పనిలో నిమగ్నమయ్యారు.

భారీ వర్షాలతో ఏజెన్సీ ప్రాంతం అతలాకుతలం

పొంగి పరవళ్ళు తొక్కుతున్న గోదావరి

ముంపుప్రాంతాల్లో ప్రజలను

అప్రమత్తం చేసిన అధికారులు

గిరిజన గ్రామాల్లో వైద్యశిబిరాలు

నవతెలంగాణ - ములుగు

జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో గోదావరి నది పరవళ్ల తొక్కుతోంది. భారీ వరదలతో వివిధ ప్రాజెక్టులు, చెరువులకు గోదావరి ఉధృతి పెరిగింది. దీంతో బుధవారం అధికారులు అప్రమత్తమయ్యారు. గోదావరి ఎగువన ఉన్న తుపాకుల గుడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్‌కు వరద వచ్చి చేరుతుండటంతో 59 గేట్లు ఎత్తి 7,30000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. రామప్ప సర్సులోకి 30 ఫీట్లు, లక్నవరం 31 ఫీట్లు నీటి మట్టం చేరుకుంది. మల్లూరు, గుండ్ల వాగు ప్రాజెక్టులు ఇప్పటికే మత్తల్లు పరవళ్ళు తొక్కుతున్నాయి. దీంతో జంపన్న వాగు కూడా పొర్లి పొంగి ప్రవహిస్తోంది.

జిల్లాలో బుధవారం భారీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా వెంకటాపురం మండలంలో 193 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా గోవిందరావుపేట మండలంలో 9.0 మిల్లీమీటర్లు, వెంకటాపూర్ 12.2, ములుగులో 12.4, తాడువాయిలో 24.4, కన్నాయిగూడెంలో 56.4, ఏటూరు నగరంలో 61.6, మంగపేటలో 140.0, వాజేడులో 94.4 వర్షపాతం నమోదైంది. దీంతో గోదావరి నది పేరూరు వద్ద 14.880, రామన్నగూడెం వద్ద 13.660 మీటర్ల ఎత్తున నీరు ప్రవహిస్తున్నది. రాత్రికి రాత్రి కురుస్తున్న భారీ వర్షాలతో అధికారులు ప్రమాద హెచ్చరికలు జారీ చేసే అవకాశాలు ఉన్నాయి.

తిమ్మంపేట పెద్ద చెరువుకు మత్తడి

మంగపేట : మండలంలోని తిమ్మంపేట పెద్ద చెరువు మత్తడి పడి వరదనీరు పొంగిపొర్లుతుంది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువు ఎగువ ప్రాంతాల్లోని అబ్బాయిగూడెం, బాలన్న గూడెం, బీసీ కాలనీలకు చెందిన వరద చేరువులోకి చేరి నిండు కుండను తలపిస్తుండగా మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షానికి చెరువు మత్తడి పడి 2 క్యూసెక్కుల నీరు వరద పారుతోంది. దీంతో ఆయకట్టులోని సుమారు 5 వందల ఎకరాల్లోని వర నాట్లు నీట మునిగినట్లు రైతులు తెలిపారు. మత్తడితో చెరువు ప్రాంతాంలోని లోతట్టు ఆవాసాల్లోకి వరదనీరు చేరినట్లు గ్రామస్తులు తెలిపారు. సంబందిత అదికారులు స్పందించి లోతట్టు ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నారు.











అప్రమత్తంతా ఉండాలి : కలెక్టర్ఇలా త్రిపాఠి

గోదావరి పరివాహక ప్రాంతాల గ్రామాలతో పాటు లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చూడాలి. వాగులు వంకలు పొంగి పొర్లు తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటికి రావాలి. వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి. నేడు, రేపు జిల్లాకు రెడ్ అలెర్ట్ జారీచేశారు. గోదావరి నది, చెరువులు,వాగులు ఉప్పొంగి ప్రవహిస్తునందున, వాటికీ దగ్గరలో ఉన్న తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఈత సరదా కోసం పిల్లలు, యువత చెరువులు, వాగులోకి దిగకుండా, సెల్ఫీలు దిగడానికి, చేపలు పట్టడానికి వెళ్ళొద్దు. జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇంటి నుండి బయటికి రాకుడదు. అత్యవసర సాయం కోసం హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేశాం. అత్యవసర సేవల కోసం ప్రజలు సంప్రదించొచ్చు.



గంజాయి స్మగ్లర్ల అరెస్ట్

43 కిలోల గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-కాజీపేట

అక్రమంగా గంజాయి రవాణాకు పాల్పడుతున్న ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకొని వారి నుండి భారీస్థాయిలో గంజాయిని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనపరచుకున్న సంఘటన బుధవారం వెలుగు చూసింది. కాజీపేట ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.... వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో సిబ్బంది మంగళవారం రాత్రి కాజీపేట రైల్వే స్టేషన్, ఫాతిమా నగర్ బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో గస్తి నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులు అనుమానంగా కనిపించి పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నం చేయగా వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న రెండు బ్యాగులను తనిఖీ చేయగా సుమారు రూ.10 లక్షల విలువైన 43 కిలోల గంజాయి లభ్యం కాగా స్వాధీనపరచుకున్నారు. నిందితులు మహారాష్ట్ర జల్నా జిల్లా సత్న గ్రామానికి చెందిన లకం అర్జున్, షేక్ సోహెల్‌గా గుర్తించారు. వీరు జీవనోపాధి కోసం వారి గ్రామాలలో కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. సులభంగా డబ్బు సంపాదించలానే ఆలోచనలతో ఏడాది కాలంగా సీలేరు, ఎలమంచిలి, వైజాగ్ ప్రాంతాల నుంచి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి కాజీపేట నుండి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. జూలై 25 న ఎలమంచిలిలో గంజాయిని కొనుగోలు చేసి రైలు ద్వారా హైదరాబాద్‌కు చేరుకొని హైదరాబాదు నుండి రైలులో రాయచోటి, మహారాష్ట్రకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. 43 కిలోల గంజాయితో బయలుదేరి కాజీపేట రైల్వే స్టేషన్‌కి కొంత దూరంలో రెండు బ్యాగులను తీసుకొని రైలు దిగి పక్కనే ఉన్న చెట్ల పొదల్లో వదిలేసారు. కొన్ని గంటలు కాజీపేట పరిసర ప్రాంతాల్లో ఉంటూ చీకటి పడిన తర్వాత ఎవరూ లేని సమయంలో బ్యాగులను తీసుకొని హైదరాబాద్ వెళ్లే ఆలోచనతో ఉండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అక్రమంగా గంజాయిని తరలిస్తున్న నిందితులను పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించిన ఎస్సైలు తిరుపతి, సౌమ్య, హెడ్ కానిస్టేబుల్ ఖలీల్, కోటి, వీరమల్లు, రషీద్, రవీందర్, వెంకటరమణ ఆయుబ్, లాలయ్యను ఉన్నతాధికారులు అభినందించారు.



ఒక్క రోజే ఐదు సాధారణ ప్రసవాలు

ప్రశంసించిన ఉన్నతాధికారులు

నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రంలోని తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిన్న మంగళవారం ఒక్కరోజే 5 సాధారణ ప్రసవాలు (నార్మల్ డెలివరీ లు) అయ్యాయి. బాలింతలు, పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారు. తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్యం వైద్యాధికారి డాక్టర్ రణధీర్, స్టాఫ్ నర్సులు సంతోష్ కుమారి విజయనిర్మలను తగు జాగ్రత్తలు తీసుకొని ఒక్కరోజే 5 నార్మల్ డెలివరీలను చేశారు. తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సాధారణ ప్రసవాల విషయంలో మంచి పేరు ఉంది. గత సంవత్సరంలో కూడా ఎక్కువ నార్మల్ డెలివరీలు అధికంగా కావడంతో జిల్లా స్థాయిలో అవార్డులు కూడా లభించాయి. బంజర, తాడ్వాయి, మేడారం, రంగాపూర్ గ్రామాలకు చెందిన గర్భిణీలు ఐదుగురు నార్మల్ డెలివరీలయ్యారు. ఒక్క రోజే ఐదు నార్మల్ డెలివరీ అవ్వడం, తాడ్వాయి వైద్యాధికారి రాణదీర్ ను స్టాఫ్ నర్స్ లను, వైద్య సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రణధీర్ మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణీ అయిన మొదటి నుండి చివరి వరకు పాపా, బాబు అయ్యేంతవరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, మహిళలు గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేయించుకోవాలని, సుఖప్రదమైన ప్రసవాలు జరుగుతాయని అన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో గిరిజన మహిళ సుఖ ప్రసవం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం గిరిజన మహిళ సుఖ ప్రసవం చేసినట్లు డాక్టర్ సుకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సుకుమార్ మాట్లాడుతూ ఈనెల 25వ తారీకు రామపట్నం గుత్తి కోయగూడెం నుండి గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు తరలించబడిన నిండు గర్భిణీ అయినా కోర్స పోపే ఈరోజు పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వడం జరిగిందన్నారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని వారికి కేసీఆర్ కిట్ కూడా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుకుమార్‌తో పాటు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

పేదలు ఆత్మగౌరవంతో జీవించాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. భూపాలపల్లి పట్టణంలో వేషాలపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఇంటి హక్కు పత్రాలు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తో కలిసి పాల్గొని మాట్లాడారు. భూపాలపల్లి జిల్లాలో రెండు బ్లాక్లలో 960 ఇండ్ల నిర్మాణ పనులు ప్రభుత్వం చేపట్టిందని, వీటిలో 544 ఇండ్లకు పారదర్శకంగా లాటరీ పద్ధతిన లబ్దిదారులను ఎంపిక చేసామని, అందరి సమక్షంలో ఇండ్ల కేటాయింపు చేసి నేడు హక్కు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 544 ఇండ్లకు తాగునీటి సరఫరా కోసం 50 లక్షలు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. త్వరలో సంప్ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేసి ప్రతి ఇంటికి నీటి సరఫరా చేస్తామని తెలిపారు. లబ్దిదారులు ఇంటి హక్కు పత్రం పొందిన తర్వాత వారి ఇంటికి తాళం వేసుకొని, విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ,వారం రోజుల్లో విద్యుత్ కనెక్షన్ అందుతుందన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఇంటి హక్కు పత్రాలు పొందుతున్న లబ్దిదారులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరికి సొంతింటి కలను మన ముందు ఉంచిన ముఖ్య మంత్రి కేసీఆర్‌కు జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి 100శాతం సబ్సీడితో పూర్తి ఉచితంగా పేదలకు అందిస్తు న్నామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు మాత్రమే పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 53 లక్షల నిధులతో ఇక్కడ లబ్దిదారులు వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం కమ్యూ నిటీ హాల్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. నీటి సరఫ రా కోసం ప్రభుత్వం 50 లక్షల నిధులు మంజూరు చేసిం దని, పనులు పూర్తి చేసి ప్రతి ఇంటికి పైన ట్యాంక్ ఏర్పా టు చేసి నీటి సరఫరా చేస్తామని తెలిపారు.ఈ డబల్ బెడ్ రూం కాలనికి కేసీఆర్ కాలనీ అని నామకరణం చేస్తూ ఆవరణలో స్థానిక ఉండే ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆకాంక్షించిన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పెర్సన్ సెగ్గం వెంకట రాణి,వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మునిసిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్, స్థానిక కౌన్సిలర్ బానోతు రజిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





ఐబీ డీఈఈగా బసవ ప్రసాద్‌గౌడ్



నవతెలంగాణ-గణపురం

గణపురం ఐబీ డీఈఈగా బసవ ప్రసాద్‌గౌడ్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఐబీ డీఈ మేరీ సుధా ములుగు జిల్లాకు బదిలీ కావడంతో ఆమె స్థానంలో భూపాలపల్లి డీఈఈగా పనిచేస్తున్న బసవ ప్రసాద్‌గౌడ్‌కు పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించారు. దీంతో బుధవారం సాయంత్రం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఐబీ అధికారులు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

వరంగల్ పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పుల్ల కరుణాకర్ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుకొని పూల బొకే అందజేశారు. అనంతరం ఇరువురు అధికారులు పలు అంశాలపై చర్చించారు.

కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఎస్పీ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పుల్ల కరుణాకర్ బుధవారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు.



ఒక మంచి పోలీస్ ఆఫీసర్ కరుణాకర్‌రావు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఒక మంచి పోలీస్ ఆఫీసర్(ఎస్ఐ)గా మండల ప్రజల మన్ననలను పొందిన అధికారి సీహెచ్ కరుణాకర్‌రావు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్‌లో సీఐ పదోన్నతి పొందిన సీహెచ్ కరుణాకర్ రావును కాంగ్రెస్ పార్టీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ సీఐగా పదోన్నతిపై వెళ్తున్న కరుణాకర్‌రావు మండల ప్రజానీకంతో ఎంతో గౌరవాన్ని పొందారని, ప్రజల మనసులో ఫ్రెండ్లీ పోలీసుగా స్థానం సంపాదించారని అన్నారు. భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులను అధిష్టించాలని కోరారు. అనంతరం కరుణాకర్‌రావును సన్మానించరు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, సహకార సంఘ పాలకవర్గ సభ్యులు జెట్టి సోమయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, ఎంపీటీసీలు చాపల ఉమాదేవి - నరేందర్ రెడ్డి, ఏడుకొండలు, చల్వాయి ఉపసర్పంచ్ హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలి : టీఎస్‌యూఎస్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణిలో కాల పరిమితి చెల్లిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని కార్మిక సంఘాలకు సింగరేణిలో సమాన హోదా కల్పించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాలరాజ్ భవనంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017 లో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగగా, దాని కాల పరిమితి 2019 వరకు అయినప్పటికీ, ఇంకా ఆ సంఘాలు గుర్తింపు సంఘం గానే సంస్థలో చలామణి అవుతున్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్, గుర్తింపు సంఘం దాని అనుబంధ సంఘమైన టీబీజీకేఎస్ కావడమే ఇందుకు కారణమన్నారు. సింగరేణి సంస్థ కూడా బీఆర్ఎస్ ప్రభుత్వానికి,పాలకులకు, టీబీజీకేఎస్‌లకు జేబు సంస్థగా మారి నిబంధన తుంగలో తొక్కుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఆర్ఎల్‌సి, సిఎల్‌సిలు ఆదేశాలు జారీ చేయడమే కాకుండా అప్పటివరకు అన్ని గుర్తింపు కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలని ఆదేశాలు ఇచ్చిందని అన్నారు. అయినా సింగరేణి అధికారులు భేఖాతరు చేస్తున్నారని దుయ్యబట్టారు. డైరెక్టర్ పా చొరవ తీసుకొని గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగే వరకు అన్ని గుర్తింపు కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, కాసర్ల ప్రసాద్ రెడ్డి, రాళ్లబండి బాబు, జయశంకర్, శ్రీధర్, రవి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



నూతన గ్రామపంచాయతీగా ప్రకటించాలి

గ్రామపంచాయతీ సాధన సమితి అధ్యక్షులు ఈక సాగర్

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలంలోని సర్వాపూర్ గ్రామపంచాయతీ పరిధి జగ్గన్నగూడెం గ్రామంలో 135 ఇండ్లు, ఛత్తీష్‌ఘడ్ రాష్టం నుండి వలస వచ్చిన గొత్తికోయల 15ఇండ్లు మొత్తం జనాభా 600 వరకు ఉంటుందని, అధికారులు స్పందించి తక్షణమే జగ్గన్నగూడెం గ్రామాన్ని ప్రత్యేకంగా గ్రామ పంచాయతీగా గుర్తించాలని పంచాయతీ సాధన సమితి అధ్యక్షులు ఈక సాగర్ కొరారు. బుధవారం జగన్నగూడెం రాదారిపై ధర్నా నిర్వహించి వారు మాట్లాడారు. కొత్తగా పంచాయతీగా ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయని అధికారులు మా గ్రామాన్ని తక్షణమే సందర్శించి ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వాలని అన్నారు. నూతన గ్రామ పంచాయతీ కోసం జిల్లా కలెక్టర్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావును కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహా దారులు, సోషల్ వర్కర్ గుండెబోయినరవిగౌడ్, గౌరవ అధ్యక్షులు ఈక కుమార్, ఉపాధ్యక్షులు నాలి సాంబయ్య, గుమ్మడి లక్ష్మి నర్సయ్య గుమ్మడి సమ్మక్క, ఈక రేణుక, కోటేం సమ్మయ్య ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య శ్రీకాంత్, లింగస్వామి, 100 మంది ప్రజలు పాల్గొన్నారు.



ఘనంగా దనసరి సూర్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు ఎమ్మెల్యే సీతక్క కుమారుడు ధనసరి సూర్య జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సీతక్క వారసుడు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ విభాగం సెక్రటరీ సూర్య హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సూర్యను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, ఎంపీటీసీలు చాపల ఉమాదేవి - నరేందర్ రెడ్డి, గోపిదాసు ఏడుకొండలు, చల్వాయి ఉపసర్పంచ్ తేళ్ల హరిప్రసాద్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు పడిదల సాంబయ్య మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆగని వానలు.. తీరని సమస్యలు

అబ్బాయిగూడెం రోడ్డుకు గండి

నవతెలంగాణ-మంగపేట

మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు పలు గ్రామాల్లోని చెరువులు మత్తళ్లు పడి పొంగిపొర్లు తుండగా అబ్బాయిగూడెం ప్రధాన రోడ్డుకు గండి పడి వరద ఉద్రుతంగా ప్రవహిస్తోంది. శనిగకుంటకు వెళ్లే దారిలోని పెద్ద ఒర్రె సైతం పొంగిపొర్లుతూ రాకపోకలు నిలిచిపోయాయి. పలు గ్రామాల లోతట్టు ప్రజలు వరదల్లో గడుపుతున్నారు. ప్రధానంటీ గ్రామాల్లో పారిశుద్య పనులు చేపట్టాల్సిన గ్రామపంచాయతీ సిబ్బంది నిరసన దీక్షల్లో ఉండడంతో సహాయ చర్యలకు ఇబ్బంది కలుగుతుంది. మండల అధికారులు స్థానికంగా ఉన్న గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇతర అధికారులతో సహాయక చర్యలు చేపడుతున్నారు. మరో రెండు మూడు రోజులు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తుండడంతో మండల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికే తిమ్మంపేట పెద్ద చెరువు, రామచంద్రునిపేట ఊర చెరువు, మంగపేట ఊర చెరువు, చెరుపల్లి చెరువులు నిండి మత్తళ్ళు పడడానికి సిద్ధంగా ఉన్నాయి. మండల కేంద్రంలోని గౌరారం వాగు, కమలాపురం ఎర్రవాగు, మల్లూరు వాగు, రాజుపేట మునలమ్మవాగులు పొంగిపొర్లుతున్నాయి. గోదావరి సైతం వరద ఉద్రుతితో ప్రవహిస్తుండగా లోతట్టు ప్రాంతాలైన మంగపేట పొద్మూరు. సినిమాహాల్ వడ్డెర కాలనీ, కమలాపురం , చుంచుపల్లి, వాడగూడెం, రాజుపేట, అకినేపల్లి మల్లారం గ్రామాల ముంపు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముంపు ప్రాంత ప్రజలను ఏ సమయంలోనైన పునరావాస కేంద్రాలకు తరలించేందకు రెవిన్యూ పోలీస్ అధికారులు సిద్దంగా ఉన్నారు.

వర్షాలకు కూలిన ఇండ్లు

తిమ్మంపేట బొడ్రాయి సమీపంలోని పెద్దారపు రాజుకు చెందిన పక్కా ఇళ్ల భారీ వర్షాలకు నేల కూలింది. ఇంటి గోడలు తడిసి కూలినట్టు బాధితుడు వాపోయాడు. కూలీ పనులు చేసుకుని జీవించే తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు. అలాగే నర్సింహ సాగర్ గ్రామపంచాయతీ నరేందర్‌రావు పేటకు చెందిన తాటి అనురాధ పూరిల్లు నేల కూలింది. ఇంట్లో ఉన్న వారికి స్వల్ప గాయాలైనట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని బాధిత గిరిజన కుటుంబం కోరింది.

జలమయమైన అభ్యుదయ కాలనీ

గోవిందరావుపేట : వానాకాలం వచ్చిందంటే వరదల బురదలమై పోతున్నామని అభ్యుదయ కాలనీవాసులు వాపోతున్నారు. అభ్యుదయ కాలనీ ఏర్పాటై 30 సంవత్సరాలు దాటింది. నేటికీ అభివృద్ధికి నోచుకోలేదు. రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, అన్ని వీధులకు కరెంటులైన్లు, ఎత్తు





ప్రదేశాలకు తాగునీటి సమస్య, అంగన్వాడి భవనం తదితర మౌలిక సదుపాయాలు లేవు. ఇదే విషయమై అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదని స్థానికులు వాపోతున్నారు. ఏటా వర్షాకాలంలో ఈ కాలనీకి పై భాగంలోని పొలాల్లోని వరద నీరు మొత్తం కాలనీలోకి చేరుకుంటోంది. దీంతో ఉన్న రోడ్లకు గండ్లుపడుతున్నాయి. నిలువ నీటితో దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాదుల భారీన పడుతున్నారు. కాలనీలోకి వెళ్లే రోడ్డుపై ఇటీవల 12 ఫీట్ల వెడల్పుతో సీసీ పనులు ప్రారంభించారు. రోడ్డు వెడల్పు చిన్నగా ఉందని, రెండు సంవత్సరాలైనా పూర్తికాలేదని స్థానికులు వాపోతున్నారు. రోడ్డుకిరువైపులా మొరంపోసి చదును చేయుంచాలని చెప్పినా పట్టించుకోని దుస్థితి. ఇటీవల కాలనికి వచ్చిన మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్‌కు వినతి పత్రాలిచ్చిన పట్టించుకోవట్లేదని వాపోతున్నారు. సమస్యలకు శాశ్వతపరిష్కారం చూపాలని కోరుతున్నారు.

కల్వర్టులను పరిశీలించిన డీపీఓ

కాటారం : కాటార మండలంలో గల కల్వర్టులను డిపిఓ ఆశలత పరిశీలించారు. గత పది రోజుల కురుస్తున్న భారీ వర్షాల మూలంగా మండలంలోని పోతుల్వాయి, ఓడిపిలవంచ, ధన్వాడ గ్రామాల పరిధిలో గల కల్వర్టులు ఎత్తిపోస్తున్నాయి. నీటి ప్రవాహం అధికంగా ఉన్న క్రమంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శిలకు డిపిఓ ఆదేశించారు. ప్రవాహంలో పశువులు, మనుషులు వెళ్లకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. డిపిఓ వెంట ఎంపీ ఓ ఉపేంద్రయ్య, కార్యదర్శులు ఉమాదేవి, శేఖర్ తదితరులు ఉన్నారు.

కూలిన ఇండ్లను పరిశీలన

రేగొండ : వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షం వల్లనా రేగొండ గ్రామంలో ఇల్లు కూలిపోయిన మాడ రామ, మంతెన సరస్వతి , సామల అమ్మక్క,బండి పోషయ్య కుటుంబాలను సర్పంచ్ ఏడు నూతుల నిశిధర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. బాధితులకు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సహాయం అందేలా చూస్తామని అన్నారు. శిధిలావస్థలో వున్న ఇంట్లో ఉండకూడదని, కరెంట్ స్థంబాలు ముట్టుకోవద్దని, చెట్లకింద ఉండకూడదని, పిడుగులు పడే అవకాశం ఉందని బయటకు వెళ్లకూడదని అన్నారు. చెరువు కట్టలు తెగిపోయే పరిస్థితి ఉంటే గ్రామపంచాయతీలో తెలపాలన్నారు. గ్రామ కార్యదర్శి తుల్జారాణి, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు కారోబార్ ముష్క రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : అధిక వర్షాల కారణంగా కాళేశ్వరం- మహాదేవపూర్ జాతీయ రహదారి పై అడ్డంగా చెట్టు కూలి పడిపోయి ఉంది. కాళేశ్వరం యువకులు స్పందించి చెట్టుని తొలగించారు. పలు గ్రామాల్లో చెట్లు పొదలు పడిన చోట శ్రమదానం చేశారు.



విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన భూపాలపల్లి మండలం ఆజాంనగర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఆజాంనగర్ గ్రామానికి చెందిన బియ్యాల మోహన్‌కు చెందిన గేదె రోజులాగే మేతకు వెళ్ళింది. గ్రామ సమీపంలోని ఎర్రగడ్డ వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైర్ తగిలి ప్రమాదవశాత్తు మృతి చెందింది. పాడి గేదె విలువ సుమారు రూ.60,000 ఉంటుందని బాధితుడు తెలిపాడు. కాగా నిరుపేద కుటుంబానికి చెందిన బియ్యాల మోహన్ కుటుంబానికి ప్రభుత్వం స్పందించి ఆర్థికపరంగా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ గోవిందుల రాజమ్మ కోరారు.

విద్యుద్ఘాతంతో మేక మృతి

పంబాపూర్ గ్రామం అరిగా చిన్న వీరయ్య చెందిన మేక గ్రామంలోని ముదిరాజ్ కార్యాలయం వద్ద ట్రాన్స్ఫార్మర్ కరెంటు స్తంభానికి తగిలి ప్రమాదవశాత్తు మృత్యువాతపడింది. దాని విలువ రూ.15 వేలు ఉంటుందని, బాధితుడుని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ బంటు అనూష రమేష్, ఎంపీటీసీ దార ప్రశాంతి, వార్డు సభ్యులు కోరారు.




కాంభోజ చెరువుకు బుంగ

వరద ఎక్కువైతే తూము కొట్టుకుపోయే ప్రమాదం

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం నర్సింగాపూర్ లోని కాంబోజ చెరువుకు ప్రమాదం పొంచి ఉంది. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద ఉధతి కి చెరువు నిండిపోయింది, దీంతో తూము పక్కన పెద్ద బుంగ ఏర్పడింది. ఈ బుంగ గత ఎడాది పడడంతో రైతులు తాత్కాలికంగా పూడ్చి వేశారు. సంబంధిత అధికారులకు తెలియజేసిన తూతూ మంత్రంగా సర్వేలు నిర్వహించి చేతులు దులుపుకున్నారు. ఈ సీజన్లోనైనా బుంగను లేకుండా పూడ్చుతారని రైతులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొచ్చిన కూడా పట్టించుకోలేదు. దీంతో వారం రోజుల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద ఉధృతితో చెరువు నిండిపోయింది. గమనించిన రైతులు మట్టి పోసారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బుంగను పూడ్చివేయాలని, లదంటే కట్ట తెగే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బుంగను పూడ్చాలని రైతులు కోరుతున్నారు.



కిష్టారావుపేటలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల పరిధి కృష్ణరావుపేట గ్రామంలో ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో బుధవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచిం చారు. నిషేధిత పదార్థాలైన గుట్కా గుడుంబా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు చేపడతామని తెలిపారు. యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

గిరి వికాసం లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో గిరి వికాసం పథకం కింద నిర్దేశించిన లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 261 బ్లాక్ యూనిట్లకు 545 మంది లబ్ధిదారులకు బోరు బావులు తవ్వించేందుకు సర్వే నిర్వహించి మొత్తం 218 బోర్ పరిపాలన అనుమతులు మంజూరు చేశామని, ఇందులో 158 పూర్తి కాగా మరో 60 బోరు బావులు పెండింగ్‌లో ఉన్నాయని అధికా రులు వివరించారు. గిరి వికాసం పథకం కింద గిరిజన రైతులకు ఉచితంగా బోరు బావులు తవ్వించే విద్యుత్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు డిమాండ్ నోటీస్ అందించి విద్యుత్ సరఫరా చేయడంలో తీవ్ర జాప్యం చేయడం వల్ల విద్యుత్ శాఖ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరి వికాసం కింద బోర్లు తవ్వకం పూర్తయిన వాటికి అధికారులు విద్యుత్ సరఫరా



కోసం దరఖాస్తు పెడుతున్నప్పటికీ డిమాండ్ నోటీస్ ఇచ్చి విద్యుత్ సరఫరా చేయడంలో అలసత్వం వహించడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారం రోజులలో విద్యుత్ సరఫరా పనులు డిమాండ్ నోటీసు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పోడు భూముల్లో ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులకు అవగాహన కల్పించాలని, ఆసక్తి గల రైతులను గుర్తించి ఆయిల్ పామ్ సాగుకు చర్యలు తీసుకోవాలని ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి పురుషోత్తం, అదనపు గ్రామీణ అభివద్ధి అధికారి అవినాష్, అటవీ, విద్యుత్ శాఖ, ఉద్యాన వన, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ - ములుగు

విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పి చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలో మండల రిసోర్స్ పర్సన్‌లకు మూడు రోజులుగా నిర్వహిస్తున్న తొలి మెట్టు శిక్షణ ముగింపు కార్యక్రమం జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా బడే నాగజ్యోతి హాజరై మాట్లాడారు. మన ఊరు - మన బడి ద్వారా దశల వారీగా ప్రభుత్వ పాఠశాలలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్టు తెలిపారు. పాఠశాలల్లో ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి విద్యాశాఖ గత విద్యా సంవత్సరం ప్రారంభించిన తొలిమెట్టు కార్యక్రమం విజయవంతం కావడం శుభపరిణామమని అన్నారు. అదే స్ఫూర్తితో ఈ విద్యా సంవత్సరం కూడా తొలిమెట్టును పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి



ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు పనిచేయాలని అన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ వారు తొలిమెట్టు కార్యక్రమం కోసం తీసిన అవగాహన పాఠశాల లఘు చిత్రాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తొలిమెట్టు కార్యక్రమ సమన్వయకర్త బద్దం సుదర్శన్ రెడ్డి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు రాజు, సాంబయ్య, రమాదేవి, జిల్లా రిసోర్స్ పర్సన్లు రమేష్, రాజేష్, శ్రీరంగం, షర్మిల, దేవి వరప్రసాద్, రాంబాబు, 9 మండలాల నుంచి వచ్చిన మండల రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

ఎస్ఎంహెచ్ వసతి గృహాలు ఏర్పాటు చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహాదేవపూర్



మినీ గిరిజన ఐటీడీఏగా అనుకుంటున్న మహాదేవ్ పూర్ మండల కేంద్రంలో గిరిజన విద్యార్థులకు ఎస్టీ ఎస్ఎంహెచ్ వసతి గృహాలు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర్ కిరణ్ కోరారు. వారం రోజుల నుండి నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర ఐదవ రోజు బుధవారం మహాదేవ్ పూర్ మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలో జూనియర్ డిగ్రీ కళా శాల పరిధి పలిమెల , కాటారం, మహాదేవ్ పూర్ మండలాల నుంచి వందల సంఖ్యలో విద్యార్థులున్నారని అన్నారు. వారు ఇంటి నుండి రోజు వచ్చే స్తోమత లేక మధ్య లోనే విద్య కు దూరమవుతున్నారని అన్నారు. జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ మండల కేంద్రంలో సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. బీసీ బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరుకుందని, నూతన భవనం మంజూరు చేయాలన్నారు. ఎస్టీ బాలుర వసతి గృహంలో మరుగు దొడ్లు లేనందువల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కేజీబీవీ వసతి గృహంకు కాంపౌండ్ లేదని, ఇతర పాఠశాలల్లో సరైన వసుతులు లేవని వాపోయారు. పెండిం మెస్, కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయాలన్నారు. లేదంటే పోరాటాలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, రిత్విక్, విజయ్, అశ్విత్, సాయి చరణ్ కాటారం మండల అధ్యక్షులు కార్తీక్, మహాదేవపూర్ మండల అధ్యక్షుడు గోమాస నరేష్ పాల్గొన్నారు.



గణపురం ఎస్సైగా సాంబమూర్తి

నవతెలంగాణ-గణపురం

గణపురం పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా మచ్చ సాంబమూర్తి నియమితులయ్యారు. కొమరంభీం. ఆసిఫాబాద్ జిల్లా నుండి గణపురం బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై అభినవ్ కాటారం పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా సాంబమూర్తిని గణపురం ఎస్ఐగా నియమిం చారు. ఎన్నికల నియమాలి నేపథ్యంలో పోలీసుల బదిలీలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో గణపురం ఎస్ఐగా సాంబమూర్తి శుక్రవారం బాధ్యతలు చేపట్టనున్నారు.



పోలీసుల విస్తృత తనిఖీలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈ నెల 28 నుంచి ఆగస్టు 3 వరకు మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు.బుధవారం పెద్దపల్లి - భూపాలపల్లి జిల్లా సరిహద్దుల్లో కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేశ్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు.ప్రధాన కూడళ్లలో కూంబింగ్ నిర్వహించి సరిహద్దుల్లో ఉన్న ప్రధాన కల్వర్టులను తనిఖీలు చేశారు.నాగులమ్మ క్రాస్ వద్ద ద్విచక్ర వాహనాలతోపాటు ఇతర వాహనాల డ్రైవింగ్, ఇతర పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూర్ పోలీసులు పాల్గొన్నారు.



స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన మార్క రాజు ఇటీవల వడదెబ్బతో మృతిచెందాడు. బుధవారం బాధిత కుటుంబాన్ని తోటి స్నేహితులు పరామర్శించి రూ.5లక్షల ఆర్థిక సాయం అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజు గీతావృత్తి కొనసాగిస్తూ ప్రయివేట్ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా కూడా పనిచేశాడు. రెండు నెలల క్రితం ఎండల తీవ్రతతో వడదెబ్బకు గురై అస్వస్థకు గురై మృతిచెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు చిన్నవారు కావడంతో ఒక్కొక్కరిపై రూ.2లక్షల50 వేల చొప్పున ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్ పేపర్లను అందించారు.



ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని జాదురావుపేట గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామస్తులంతా పాలొఓని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో బంధుమిత్రులు రావడంతో ప్రతి కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సర్పంచ్ ఆత్మకూరి రాజయ్య మాట్లాడుతూ భూదేవి- శ్రీలక్ష్మి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. కార్యక్రమాన్ని ప్రముఖులు సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటారంపీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి దంపతులు, కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య పాల్గొన్నారు.



కవర్లు పంపిణీ....

నవతెలంగాణ-గోవిందరావుపేట

విస్తతంగా కురుస్తున్న వర్షాల వల్ల లక్ష్మీపూర్ పంచాయతీలో పలువురి ఇల్లు లు కురుస్తుండడంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం కవర్లు పంపిణీ చేసినట్లు సర్పంచ్ లావుడియా స్వాతి వాగా తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు కొత్తపల్లి ప్రసాదరావు ఆధ్వర్యంలోఇక లక్ష్మి 95 సంవత్సరాలు పెంకుటిల్లు కూలిపోవడంతో పారదాల్లో నివాసం ఉంటుంది. లక్ష్మి తడవకుండా ఉండేందుకు కవర్ అందించారు. బోధబోయిన కవిత గాంధర్ల రామకష్ణలకు టార్పాలిన్లు కిచెన్ సెట్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యులు లావుడియా వాగా, వార్డ్ సభ్యులు ఈక రజినీ, గందర్ల సాంబాయ్య, గోగు సమ్మయ్య, రేగ నాగేశ్వర రావు, నర్సయ్య , సురేశ్, తదితరుల పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కోమల్‌రెడ్డి

నవతెలంగాణ-వేలేరు



వేలేరు ఎస్సై గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన హరితను వేలేరు గ్రామానికి చెందిన పీఆర్టీయూ టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దండ కోమల్‌రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సైని కలిసిన వారిలో కోమల్‌రెడ్డితో పాటు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు, వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డిలు ఉన్నారు.

జీపీ భవన నిర్మాణానికి స్థల విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని ఏబి తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికిగాను ఏబి తండా పరిధిలోని చాంప్లాతండాకు చెందిన హర్యావత్ రాందస్ బుధవారం స్థలాన్ని విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మాలోతు ప్రమీల గోపినాయక్ ఉప సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు కిషన్ నాయక్, బిజెపి మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, నాయకులు జాటోతు భద్రునాయక్, వెంకన్ననాయక్, వార్డు సభ్యులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-ఐనవోలు

నవతెలంగాణ పత్రిక లో మానవత్వం చాటుకున్న చిన్నరాజు అనే శీర్షికలో మానవతాదక్పథంతో ఒక ప్రాణాన్ని కాపాడిన సమాచారం మంగళవారం ప్రచురణ జరిగింది. ఈసందర్భంగా దానికి స్పందిస్తూ బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లెపల్లి పరమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నల్లబెట్ట చిన్న రాజును బుధవారం సన్మా నించడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జన్ను కుమార్ స్వామి, ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య ఎంపీటీసీ కల్పనామధుకర్, ఉపసర్పంచ్ అడ్డగుడి సతీష్, పీఏసీఎస్ చైర్మన్ తండ వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చింత బాబు, వార్డు నెంబర్లు చింత అశోక్, మొలుగూరి మహేందర్, శ్రీను, గుడి డైరెక్టర్ పాక ఉపేందర్, మొలుగూరి బాబు, బరిగల ఇసాక్, కుల సంఘాల పెద్ద మనుషులు పాల్గొన్నారు.

సీఐ, ఎస్సైల బదిలీలు

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ పోలీస్ డివిజన్ పరిధిలోని ఆజంజాహి మిల్స్‌కాలనీ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ బదిలీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలువురు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లను బదిలీలు చేస్తూ బుదవారం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిఐ, ఎస్ఐ లను బదిలీ చేయగా ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా పని చేస్తున్న డి.మల్లేష్ బదిలీపై పరకాల డివిజన్ పరిధిలోని శాయంపేట ఎంహెచ్ఓగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇంతేజార్‌గంజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టనున్నారు. మిల్స్ కాలనీ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా ఖ మ్మం కమిషనరేట్ నుండి టి.సురేష్ నియమితులయ్యారు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో సబ్‌ఇన్స్పెక్టర్‌గా పని చేస్తున్న టి.సుమన్ సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

నేరాల నియంత్రణలో సాంకేతికత ఎంతో కీలకం

వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్

నవతెలంగాణ-హసన్‌పర్తి



నేరాల నియంత్రణలో సాంకేతికత ఎంతో కీలకమని వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఇటీవల సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ హసన్‌పర్తికి చెందిన నేదునూరి చంద్రమోహన్ నియామకమయ్యారు. ఈసందర్భంగా చంద్రమోహన్ పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత వరంగల్ నగర పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా సీపీ రంగనాథ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో సాంకేతికపరమైన విధివిధానాలు ఎంతో కీలకమన్నారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకొని సైబర్ నేరాలను నియంత్రించి ప్రజలను చైతన్యవంతం చేసి రక్షించాలన్నారు.

ఇంటిపై పడిన పిడుగు.. రూ.లక్ష ఆస్తి నష్టం

నవతెలంగాణ-కాజీపేట

గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కాజీపేట మండలం సోమిడి ప్రగతినగర్ కాలనీ నందు యాట హర్షవర్ధన్ రెడ్డి ఇంటిపై బుధవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో పిడుగు పడడం జరిగింది. పిడుగు పాటుకు ఇంట్లో ఉన్న ఎలక్ట్రికల్ వస్తువులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, పై కప్పు గోడ పూర్తిగా ధ్వంసం అయింది. సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టంజరిగిందని. పిడుగుపాటుకు నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

ఈనెల 31న ప్రాంతీయ సంఘ సహకార భూమి పూజకు ఏర్పాట్లు

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా/మట్టెవాడ

ఈనెల 31వ తేదీన జరగబోయే సహకార సంఘం కళాశాల భూమి పూజకు సహకార, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పంచాయతీరాజ్, రూరల్‌డెవలప్‌మెంట్ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావులు రానున్న సందర్భంగా ములుగు రోడ్డులోని సునీల్ గార్డెన్స్ లో నిర్వహించిన సన్నాహక సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు. ఈసందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ ఒక్కరి కోసం అందరం-అందరి కోసం ఒక్కరు అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా అనేక రంగాల వారు సహకార సంఘాలుగా ఏర్పడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఒకరికి ఒకరు అండగా నిలబడుతూ సహకార సంఘాలని బలోపేతం చేశారని తెలిపారు. అదేవిధంగా సహకార సంఘాల విజ్ఞప్తి మేరకు సహకార కళాశాల ఏర్పాటు కొరకు గౌరవ మంత్రివర్యులు నిరంజన్‌రెడ్డి జిల్లా కలెక్టర్ కోరిన వెంటనే హన్మకొండ అంబేద్కర్‌భవన్ ప్రక్కన స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. కావున కళాశాల ఏర్పాటు కొరకు ఈ నెల 31వ తేదీన భూమి పూజ కార్యక్రమం అనంతరం అంబేద్కర్‌భవన్‌లో



సహకార సంఘాల సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున సభ్యులు అందరు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు విజయలక్ష్మీ సురేందర్, నర్సింగ్ ,కల్పలత సూపర్ బజార్ ఎండి.జగన్మోహన్‌రావు, కల్పలత సూపర్ బజార్ చైర్మన్ జనార్దన్, వైస్ చైర్మన్ షఫీ, సహకార సంస్థ కళాశాల ప్రిన్సిపాల్ యాకూబ్, సహకార సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

నవతెలంగాణ-మట్టెవాడ



వ్యవసాయరంగాన్ని సంక్షోభంలోకి నెట్టిన మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలమల్లేష్ పిలుపునిచ్చారు. వరంగల్ శివనగర్‌లో తమ్మెరభవన్‌లో చిలు వేరి విజయ అధ్యక్షతన జరిగిన వరంగల్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం రెండవ మహాసభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన బీకేఎంయూ వరంగల్ జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. బీకే ఎంయూ జిల్లా అధ్యక్షురాలుగా సిలువేరు విజయ, ప్రధాన కార్యదర్శిగా అక్కపెల్లి రమేష్, ఉపాధ్యక్షులుగా ఎం.నరసింహ స్వామి, పిట్టల సతీష్, సహాయ కార్య దర్శిగా తాళ్లపల్లి జాన్‌పాల్ 16 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టి వేసిన మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, మోడీ హయాంలో కార్మికులు, కర్షకులు ఏ ఒక్క వర్గం కూడా బాగు పడలేదని పేర్కొన్నారు. భారత్ కార్మిక మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు టి.వెంకటరాములు మాట్లాడుతూ పీకేఎంయూ జాతీయ మహాసభలు నవంబర్ 2 నుండి 5 వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగు తున్నాయని ఈమహాసభలు జయప్రదం చేయాలని, ఈమహాసభలకు ముందు సంఘం సభ్యత్వం పూర్తి చేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈయొక్క మహాసభలలో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి మేకల రవి, బీకేఎంయూ జాతీయ నాయకులు మోత లింగారెడ్డి , సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమే ష్‌లు పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో రాణ మరియమ్మ ఆరోగ్యం, భిక్షపతి, సుప్రియ, బండారి, లక్ష్మిప్రభాకర్ రేవతి, జ్యోతి, సుకన్య, తదితరులు పాల్గొన్నారు.



ఏసీపీకి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

నవతెలంగాణ-దామెర

దామెర మండల బీఆర్ఎస్ నాయకులు ఇటీవల పరకాల ఏసీపీగా కిషోర్‌కుమార్ పదవి బాధ్యతలు చేపట్టగా దామెర మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ, వైస్ఎంపీపీ జాకీర్‌అలీ, మండల యూత్ అధ్యక్షుడు మెంతుల రాజు, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అత్తర్ తదితరులున్నారు.

వరంగల్ నగరంలో వరుణుడి ప్రతాపం

జలమయమైన లోతట్టు ప్రాంతాలు, కాలనీలు

నవతెలంగాణ-వరంగల్

బంగాళాఖాతంలో వాయుగుండంగా మారడంతో అల్పపీడనం ఏర్పడి ఈఏడాది వర్షాకాలంలో మొదటి సారిగా ఆదివారం అర్ధరాత్రి నుండి బుధ వారం వరకు వరణుడు ప్రతాపంతో ఎడతెగకుండా కుండపోత వర్షం కురుస్తుంది. భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. నగరంలో మూడు రోజుల నుండి దంచి కొడుతున్న వానలకు లోతట్టు ప్రాంతాలలో మోకాళ్ళ లోతు నీళ్లు చేరడంతో పలు కాలనీలో ఇండ్లలోకి నీళ్లు చేరడం వల్ల నిత్యావసర సరుకులు తడ వడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ల పైన వరద నీరు మోకాళ్ళ లోతు వరకు చేరడంతో ట్రాఫిక్ వ్యవస్థ స్తంభించిపోయింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దంచి కొడుతున్న వానలకు వరంగల్ నగరంలోని ముంపు ప్రాంతాలు జలమయమయ్యాయి. . రెండు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు. ఉరుములు మెరుపులు పడుతాయని, వరంగల్ జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. అవసరం ఉంటే తప్ప బయటికి వెళ్ళరాదని అధికారులు చెప్పారు. చాలా మంది ఇళ్లకే పరిమితమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి సహాయ సహకారాలు అందించారు. ఎంహెచ్‌నగర్, ఎస్సార్ నగర్, ఎస్ఎస్‌నగర్, పద్మనగర్, సాయి గణేష్ కాలనీ, మాధురకాలనీ, వాజ్‌పేయి కాలనీ, బిఆర్‌నగర్, చాకలి ఐలమ్మ కుంట, ఎన్టీఆర్ నగర్, ఎస్ఎస్ నగర్, లెనిన్ నగర్, కీర్తిబార్, పెరుకవాడ, చెన్నారెడ్డి కాలనీలలో నీళ్లు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 23ముంపుప్రాంతాలు కురుస్తున్న వర్షాలకు జలమయమయ్యాయి.

కూలీల కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట



కూలీల కనీస వేతన చట్టం అమలు 1948 కనీస వేతనాల చట్టం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి పెరిగిన ధరలకు అనుగుణంగా సామాజిక ఆర్థిక చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సమ్మయ్య మాట్లాడుతూ 2013 ఉమ్మడి రాష్ట్రంలో కనీస వేతనాల చట్టాన్ని సవరించి ఆరోజు ధరలకు అనుగుణంగా రేట్లు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. తొమ్మిదేండ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ కార్మికుల ను నిర్లక్ష్యం చేస్తూ పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా రోజు కు కూలీ రూ. 600లు ఇవ్వాలని, కనీస వేతన చట్టాన్ని సవరణ చేయాలని లేనిపక్షంలో కూలీలను సమీకరించి గ్రామాల్లో కూలి పోరాటాలను ఉధతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోళ్ల సాంబయ్య, దుగ్గొండి మండల కార్యదర్శి పుచ్చకాయల నరసింహారెడ్డి, ఏదునూరి వెంకన్న, మాదాసి యాకుబ్ , మొగులూజు శారద, ఇస్లావత్ రవి, కొత్తపెల్లి మాధవి, కవిత, రాస మల్ల రజిత, ధారా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-కెయుక్యాంపస్

తెలంగాణ రాష్ట్రంలోని 14 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1356 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ డిమాండ్ చేశారు. గురువారం కాకతీయ యూనివర్సిటీలోని కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ నుండి నుండి యూనివర్సిటీలో రిలే నిరాహార దీక్షలు చేయాలని ఇప్పటికీ సుమారు 76 రోజులపాటు వివిధ ఆందోళన కార్యక్రమాలు చేసినా కాని ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం మూలంగా ఈ పరిస్థితి తలెత్తిందని, ఈ ప్రభుత్వం రెగ్యులరేషన్ కేజీ నుంచి డిగ్రీ వరకు చేశారు కాని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయకపోవడం శోచనీయమని అందుకు శుక్రవారం నుంచి కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం జనరల్ సెక్రటరీ ఆర్డీ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ జరుపుల చందులాల్, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ కె.మధుకర్‌రావు, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ కల్పన, స్వప్న, ప్రసన్న రాణి, లక్ష్మీ, మంజుల, డాక్టర్ విజయ్‌కుమార్, సంతోష్, శశిధర్, డాక్టర్ సంగీత్‌కుమార్, డాక్టర్ బ్లేస్సి ప్రియాంక, డాక్టర్ చంద్రశేఖర్‌రావు, కిషన్ డాక్టర్ శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు

వేలేరు గ్రామ సీనియర్ నాయకులు నిరంజన్ మృతి

అంతిమయాత్రలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు

నవతెలంగాణ-వేలేరు



వేలేరు గ్రామ సీనియర్ రాజకీయ నాయకులు బత్తుల నిరంజన్ (52) మంగళవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. అతని భార్య బత్తుల జ్యోతి ప్రస్తుత వేలేరు గ్రామ ఎంపీ టీసీ-2గా వ్యవహరిస్తున్నారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. జోరు వాన కురుస్తున్నా బుధవారం జరిగిన అతని అంతిమయాత్రలో ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి, జెడ్పిటీసీ చాడ సరితా విజేందర్ రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, వేలేరు సర్పంచ్ కాయిత మాధవ రెడ్డి, ఎంపిడిఓ లక్ష్మిప్రసన్న, ఎంపిఓ విమల, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు, మండలంలోని తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వివిద పార్టీల నాయ కులు, ప్రజలు పాల్గొన్నారు.

పద్మశాలిలు రాజకీయంగా రాణించాలి

పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం


నవతెలంగాణ-హసన్‌పర్తి



పద్మశాలిలు రాజకీయంగా రాణించాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం అన్నారు. మండలంలోని అనంతసాగర్, జయగిరి, మడిపల్లితో పాటు ఎల్కతుర్తి మండలంలోని వల్భాపూర్ గ్రామాలలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పద్మశాలిల సంక్షేమం కోసం రాజకీయ విధానపరమైన చర్చలు అవసరమన్నారు. రాజకీయంగా పద్మశాలిలు ఎదిగి ఆసంఘం పటిష్టతకు కృషి చేసేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో పద్మశాలిల రాజకీయ ప్రాబల్యాన్ని చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈకారక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి తౌటం రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు ధీకొండ భిక్షపతి, మండల కన్వీనర్ సట్యూరి సంతోష్‌కుమార్, పద్మశాలి సంఘం ప్రతినిధులు మాచర్ల రమేష్, చిలువేరు రమేష్, బింగి శ్రీనివాస్, డాక్టర్ భావనారుషి, వెల్దండి నిరంజన్, చింతకింది ప్రసాద్, హన్మకొండ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి నల్ల కిరణ్ తదితరులు

ముంపు ప్రాంతాల గుడిసె వాసులకు తక్షణమే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలి

సీఐటీయూ కార్యదర్శి ముక్కెర రామస్వామి



నవతెలంగాణ-మట్టెవాడ

మల్లు స్వరాజ్యంనగర్‌లో గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు నీట మునిగి గుడిసెలో ఉంటున్న గుడిసె వాసులకు పునరావాస కేంద్రాలను కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు. వరద నీటిలో మల్లు స్వరాజ్యంనగర్ లోని గుడిసెలు మునిగిపోయిన ప్రాంతాన్ని బుధవారం పరిశీలించిన ఆయన గుడిసెవాసులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా అనారోగ్యం పాలైన గుడిసెవాసుల కోసం హెల్త్ క్యాంపులు పెట్టి ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఉపేందర్, షాజియా, ఇస్మాయిల్, వాణి, రాఘవరెడ్డి, సరిత, భాగ్యమ్మ, జుబేదా, తదితరులు పాల్గొన్నారు.

పథకాలతో ప్రతీ పేద కుటుంబానికి లబ్ది

ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికి లబ్ది జరిగేలా సీఎం కేసీఆర్ ప్రణాళికలు రూపొందించారని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ మండలం, పట్టణానికి చెందిన 23 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాధి ముబారక్, 20 మంది లబ్దిదారులకు మొత్తం 3,86,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేసి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యత ఇస్తుందని, పనిచేసే ప్రభుత్వం వెనుక ప్రజలు ఉండి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, గద్దె రవి, మర్నేని వెంకన్న, మారినేని రఘు, ఎం.డి.ఖాసీం,తెళ్లశ్రీను, గోగుల రాజు,నాయిని రంజిత్,రాజశేఖర్, చిట్యాల జనార్దన్, సూదగని మురళి, రఘు, బాలు ఉన్నారు.

వర్షాలకు చెరువైన పాఠశాల



నవతెలంగాణ-నరసింహులపేట(కురవి)

కురవి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చిన్న చినుకుకే చెరువులను తలపిస్తుంది. కాంట్రాక్టర్ లోపమా..? అధికారుల నిర్లక్ష్యమా..? తెలియదు కానీ పాఠశాల ప్రాంగణమంతా మాత్రం చెరువులను తలపించడం నిజం. నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. దోమకాటుకు గురి కాకుండా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, వైద్యాధికారులు సూచిస్తుంటే... ఇక్కడ మాత్రం అవేవీ పట్టినట్లు కనిపిస్త లేవు. విద్యాశాఖ అధికారులు జరదేకో సాబ్ అంటూ మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు.

భారీ వర్షాల నేపథ్యంలో అధికారిక యంత్రాంగం అప్రమత్తం

మత్తడి దూకుతున్న చెరువులు - పొంగిపొర్లుతున్న వాగుల వద్ద పోలీసుల పహారా - ఆస్తి, ప్రాణ నష్టం, జరగకుండా ముందస్తు చర్యలు - వరద ప్రాంతాలను పరిశీలించిన మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి, కలెక్టర్, అధికారులు


జనగామలో మంత్రి దయాకర్‌రావు అధికారులతో సమీక్ష


స్టేషన్‌ఘన్‌పూర్‌లో...


తొర్రూర్ రూరల్‌లో మంత్రి ఎర్రబెల్లి పూజలు...


తొర్రూర్ రూరల్‌లో సర్పంచ్...


కొత్తగూడలో ఎమ్మెల్యే సీతక్క...


బచ్చన్నపేటలో చేపలు...

నవతెలంగాణ-జనగామ

వర్షాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలనితెలంగాణపంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ చైర్మన్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు జనగామ జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో లిజనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ పాగాల సంపత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలందించాలన్నారు,గ్రామాల్లో పరిశుభ్రత పాటించే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో వంతెనలు, రహదారులు, దెబ్బతినకుండా పంచాయతీరాజ్, రోడ్ల భవనాల శాఖ, నేషనల్ హైవే సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో రిజర్వాయర్లు, చెరువులకు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు, నష్టాలు లేవని తెలిపారు. విద్యుత్ అంతరాయం, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో, మున్సిపల్‌లో ప్రతి ఇంటి వద్ద పరిశుభ్రత పాటిస్తూ డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మిక సిబ్బంది పెంచి ఏలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బిసి, తదితర అన్ని సంక్షేమ హాస్టల్‌లలో పరిశుభ్రత పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. జిల్లాలో వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇండ్లు, రోడ్లు, భవనాలు, వంతెనలు, నష్టపోయిన పంట వివరాలు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి నివేదిక సిద్ధం చేయాలన్నారు.గ్రామాల్లో అంటూ వ్యాధులు విష జ్వరాలు ప్రబలకుండా ఇంటింటి సర్వే నిర్వహించి వారికి తగిన మందులు సూచనలు ఇవ్వాలని గ్రామస్థాయిలో ఎస్ఎం, ఆశ ఇతర వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలు, ఆస్తి పశువుల ప్రాణ నష్టం వివరాలు సిద్ధం చేయాలని జిల్లాలో ఎక్కడెక్కడ వంతెనలు రోడ్ల నిర్మాణం కోసం శాశ్వత పరిష్కారం కోసం మంత్రి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు.అనంతరం చెంపక్ హిల్స్‌లోని మాత శిశు సంరక్షణ కేంద్రం (ఎంసి హెచ్)ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు ప్రభుత్వం కల్పించిందని వాటిని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.ఈ సందర్భంగా ప్రసవించిన వారికి కెసిఆర్ కిట్లను పంపిణీ చేశారు.సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని ఒకే రోజు అత్యధిక డెలివరీలు చేసి రోగులకు వైద్య సేవలు అందించిన వైద్యులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మానుకోట జిల్లా అతలాకుతలం

మహబూబాబాద్ : గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మానుకోట జిల్లా ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం వారి వర్షం కురిసింది. ఒక్క క్షణం తీరిక లేకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురుస్తూనే ఉంది. మహబూబాబాద్ జిల్లాలో విస్తరించిన మున్నేరు ఆకేరు పాలేరు వాగులు పొంగిపొర్లి ప్రవహిస్తున్నాయి. ప్రధానంగా కేసముద్రం గూడూరు వెళ్లే రహదారులు అర్పణపెల్లి వాగు పొంగిపోయి వాహన రాకపోకలు రద్దు అయిపోయాయి. నరసింహులపేట మండలంలోని కౌసల్యదేవిపల్లి వద్ద పన్నీరు వాగు బ్రిడ్జి పైనుంచి నీళ్లు పోయి రాకపోకలు స్తంభించిపోయాయి.ఆకేరువాగులో గంగమ్మ దేవాలయం మునిగిపోయింది. జిల్లాలోని దంతాలపల్లి మండలం శివారులో పాలేరు వాగు పొంగిపొర్లి ప్రవహిస్తుంది. మహబూబాబాద్ వయా తాళ్లపూసపెల్లి మీదుగా ఏ వెళ్లే రహదారిలో వాగులు పొంగి పొర్లి ప్రవహించడంతో రాకపోకలు రద్దయ్యాయి. జిల్లా వ్యాప్తంగా బుధవారం ఉదయం 1686.2 ఎంఎం వర్షపాతం నమోదైంది. అత్యధికంగా 64.0 ఎంఎం వర్షపాతం, మానుకోట జిల్లా కేంద్రంలో 58.4, అత్యల్పంగా పెద్దవంగర మండలంలో 6.4 వర్షపాతం నమోదైంది. మహబూబాబాద్ మీదుగా వరంగల్ వెళ్లే రహదారి వర్ధన్నపేట వద్ద రోడ్డు పైనుంచి పొంగిపొర్లిపోవడంతో రాకపోకలు బంద్ అయ్యాయి.మానుకోటకు వరంగల్‌కు రహదారులు బంద్ అయ్యాయి. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మున్నేరు వాగు పరివాహక ప్రాంతంలో ఉన్న ఏటిగడ్డ తండావాసులకు వరద ముప్పు పొంచి ఉంది. అలాగే నిజాం చెరువు కంబాల, బంధం చెరువు జానాల చెరువులలో శిఖంభూమిలో గృహాలు నిర్మించుకున్న వారికి వరద ముప్పు పంచి ఉంది. మహబూబాబాద్ నుంచి కేసముద్రం వెళ్లే రహదారిలో మహర్షి పాఠశాల వద్ద రోడ్డుపై నుంచి వరద పొంగిపొర్లుతుంది. మహబూబాబాద్ కేసముద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీ జిల్లా అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు పరిస్థితిలో అంచనా వేస్తున్నారు. భారీ వర్షాల మూలంగా రైలు ఆలస్యంగా నడిచాయి. ఆర్టీసీ బస్సులు ప్రయాణికులు లేక వెలవెల పోయాయి. ఆటోలు తిరగలేదు. పాఠశాలలకు సెలవులు ప్రకటించారు.మానుకోట పట్టణంలో రైల్వే క్యాబిన్ వైపు వెళ్లే రహదారి నిండిపోయి రాకపోకలు స్తంభించిపోయాయి. మానుకోట పట్టణంలో జూనియర్ కళాశాల ఎదురుగా డిఎస్పీ కార్యాలయం వద్ద మురికి కాలువలు పొంగి పొర్లి ప్రవహించడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. వర్షాల మూలంగా ప్లాట్ఫారం,తోపుడుబండ్లు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మత్తడి దూకుతున్న చెరువులు : మంత్రి ఎర్రబెల్లి పూజలు

తొర్రూర్ రూరల్ : గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చెరువులన్నీ నిండుకుండలా నిండి మత్తడి దూకుతున్నాయి. దీంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం మండలంలోని కంటాయపాలెం, గుర్తురు, చెరువులను సందర్శించారు గ్రామంలో మత్తడి పోస్తుండగా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. గుర్తురు పెద్దచెరువు అలుగు పోసి ఈదులవాగు ప్రవహించి తొర్రూర్ నర్సంపేట ప్రధాన రహదారిపై ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు ఇబ్బంది కలగడంతో మంత్రి జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి బ్రిడ్జి నిర్మాణానికి ఎస్టిమేషన్ చేయాల్సిందిగా ఆదేశించారు. అలాగే ఆకేరు వాగు సందర్శించి ఎర్రబెల్లిగూడెం,గుర్తురు గ్రామాల మధ్యబ్రిడ్జి నిర్మాణానికి 8 కోట్ల రూపాయల నిధులు మంజూరు కాగా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్‌పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, రామ సహాయం కృష్ణ కిషోర్‌రెడ్డి, సర్పంచులు శ్రీపాల్ రెడ్డి, ఎంపీటీసీలు పల్లె దేవమ్మ, మెరుగు మాధవి రమేష్, నాయకులు నలమాస ప్రమోద్, బాలకృష్ణ, రామలింగం, వెంకన్న, కుమార్, మల్లయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

సోమారం సర్పంచ్ సంపత్ ఔదార్యం

తొర్రూర్ రూరల్ : మండలంలోని సోమవారం గ్రామ సర్పంచ్ తమ్మడవెల్లి సంపత్ ఈదుల వాగు ఉప్పొంగడంతో తొర్రూర్ నర్సంపేట ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపో యాయి. కాగా ప్రజలు చేపలు పట్టడానికి వెళ్తుండడంతో సర్పంచ్ ముళ్ళ కంపలు తెచ్చి రోడ్డుకు అడ్డంగా ఎవరు కంపదాటి వెళ్లకుండా అడ్డుగా వేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంపత్ మాట్లాడుతూ జిపి సిబ్బంది సమ్మెలో ఉండడంతో ఎవరు సాయం చేయడానికి ముందుకు రాకపోవడంతో తానే స్వయంగా ప్రజలకు నష్టం వాటిల్లకుండా అడ్డుగా కంప వేసినట్లు ఆయన తెలిపారు.

అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి : ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క

కొత్తగూడ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులపై స్లాబ్ కల్వర్టులను మంజూరు చేయాలని ఎమ్మెల్యే సీతక్క రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కొత్తగూడ గంగారం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే సీతక్క ముందుగా మండల కేంద్రానికి సమీపంలో ఉన్న గాదెవాగు, గుంజేడువాగు, కత్తెర్లవాగు, వేలుబెల్లి వాగులతో పాటు గంగారం మండలంలోని కోమట్లగూడెం గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న వాగులను పరిశీలించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా వర్షాల కారణంగా పాడైన రోడ్లను తాత్కాలికంగా మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా శిథిలావస్థకు చేరుకున్న బ్రిడ్జిల నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేసి ప్రజలకు రాకపోకల ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వెంట కొత్తగూడ, గంగారం ఎంపీపీలు బానోత్ విజయ రూప్‌సింగ్, సువర్ణపాక సరోజన జగ్గారావు, జెడ్పిటిసిలు పులుసం పుష్పలత, ఈసం రమ, కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ, గంగారం మండలాల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణరెడ్డి, మండల పార్టీ నాయకులు రాజం సారంగం,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, చెన్నూరి మహేందర్ పాల్గొన్నారు.

పొంగి పొర్లుతున్న వాగుల వద్ద పోలీసుల పహారా

మండలంలోని మొండ్రాయిగూడెం, కత్తెర్ల వాగు, వేలుబెల్లి వాగు ముస్మి వాగు, గాదె వాగులతోపాటు మరికొన్ని ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద ప్రజలెవరు వాగులుదాటకుండా పోలీసులు పహారా కాస్తున్నారు. ఈ సందర్భంగా కొత్తగూడం నగేష్ మాట్లాడుతూ ప్రజలెవరు వాగులు దాటే సాహసం చేయొద్దని సూచించారు. వాగులు ఉదతంగా ప్రవహిస్తున్నందున ముఖ్యంగా ప్రజలు చేపల వేటకు వెళ్లొద్దన్నారు. వాగులలోకి పాకాల చెరువులో ఉండే మొసళ్ళు వచ్చే అవకాశాలున్నాయని ఎవరు కూడా వాగులు దాటేందుకు ప్రయత్నం చేయొద్దని సూచించారు. మొండ్రగూడెం వాగువద్ద ఎయిర్ ట్యూబ్‌ను ఏర్పాటు చేసి ప్రమాదం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

సాహసం చేస్తేనే... పనులు...

చిన్నగూడూరు : గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు చిన్నగూడూరు, గుండంరాజుపల్లి మధ్యలో ఉన్న జిన్నెల వాగులో లెవెల్ బ్రిడ్జి పైనుండి నీటి ప్రవాహం పెరిగింది. చిన్న పాపను హాస్పిటల్‌కు తీసుకెళ్లేందుకు చంకలో చిన్న పాప తల్లిని, భార్యని పట్టుకొని జిన్నెల వాగు దాటారు. వర్షాకాలం వచ్చిందంటే పగిడిపల్లి, గుండంరాజుపల్లి ఇతర గ్రామాల ప్రజలు సుమారుగా 15 కిలోమీటర్ల దూరం నుండి ప్రయాణం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వాగు వచ్చినప్పుడాల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు చూసి వెళుతున్నారని, ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణం కోసం ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని స్థానిక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మాలోత్ నెహ్రూ నాయక్

నరసింహుల్‌పేట : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెహ్రూ నాయక్ సూచించారు. మున్నేర్, ఆకేరు, పాలేరు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కావున నీటి ప్రభావం పెరిగే అవకాశం ఉంది కావున ప్రజలు వాగుల దగ్గరికి వెళ్లొద్దన్నారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దన్నారు. విద్యా సంస్థలకు రెండు రోజులు సెలవుల నేపథ్యంలో పిల్లలకు బయటికి రాకుండా తల్లిదండ్రులు ఇంట్లోనే ఉంచాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టేంతవరకు బయటకు రావద్దని అన్నారు.

కౌసల్యదేపల్లి ఆకేర్ వాగు పరిశీలించిన కలెక్టర్ శశాంక

నరసింహులపేట మండలంలోని కౌసల్యదేవపల్లి ఆకేరు వాగును జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, బుధవారం పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నదులు ఉప్పొంగి పొంగిపొర్లిపోతున్నాయని, వాగులు వంకలు వరదలతో పోటెత్తాయని అప్రమత్తంగా ఉండాలన్నారు.అధికారుల సలహాలు సూచనలు పాటించాలని ప్రజలు సహకరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఉధృతంగా రోడ్లపై ప్రవహిస్తున్న వరద నీటిని కలవర్టుల వద్ద గాని రోడ్లపై గాని దాట రాదన్నారు. తీర ప్రాంతాలలో ఉన్న గ్రామ ప్రజలు వరద ప్రవాహన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా అధికారులకు సహకరిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు. అందుకు ప్రభుత్వ యంత్రాంగం వాహనాలను సమకూరుస్తుందన్నారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. శిథిల భవనాలలో కూలిన ఇళ్లల్లో, వర్షాలకు తడిసిన మట్టి గోడ ఇండ్లలో ప్రజలు నివాసం ఉండరాదని తెలియజేశారు. వ్యవసాయదారులు పొలం పనులను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. పశువులను విడిచిపెట్టరాదని మత్స్యకారులు వాగులు వంకల వద్దకు వెళ్ళరాదన్నారు. తడిసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్, పోల్స్ వద్దకు వెళ్లరాదని, వాటి దూరంగా ఉండాలన్నారు. ఆరు నెలలు దాటిన గర్భిణీ స్త్రీలను సమీప ప్రాంతాలలోని వైద్యశాలలకు తరలించాలని వైద్యులను అందుబాటులో ఉంచామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 79950 74803కు కాల్ చేయాలన్నారు.24 గంటలు జిల్లా యంత్రాంగం అందుబాటులో ఉంటుందన్నారు. కలెక్టర్ వెంట, స్థానిక ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి, అధికారులు మండల తహసిల్దార్ వివేక్, ఎండిఓ సత్యనారాయణరెడ్డి, డిఎస్పి సత్యనారాయణ, ఎస్సై సతీష్‌తో పాటు అధికారులు బృందం పాల్గొన్నారు.

కాలనీలో సైడ్ డ్రైనేజీ లేకపోవడం వలన ఇక్కట్లు...

గత మూడు రోజుల కురుస్తున్న భారీ వర్షాలతో మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో పలు ఇండ్లలోకి వర్షపు మురికి నీరు వచ్చి చేరింది. ఇంటి ఆవరణలో ఉన్న సామాన్లు నీటిలో మునిగి తేలి ఆడుతున్నాయని ఎస్సీ కాలనీవాసులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. వర్షపు మురికి నీటికి చర్మ వ్యాధులు, నీటి నిల్వకి దోమలు వృద్ధి చెంది ఆనారోగ్యాలకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. రోడ్డు పక్కనే ఉన్న ఇండ్ల ముందు సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తే వర్షపు నీరు వలన ఇన్ని ఇబ్బందులు ఉండవని డ్రైనేజీ లేకపోవడం వలన ఇళ్లల్లోకి వర్షం నీరు వచ్చి చేరుతుందన్నారు. సైడు డ్రైనేజ్ నిర్మాణం చేయాలని గ్రామపంచాయతీ అధికారులకు, మండల, స్థాయి అధికారులకు ప్రజా ప్రతినిధులకు దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో అధిక వర్షాలకు ఇదే విధంగా బాధపడాల్సి వస్తుందని కొన్ని సంవత్సరాలగా ఇదే తంతు కొనసాగుతుందని భయాందోళన చెందుతున్నారు.సంబంధిత మండల స్థాయి అధికారులు స్పందించి తక్షణమే సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేసి ఎస్సీ కాలనీవాసులను అనారోగ్యాల బారిన పడకుండా కాపాడాలని అధికారులను ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

సమస్యలను పట్టించుకోని ప్రజాప్రతినిధులు ఎందుకు..?

గ్రామంలోనే గ్రామస్తుల సమస్యలను పట్టించుకోని ప్రజా ప్రతినిధులు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. వర్షపు నీళ్ళ ఇండ్లలో నిలువ ఉండటం వలన ఖరీదైన సామాన్లు తడిసి పాడైపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి ఇళ్లల్లోకి చేరిన నీటిని బయటికి పంపించే విధంగా తగుచర్యలు తీసుకోవాలని ఎస్సీ కాలనీ వాసులు కోరుతున్నారు.

వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్ : వర్షాలు భారీగా కురుస్తున్న నేపథ్యంలో ప్రజల ప్రవంతంగా ఉండాలని స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య అన్నారు. ఉదతంగా ప్రవహిస్తున్న చెరువులు, కుంటలు వద్దకు వెళ్లవద్దని సూచించారు. ఉరుములు, పిడుగుల పడే అవకాశం ఉన్నచోట విద్యుత్ స్థంబాల వద్ద ఉండకూడదన్నారు. పిల్లలు బయటకు రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. అవసరమైతే తప్ప బయటకు రాకుడదన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లను వదిలి సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, సహాయక చర్యలు చేపట్టడంలో సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైతే పోలీస్ శాఖా సాయం తీసుకుని ప్రజలకు రక్షణ కల్పించాలని ఎమ్మెల్యే రాజయ్య కోరారు.

పొంగుతున్న చెరువులు, కుంటలు

దాదాపుగా అన్ని గ్రామాల్లో చెరువులు, కుంటలు మత్తడులు పోస్తుండటంతో పంట పొలాల్లోకి నీరు చేరుతున్నాయి. రహదారులపై రాకపోకలకు ఇప్పటి వరకూ ఏలాంటి ఇబ్బందులు లేవు. అయితే వర్షపు నీరు ఇండ్లల్లోకి చేరి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ తీరుగా వర్షం మరో రోజు కురిస్తే ఘన్‌పూర్ రిజర్వాయర్ కూడా మత్తడి పడే అవకాశం ఉంది.

చేపలే... చేపలు....

బచ్చన్నపేట : పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చెరువులతో సహా మండలంలోని పెద్ద చెరువుగా గుడి చెరువు మత్తడి పడడంతో చేపలు ఎదురోస్తుండడంతో మండల ప్రజలు అక్కడ చేరుకొని చేపల వేటకు దిగారు. చేపలు విపరీతంగా అక్కడి ప్రజలు ఆనందోత్సవాలకు అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా బచ్చన్నపేట పట్టణ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ సతీష్

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కంకల సతీష్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో కురుస్తున్న వర్షప ప్రభావాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలతో చెరువులు, కుంటలు నిండి తెగిపోయే ప్రమాదం ఉందని, ప్రజలు అటువైపు వెళ్ళవద్దన్నారు. చిన్న పిల్లలు, ఈతరాని వారు చెరువుల వద్దకు వెళ్ళవద్దని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ బయటికి వెళ్లకుండా చూసుకోవాలని, ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.

భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహసీల్దార్ ఏం.అశోక్ కుమార్

గూడూరు : గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ ఎమ్.అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు. బుధవారం ఉదయం మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్, తహసిల్దార్ అశోక్ కుమార్ మండల కేంద్ర సమీపంలోని పాకాల వాగు బ్రిడ్జి ఉద్రిక్తతను పరిశీలించారు. తదుపరి బొల్లపల్లి గ్రామంలో పళ్ళు పూర్వకాలంలో నిర్మించిన ఇండ్లను స్వయంగా పరిశీలించారు. పూరి గుడిసెల్లో ఉండేవారు వర్షాకాలంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తదుపరి దామరవంచ చెక్కులతండా, బొల్లపల్లి గ్రామాల మధ్య ఉన్న పాకాల వాగు బ్రిడ్జి ఉద్రిక్తతను పరిశీలించారు. నేరుగా దామరవంచలో గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లికుంట తండా లోతట్టు ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ గిరిజనులకు పలు సూచనలు ఇచ్చారు. ఏజెన్సీ గ్రామాలైన మడ్డవాడ, కొంగరగిద్ద, నెలవంచ, దొరవారి తిమ్మాపురం, ఉట్ల గ్రామాలలో పరిస్థితి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని పై అధికారులకు తెలియజేస్తున్నారు.ఏజెన్సీ గ్రామమైన దొరవారి తిమ్మాపురం గ్రామం పై కలెక్టర్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది. భీముని పాఠం జలపాతం వద్దకు తాత్కాలికంగా పర్యటకులకు అనుమతి నిరాకరిస్తూ శాఖ అధికారులు బ్యానర్లు ఏర్పాటు చేశారు. భీముని పాదం పైనుండి వరద పెరగడంతో జలపాతం ఉగ్ర రూపం దాల్చి ప్రవహిస్తుంది.

తొర్రూరు : గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తొర్రూరు పెద్ద చెరువును బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. చెరువు అలుగు పోస్తున్న నేపథ్యంలో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి ఎర్రబెల్లి అలుగు పోస్తున్న చెరువులను చూసి తన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ మొన్నటి దాకా వర్షాలు వస్తాయో రావోనని ఆందోళన చెందామన్నారు. కానీ వరుణుడు కరుణించి గత 5రోజులుగా వర్షాలు పడుతుండడంతో రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. వర్షాల వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలని అధికారులను ఆదేశించారు. మత్తడితో కింది చెరువులు నిండి, మత్తడి పడ్డ నీరు వాగులు, వంకలుగా వెళితే, ఆ చుట్టు ఉన్న ప్రాంతాలకు భూగర్భ జలాలు పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆందోళన చెందవద్దు : మంత్రి సత్యవతి

నెల్లికుదురు : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు పొంగిపొర్లుతున్న దృష్ట్యా అధికార యంత్రాంగం యావత్తు అప్రమత్తంగా ఉందని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దు అని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లాలో గత రెండు రోజులుగా ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నదులు, వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నందున మంత్రి జిల్లా కలెక్టర్ శశాంక,ఎస్పీ శరత్ చంద్రపవార్, ఎమ్మెల్యే శంకర్ నాయక్‌లతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ నెల్లికుదురు మండలంలోని వావిలాల, రావిరాల రహదారుల మీదుగా ప్రవహిస్తున్న వరద ప్రవాహం కూడా తగ్గిందన్నారు. ప్రజలు భయాందోళనకు గురికాకుండా అధికార యంత్రం నీకు అందుబాటులో ఉందన్నారు. నెల్లికుదురు తొర్రుర్ మండలాల మధ్య కాచికల్, మడిపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న ఆకేరు వాగు వరద ప్రవాహాన్ని మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేశామన్నారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది అందరూ తమ తమ కార్య స్థానాల్లోనే అందుబాటులో ఉంటూక్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అధికారులకు క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్రామాలలో ప్రజలు శిథిలావస్థ ఇండ్లలో ఎవరు ఉండకూడదని, వారి కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. ప్రజలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు జరగవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం పీహెచ్‌సీలలో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా, అన్ని రకాల మందుల నిల్వలు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నామని, గర్భిణీలను సైతం పిహెచ్‌సిలకు తరలించే విధంగా ఏర్పాటు చేశామన్నారు. చెరువులు, వాగులు, కుంటల వద్దకు మత్యకారులు, వ్యవసాయ కూలీలు వెళ్లవద్దని ప్రమాదంలో కోరి తెచ్చుకునే పరిస్థితిలు తీసుకోవద్దని ప్రజలు కోరినట్టు తెలిపారు. గ్రామాలలో చెరువులు పూర్తి స్థాయి సామర్థ్యానికి చేరుకున్నాయని తెలిపారు. వర్షాలతో చెరువులు, కుంటలు జలకళను సంతరించుకోగా, భూగర్భ జలాలు పెరిగాయని, బోర్లలో నీటి నిల్వలు పెరిగాయని పేర్కొన్నారు. అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తున్నామని వాటిని చేయాలని ప్రజలకు దగ్గరలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖల అధికారులు వెంకటేశ్వర్లు, సమ్మిరెడ్డి, నారాయణ, తహసిల్దార్ యోగేశ్వరరావు ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, బీరవెల్లి యాదగిరి రెడ్డి, ఉబ్బని అనిల్ తదితరులు పాల్గొన్నారు.


చిన్నగూడూరులో...


నర్సింహులపేటలో...


గూడూరులో...


తొర్రూరులో మంత్రి ఎర్రబెల్లి...


నెల్లికుదురులో మంత్రి సత్యవతి, కలెక్టర్, ఎస్పీ...


నెల్లికుదురులో కూలిన ఇల్లు...

వర్షానికి నేలకొరిగిన ఇండ్లు...

ఇటీవల రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో మాకుండ బడిన ఇల్లు కూలిపోయిందని మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన బాధితులు జల్ల ఎల్లయ్య పొట్ట కార్ల లచ్చుమ్మ తెలిపారు. మమ్ములను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్ళమని మేము ఉంటున్న ఇండ్లు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కూలి కూలిపోయి ఇప్పుడు వర్షంలోనే ఉంటున్నామని మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కనీసం ఇప్పుడు ఉండటానికి ఏమి సౌకర్యం లేదని తెలిపారు. అందులో ఉన్న వస్తువులు ధ్వంసం అయ్యాయని కొంత నష్టం జరిగిందన్నారు. మమ్ములను వెంటనే అధికారులు స్పందించి నాకు ఉండడానికి ఒక ఇల్లు వసతిని కల్పించాలని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి జరిగిన నష్టాన్ని ఇప్పించి మమ్మల్ని ఆదుకోవాలని అన్నారు.

మంత్రి సబితను కలిసిన రామన్న నాయక్

నవతెలంగాణ-గూడూరు



తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు సబితా ఇంద్రా రెడ్డిని హైదరాబాదులో తెలంగాణ విద్యార్థి ఉద్యమ నేత ఎస్‌టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్ బుధవారం కలిశారు విద్య రంగంలో పేర్కొన్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. గుడూరు మండలంలోని విద్య వ్యవస్థలో మార్పు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మనఊరు-మనబడి కార్యక్రమాన్ని ఏజెన్సీ గ్రామాలలో పూర్తి స్థాయిలో అమలు చేయాలని, శిథిల వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని, గిరిజన విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించాలని కోరారు.

అదనపు తరగతి గదుల ప్రారంభం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కొత్తగూడెంలో 12.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో జెడ్పీ నిధుల నుండి నిర్మించిన పాఠశాల అదనపు తరగతి గదులను బుధవారం జిల్లా జడ్పీ చైర్మన్ బిందు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కొత్తగూడెం గ్రామపంచాయితీ సర్పంచ్ చింత వెంకట రమణ, పిఆర్ ఎ.ఇ రాజశేఖర్, ఎంఈఓ పూల్ చంద్, పాఠశాల హెడ్ మాస్టర్, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



పంట సాగు వివరాలు నమోదు చేసుకోవాలి : ఛత్రు నాయక్

నవతెలంగాణ-పెద్దవంగర



రైతులు పంటల నమోదును విధిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గంట్లకుంట గ్రామంలో ఏఈఓలు నిర్వహిస్తున్న పంటల నమోదు ప్రక్రియను మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ వానాకాలం సీజన్‌లో రైతులు ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేశారు, ఏయే పంటలు వేశారు, ఏ సర్వే నంబర్‌లో ఎంత విస్తీర్ణంలో పంటలు సాగు చేశారనే విషయాలను వ్యవసాయ విస్తరణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంటలను సాగు చేసే ప్రతి రైతు తమ సాగు వివరాలను ఖచ్చితంగా వ్యవసాయ అధికారుల వద్ద నమోదుచేసుకోవాలన్నారు. పంటలను నమోదు చేసుకోవడం ద్వారా పంటల సేకరణకు విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేకరణ సులభతరం అవుతుందని చెప్పారు. తద్వారా ముందస్తు ప్రణాళికతో పంటల విక్రయించడానికి అవకాశం ఉంటుందన్నారు. నమోదు చేయకుంటే ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి నిరాకరిస్తారని తెలిపారు. రైతులు గ్రామాల్లో పంటల నమోదు ప్రక్రియ నిర్వహిస్తున్న ఏఈవోలకు సహకరించి వివరాలు తెలుపాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ కాటమరాజు, వీఆర్ఏ భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాల అభివృద్ధితోపాటు అశ్రుఖాన(పీరీల కొట్టం) అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు ఆధ్వర్యంలో పాలకుర్తి వాసులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును స్థానికులు శాలువాతో సన్మానించారు. పోచమ్మ గుడి ప్రహరీ గోడ, అశ్రుఖానా (పీరీల కొట్టం) ప్రహరీ గోడ నిర్మాణం, మసీదు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించాలని మంత్రిని కోరడంతో స్పందించిన మంత్రి 15 లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ పోచమ్మ గుడి ప్రహరీ గోడ నిర్మాణానికి ఐదు లక్షలు,అశ్రుఖాన (పీరీల కొట్టానికి) 5 లక్షలు, మసీదు ప్రహరీ గోడ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేస్తున్నానని తెలిపారు.నిధులు మంజూరు చేసిన మంత్రి ఎర్రబెల్లికి సర్పంచ్ యాకాంతరావు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కడుదుల కరుణాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు బండి కొండయ్య, రేపాల అశోక్, దాసరి మధు, మామిండ్ల యాకయ్య, చిట్యాల మహేష్, జీడీ సమ్మయ్య, జీడి ఉప్పలయ్య, ఎండి యాకూబ్, మామిండ్ల సందీప్, గాదేపాక హరీష్, చిట్యాల తరుణ్, ఏనుగతల హరీష్, తదితరులు పాల్గొన్నారు.

కెయూ ఇన్స్పెక్టర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-హసన్‌పర్తి



కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ముసుగు అబ్బయ్యను బుధవారం బీఆర్ ఎస్ నాయ కులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ 66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్‌తో పాటు మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, రైతుబంధు కోఆర్డి నేటర్ నద్దునూరి నాగరాజు, తదితరులున్నారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ

గురువారం 27 జూలై 2023

డీసీసీబీ చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే అరూరి

నవతెలంగాణ-ఐనవోలు



అనారోగ్య సమస్యలతో హైదరాబాద్ లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డీసీసీబీ చైర్మన్ మార్నెని రవీందర్‌రావును బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రైతు రుణ విమోచన సమితి చైర్మన్ నాగుర్ల వెంకన్న, రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్‌కన్నాలు పాల్గొన్నారు.



యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. రక్తదానశిబిరం

నవతెలంగాణ-సుబేదారి

24వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో జూలై 26, 2023 బుధవారం తలసేమియా బాధితులను కాపాడేందుకు మెగా రక్తదాన శిబిరంను ఏర్పాటు చేసి రక్తదానం చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి అతిథులుగా రెడ్ క్రాస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు విచ్చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేయడం జరిగినది. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పి. విజయ్‌చందర్ రెడ్డి మాట్లాడుతూ 24వ కార్గిల్ విజయ్‌దివస్ సందర్భంగా దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి వీరమరణం పొందిన అమర జవాన్ల త్యాగాలు మరువలేనివన్నారు. రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణగౌడ్ మాట్లాడుతూ దేశ భక్తిని సామాజిక స్పృహని నేటి యువతలో నింపడానికి హనుమకొండ రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్ సహకారం తో తలససేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), గుల్లెపెల్లి శివ కుమార్ ఆర్గనైజర్లను, రక్తదాతలను రెడ్ క్రాస్ పాలకవర్గం పక్షమున అబినందించినారు. ఈకార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు: పొట్లపల్లి శ్రీనివాస్‌రావు సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్: జె.కిషన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది సురేష్, గుల్లెపెల్లి శివకుమార్, రమేష్, యువ నేతాజీ ఫౌండేషన్ సభ్యులు బొట్టు కమలాకర్, గజ్జెల సుమన్, ఉప్పరపెల్లి రాజ్‌కుమార్, పొట్ల రాము, కొలిపాక ప్రకాష్, పల్లె రాజిరెడ్డి, ఊరటి రవికుమార్, శ్రీకాంత్, భావన, అంజయ్య జాన్సన్ మిత్ర బందం, అధిక సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు. ఈరక్తదాన శిబిరంలో 65 యూనిట్ల రక్తం సేకరించారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన సిఐ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నార్లపూర్ గ్రామంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా (ముంపు) లోతట్టు ప్రాంతాలను బుధవారం సిఐ వెంకటరత్నం పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మూడురోజులు బారీ వర్షాలు ఉన్నందున గ్రామప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, గ్రామ ఉపసర్పంచ్ సదానందం, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రమేష్, 9వవార్డు మెంబర్ బొల్లె నాగమణి, శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఓ.రమేష్, ప్రధాన కార్యదర్శి బి.శ్రీధర్, మాజీ వార్డుమెంబర్ సదానందం, కొమురవెల్లి వీరేశం, కలకోటి వీరస్వామి, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్‌లు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమత్తులు చేయించిన సీఐ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ నర్సంపేట వెళ్లే ప్రధాన రహదారి పెట్రోల్‌బంకు దగ్గర భారీ వర్షాలతో కల్వర్టుకు ఇరుపక్కలా కోతలు పడి పెద్దపెద్ద గుంటలు ఏర్పడి బస్సులు వాహనాలు వెళ్లకుండా తీవ్రమైన ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని నెక్కొండ సిఐ హాథీరామ్ యుద్ధ ప్రతిపాదికన జెసిబీలతో గుంతలను పూడ్చి రహదారిని ఏర్పాటు చేశారు. సిఐ వెంట పోలీస్ కానిస్టేబుల్ సోమ్లనాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఎస్సైకి శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్సైగా విధుల్లో చేరిన ఎస్సై వీరభద్రరావుకు మండలంలోని చింతనెక్కొండ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఎస్సై ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి డాక్టర్ ముద్రబోయిన సుభాషిణి వాసు, ఏబి తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్యా వీరన్ననాయక్ నాయకులు రాములు, మోహన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి జలమయం

నవతెలంగాణ-శాయంపేట

ఇటీవల కురుస్తున్న ఎడతెరిపి లేని భారీవర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. పంట చేలల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. జోగంపల్లి శివారులోని చలివాగు ప్రాజెక్టులో వరద నీరు భారీగా చేరి అలుగు పోస్తుంది. శాయంపేట నుండి ఆరేపల్లి వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోవడంతో రోడ్డుపై నీరు చేరి జలమయమైంది. మండల పరిధిలోని గ్రామాలలో చెరువులు, కుంటలు నిండిపోయి మత్తళ్లు పోస్తున్నాయి. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భారీ వర్షాలతో నీట మునిగిన పంటలు

ఇసుకమేటలుగా మారుతున్న సాగు భూములు

నవతెలంగాణ-పర్వతగిరి

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పర్వతగిరి మండలంలోని కల్లెడ ఆకేరు వాగు వరదలతో ఆవకుంటలో మత్తడి నీరు ఎక్కువగా ప్రవహిస్తున్న కారణంగా శిఖం ఆయకట్టు భూముల్లో పంటపొలాలు నీట మునిగిపోయాయి. సాగుభూములు సైతం ఇసుక మేటలుగా మారాయి. మండలంలోని నారాయణపురం క్రాస్ రోడ్ నుండి జమాల్‌పురం గ్రామానికి వెళ్లే రోడ్డు వరద నీటితో గండిపడింది. దీంతో వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఈవిషయం తెలుసుకున్న రెవెన్యూ ఆర్ఐ మంద భారతి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల రైతులు సత్వరమే చర్యలు చేపట్టాలని ఆమెను కోరారు. అలాగే మండలంలోని రోల్లకల్ శివారు చెరువు ముందు తండాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పంటలు నీట మునిగిపోయాయి. వరద అధికంగా రావడం మూలంగా చెరువులను తలపిస్తున్నాయి. ఏదిఏమైనా గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రత్తి, మొక్కజొన్న పంటలు ఆదిలోనే దెబ్బతిన్నాయి. దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- శాయంపేట

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై డి.దేవేందర్ అన్నారు. మండలంలోని జోగంపల్లి శివారు చలివాగు ప్రాజెక్టును, మాందారిపేట సూరంపేట గ్రామాల మధ్యలో లెవెల్ వంతెన నుండి ప్రవహిస్తున్న వరద నీటి పరిస్థితిని పరిశీలించి తగు సూచనలు చేశారు.

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చందు

నవతెలంగాణ-నడికూడ



రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నడికూడ మండల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) సూచించారు. రానున్న రెండురోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ ప్రకటించడంతో ప్రభుత్వం రెడ్‌అలర్ట్ జారీ చేసిందని తెలిపారు. రైతులు వ్యవసాయ బావుల వద్ద విద్యుత్తుతో జాగ్రత్తగా ఉండాలని, అలాగే మహిళలు ఇనుప తీగలపై దుస్తులు ఆరవేయడం లాంటివి చేయకూడదని, పాత ఇండ్లలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని, అలాగే చేపల వేటకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలని, పాఠశాలలకు రెండు రోజుల సెలవులు ప్రకటించడంతో పిల్లలు బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జీపీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి





నవతెలంగాణ-వేలేరు

మండలకేంద్రం వేలేరులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మండలంలోని వివిధ గ్రామాల గ్రామ పంచాయతీల సిబ్బంది బుధవారం సమ్మె చేసారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 రోజులుగా తమ డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం సరికాదన్నారు. ప్రభుత్వం తక్షణమే జీపికార్మికులను ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలన్నారు. మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేయాలన్నారు. విధినిర్వాహణలో మరణించిన కుటుంబాలకు పదిలక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేసారు. తమ డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు నోముల రమేష్, ఉపాధ్యక్షులు మ్యాక వెంకటేష్ , గౌరవ అధ్యక్షులు చింతల సాంబయ్య, కార్యదర్శి ఏనుట్ల వీరన్న , కారోబార్లు జగన్, వివిధ గ్రామాల పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

నెక్కొండ: మండల పరిధిలో గత 21 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుండంతో నెక్కొండ మండల గ్రామ పంచాయతీలోని అధికారులు ఆధ్వ ర్యంలో ప్రైవేటు వ్యక్తుల ద్వారా మండలంలోని చెత్త తీయించే కార్యక్రమాన్ని సమ్మె కార్యక్రమంలో కొనసాగుతున్న జిపి కార్మికులు వచ్చి అడ్డుకున్నారు.గత 21 రోజులుగా ప్రభుత్వం ఎలాంటి ఆలోచన చేయకుండా మా పొట్ట కొట్టే విధంగా కొత్త నిర్ణయాలు, కొత్త ఆలోచనలు చేసేటువంటి క్రమంలో ప్రైవేటు వ్యక్తులను చెత్త ఎత్తించడం అనేది అన్యాయమని , జి పి కార్మికుల మండల అధ్యక్షుడు భూక్య నరేష్ ఆధ్వర్యంలో నెక్కొండలో ప్రవేట్ వ్యక్తులను అడ్డుకున్నారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్ పాషా బర్ల రాజు, సతీష్, రాజు, దేవేందర్, రాధాకృష్ణ వెంకటేశ్వర్లు, భాస్కర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి: తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ గత 21 రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. బుధవారం మోకాళ్లపై తమన నిరసనను తెలియజేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడెల్లి లక్ష్మణ్ కుమార్, మండల అధ్యక్షులు కుడితాడి రవీందర్‌రావులు మాట్లాడుతూ, గ్రామాలలో కారో బార్లు, పంపు డ్రైవర్లు, ఎలక్ట్రీషన్స్, సఫాయిలు, 24 గంటలు కష్టపడి పనిచేస్తున్నప్పటికీ, తమ శ్రమను ప్రభుత్వం గుర్తింపు గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 19 గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా జలమయం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



నగర నడిబొడ్డున నాలుగు చినుకులు పడితే హనుమకొండ చౌరస్తా మొత్తం జలమైపోతుంది. బుధవారం వానతో జలమయమైన వరద నీరు అక్కడి పరిస్థితిని పర్యవేక్షిస్తున్న ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జయశ్రీ, సీఐటీయూ. జిల్లా కన్వీనర్ రజితలు మాట్లాడుతూ.. వర్షాకాలం వచ్చిందంటే హనుమకొండ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు పట్టించుకోని ఎమ్మెల్యేలు అధికారులు తూతూ మంత్రంగా చేతులు దులుపుకుంటారు, తెలంగాణలో హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా చెప్పుకునే వరంగల్ చాలా అధ్వాన్న పరిస్థితి ఉంది. హనుమకొండ చౌరస్తా అంటే హనుమకొండకు పెద్దపెద్ద వ్యాపారస్తులు రోజు రాకపోకలు, బస్సులు అన్నీ రోజుకు వందలాది మంది హాస్పిటల్స్ కు వచ్చే పేషెంట్స్ వారికి చాలా ఇబ్బందికరంగా ఉంటుంది, ఇప్పటికైనా ఎమ్మెల్యేలు, మంత్రులు అధికారులు ఇలాంటి పరిస్థితి రాకుండా పర్యవేక్షించడం కాకుండా పనులు చేయాలని కోరారు.

దంచి కొడుతున్న వానలకు జనజీవనం అతలాకుతలం

అలుగు పోస్తున్న చెరువులు, కుంటలు

పొంగిపొర్లుతున్న వాగులు



నవతెలంగాణ-ఆత్మకూర్

గత నాలుగురోజులుగా అల్పపీడన ద్రోనితో దంచి కొడుతున్న భారీ వర్షాలకు జనజీవనం అతలాకుతలమవుతుంది. పత్తి పంటలు పూర్తిగా నీటిలో మునిగిపోగా రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. మండలంలోని గ్రామాల్లో గుడిసెలు, ఇండ్లు పాక్షికంగా మరికొన్ని పూర్తిగా కూలిపోయాయి. మండలంలోని అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో యాదగిరి రజిత, మహమ్మద్ మొహినుద్దీన్, ఆరెల్లి మల్లికార్జున్‌ల ఇండ్లు కూలిపోయాయి. నీరుకుళ్ళ గ్రామానికి చెందిన పూజల లక్ష్మి, మామిడి రాజన్న ఇండ్లు కూలిపోయి నిరాశ్రులయ్యారు. మండలంలోని చలి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న వారు. మైదాన ప్రాంతానికి తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

కటాక్షపూర్ మత్తడితో రాకపోకలకు అంతరాయం

మండలంలోని కటాక్షపూర్ పెద్దచెరువు పూర్తిగా నిండి 163 జాతీయ రహదారిపై మత్తడి పడడంతో ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చెరువులోకి భారీ వరద ఉధృతి ఉండడంతో రెండు రోజులపాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడే పరిస్థితి నెలకొంది. బుధవారం పరకాల ఏసిపి కిషోర్‌కుమార్, స్థానిక సిఐ రవిరాజు, తహసిల్దార్ సురేష్‌కుమార్ కటాక్షపూర్ చెరువును సందర్శించి ప్రయాణికులను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఏసీపీ మాట్లాడుతూ జాతీయ రహదారి మత్తడి రోడ్డుపై గుంతలు ఉన్నందున ప్రయాణికులు నెమ్మదిగా వెళ్లాలని, టూవీలర్ వాహనదారులకు అనుమతి లేదంటూ తెలిపారు. మత్స్యకారులు చేపల వేట కోసం వెళ్లొద్దంటూ సూచించారు. వారి వెంట కటాక్షపూర్ సర్పంచ్ మచ్చిక యాదగిరి, హౌస్ బుజుర్గ్ సర్పంచ్ రబియాబి హుస్సేన్, ఆర్ఐ రవీందర్, పోలీస్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పత్తి క్షేత్రాలలో కాలువలు తీసుకోవాలి

ఫీల్డ్ ఫెసిలిటర్ కల్పన

నవతెలంగాణ-శాయంపేట



ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి చేనులలో నీరు నిలిచి జాలువారాయని, పత్తి పంటను రక్షించుకోవడానికి రైతులు నీరు మళ్లించేలా కాలువలు తీసుకోవాలని ప్రజ్వల్ ఫీల్డ్ ఫెసిలిటర్ కల్పన రైతులకు సూచించారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలోని బిసిఐ రైతులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్యఅతిథిగా కల్పన పాల్గొని మాట్లాడారు. పత్తి చేనులలో నీరు అధికంగా నిలువ ఉండడం వల్ల, మొక్కలు వేరు నుండి గాలి, పోషకాలను గ్రహించలేవన్నారు. ఆకులు పోషకాల లోపం వలన పసుపు రంగుకు మారిపోతాయని అన్నారు. మొక్కకి పైపాటుగా 19:19:19 ఎన్పీకే సూక్ష్మ పోషకాలను అందించాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో బ్యాక్టీరియాల వల్ల మచ్చ తెగులు, వేరుకుళ్ళు తెగులు, వడలు, తెగుళ్లవచ్చే అవకాశం ఉందన్నారు. వీటి నివారణకు లీటర్ నీటికి సూడోమోనాస్ ఫ్లోరాసెన్స్ ఐదు గ్రాములు కలిపి భూమిలో తగినంత తేమ వున్నప్పుడు పిచికారి చేసుకోవాలన్నారు. అకస్మాత్తుగా పూర్తిగా ఎండిపోయి ఆకులు పైనుండి కింది వరకు వాడిపోయి వేలాడుతూ ఒక రోజులోనే మొక్క చనిపోతుందన్నారు. దీని నివారణకు రెండు కిలోల ట్రైకో గ్రామ విరిడిని 50 కిలోల మాగిన పశువుల ఎరువుల కలిపి 15 రోజుల తర్వాత నేలపై చల్లుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతులు పెద్దిరెడ్డి దేవేందర్‌రెడ్డి, బొమ్మకంటి పోశాలు, సదానందం, భాస్కర్, తిరుపతి, అశోక్, కుమారస్వామి, రామయ్య పాల్గొన్నారు.

కార్మికులను పట్టించుకోని యాక్ గ్రానైట్ ఇండస్ట్రీస్ సంస్థ

ఆరునెలలుగా జీతాలు ఇవ్వకపోవడంపై మండిపాటు



నవతెలంగాణ-ఆత్మకూర్

యాక్ గ్రానైట్ ఇండస్ట్రీస్ సంస్థ ఆరునెలల నుండి జీతాలు ఇవ్వడం లేదని కార్మికులు ఆగ్రహంతో యజమాన్యాన్ని చుట్టుముట్టారు. బుధవారం ఆత్మకూర్ మండలం పెద్దాపూర్ గ్రామంలోని యాక్‌గ్రానైట్ ఇండస్ట్రీస్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని స్థానిక కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. యజమాన్యాన్ని చుట్టుముట్టిన కార్మికులు మాట్లాడుతూ జీతాలు ఇవ్వకుండా పని కల్పించడం లేదని వారు వాపోయారు. మాబతుకులు రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని ఏఅధికారులు మాకార్మికులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కుటుంబాలను మైనింగ్ అధికారులు పట్టించుకొని ఆరు నెలల జీతాలు ఇప్పించి పని కల్పించాలని కోరారు.

కుండపోత వర్షాలకు నగరంలో ఇల్లు, చెట్లు నేల మట్టం

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహ నగరపాలక సంస్థ పరిధిలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో బాల సముద్రం, భద్రకాళి గుడి రోడ్డులో చెట్లు నేలమట్ట మయ్యాయి. వరంగల్ ఎల్లం బజార్‌లో పాత ఇళ్లు కూలింది. ఇప్ప టికీ ఈ ఏడాది రెండు ఇల్లు కూలి పోయాయి. ఇటీవల పైడిపల్లిలో పాత ఇళ్లు కూలి పోయి ఒకరు మృతి చెందిన సంఘటనను మరవక ముందే వరంగల్ ఎల్లం బజార్‌లో మరొక ఇల్లు కూలింది. ఇళ్ళు కూలినపుడు ఎవ్వరూ ఆరహదారి నుండి రాకపోయే సరికి, అదే విధంగా ఇంట్లో వారు బయటికి పోవడం వల్ల పెను ప్రమాదం తప్పడంతో కుటుంబ సభ్యులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నరు. ఇంకా ఇదేవిధంగా వర్షాలు కురిస్తే మరి కొన్ని పాత ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉన్నదని అధికారులు చెపుతున్నారు. అయినప్పటికీ కొంతమంది బయట కిరాయిలు కట్టలేక పాత ఇళ్లలో ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసు కుంటదో అనే భయంతో బతుకుతున్నారు.ఫొటోఉంది.

దేశ సైనికుల ధైర్య సాహసాలను

ఎన్‌సీసీ క్యాడేట్లు ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాలలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల ఎన్‌సీసీ విభాగం ఇన్‌ఛార్జ్ డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో జరిగిన కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ చంద్రమౌళి మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ కార్గిల్‌లో 1999లో పాకిస్తాన్ భారతదేశానికి జరిగిన కార్గిల్ యుద్ధం గురించి ఎన్‌సీసీ క్యాడేట్లకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రామకష్టారెడ్డి , ఎన్సిసి విభాగం ఇంచార్జ్ డాక్టర్ కల్పన, రసాయన శాస్త్ర విభాగం నుండి డాక్టర్ శ్రీనివాస్ ,పల్లవి, సాంస్క్రిట్ లెక్చరర్ అయిన డాక్టర్ రాజేశ్వరి ఎన్సిసి అండర్ ఇంచార్జ్ ఆఫీసర్ అర్చన మరియు ఇతర ఎన్సిసి క్యాడేట్లు , అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల నియామక ప్రక్రియ వాయిదా

ఎన్జీవోస్ కాలనీ-నవతెలంగాణ

పింగిలి ప్రభుత్వ మహిళ కళాశాల(అటానమస్)లో బుధవారం జరగవలసిన అతిథి అధ్యాపకుల నియామక ప్రక్రియ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, కళాశాల విద్యా కమీషనర్ ఆదేశాల ప్రకారం, రెండు రోజులు సెలవులు ఉండటం ద్వారా ఈప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి తెలిపారు.నియామకాల ప్రక్రియ ఎప్పుడు జరుగుతుందో తర్వాత తెలియజేస్తామన్నారు.

గాంధీనగర్‌లో నీట మునిగిన ఇండ్లు

ఇబ్బందులు పడుతున్న బాధితులు

నవతెలంగాణ-హసన్‌పర్తి



అకాల వర్షాలతో గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి గాంధీనగర్ కాలనీలో ఇండ్లు నీట మునిగాయి. వరద నీరు ఇండ్లకు చేరి బాధితులు ఆందోళనకు గురవుతున్నారు. పాలకులు, అధికారులు మారినా పరిస్థితి ఇలాగే ఉండడంతో స్థానిక గాంధీనగర్ బాధితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వస్తే చాలు గాంధీనగర్ వాసులు బిక్కుబిక్కుమంటూ గగ్గోలు పెట్టే పరిస్థితి దాపురించింది. పంచాయతీ పాలనపోయి కార్పోరేషన్ పాలన వచ్చినప్పటికి పన్నుల భారం పెరిగిందే తప్పా శాశ్వతమైన చర్యలు తీసుకొని బాధితులకు అధికారులు అండగా నిలవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కార్పోరేషన్ కమిషనర్ తక్షణమే స్పందించి హసన్‌పర్తి గాంధీనగర్‌లో వరద నీటి ముప్పు నుంచి ప్రజలను కాపాడి వారికి న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు. ఈవర్షకాలంలోనైనా గాంధీనగర్ వాసుల వరద ముప్పు పరిస్థితిని అధికారులు పరిశీలించి న్యాయం చేస్తారో లేదో వేచి చూడాల్సిందే.

దెయ్యాల మర్రి నేలమట్టం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని కల్లెడ ఆకేరువాగు పాత బ్రిడ్జి సమీపంలో ఉన్నటువంటి సుమారుగా 120 ఏళ్ల చరిత్ర కలిగిన మర్రి చెట్టు(దెయ్యాలమర్రి) బుధవారం తెల్లవారుజామున నేలమట్టమైంది. గతనాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో కోతకు గురై నేలమట్టమైంది. ఈక్రమంలో నేలమట్టమైన మర్రిచెట్టును చూసేందుకు గ్రామస్తులు తండోపతండాలుగా వచ్చి చూశారు. గత కొన్నేళ్లుగా బాటసారులకు, రైతులకు, వివిధ కార్యక్రమాలను నిమిత్తం వచ్చేవారు చెట్టు కింద సేద తీరేవారని, వ్యవసాయ పనుల నిమిత్తం కష్టపడి వచ్చిన వారికి, ప్రయాణంలో అలసి ఆగినవారికి, ఎండ తాపాన్ని తట్టుకోలేకుండా నిలిచిన వారికి నీడ నిచ్చినటువంటి భారీ వృక్షం కూలడంతో స్థానికులు ఓమనిషి చనిపోతే కంటే ఎక్కువగా బాధపడ్డారు.

గుడుంబా స్వాధీనం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని పర్వతగిరి మండలం లోని ముంకాలకుంట తండా కు చెందిన మాలోత్ రవి అనే వ్యక్తి అక్కడి గుట్టల్లో గుడుంబా కాచి అతడి బైకుపై పెట్టుకుని తరలిస్తున్న క్రమంలో రూట్‌వాచ్‌లో భాగంగా వర్ధన్నపేట ఎక్సైజ్ పోలీసులు అతడిని వెంబడించి, అతడిని అదుపులో తీసుకొని అట్టి గుడుంబా రవాణాకు ఉపయోగించబడ్డ బైకును, రెండు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎం.స్వరూప తెలిపారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్‌లు వెంకటేష్, కానిస్టేబుళ్లు పి.రమేష్‌బాబు, ఎం.రాజయ్య, అనిల్, డ్రైవర్ శేఖర్‌లను ప్రత్యేకంగా సిఐ స్వరూప అభినందించారు.

ఉప సర్పంచ్ చొరవతో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని బీసీ కాలనీలో గత ఐదు రోజుల క్రితం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలి పోవడంతో విద్యుత్ సరఫరా లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయాన్ని ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్ దృష్టికి కాలనీవాసులు తీసుకెళ్లారు. దీంతో స్పందించిన సుమన్ విద్యుత్ అధికారులతో మాట్లాడి నూతన ట్రాన్స్‌ఫార్మర్ తీసుకువచ్చారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసే చోట వర్షాలతో నీరు నిలిచి ఉండడం, చెట్లు ఉండడంతో జెసిబి, క్రేన్‌ను తీసుకువచ్చి వాటి సహాయంతో ట్రాన్స్‌ఫార్మర్ బిగించారు. ఉపసర్పంచ్ సుమన్ దగ్గరుండి పనులను చేయించారు. కొత్త ట్రన్స్‌ఫార్మర్ బిగింపుతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కావడంతో కాలనీవాసులు సుమన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

నవతెలంగాణ-శాయంపేట

స్నానం చేయడానికి బాత్‌రూంలో వేడి నీళ్లు కాచుకునేందుకు హీటర్ పెట్టి, నీళ్లు వేడి కావడంతో స్విచ్ తీస్తున్న క్రమంలో విద్యుత్ షాక్‌కు గురికావడంతో దైనంపల్లి సరోజన (58) అక్కడికక్కడ మృతి చెందిన సంఘటన బుధవారం శాయంపేట గ్రామంలోని దళిత కాలనీలో చోటుచేసుకుంది. సరోజన మరణంతో దళిత కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న శాయంపేట ఎంపీటీసీ దైనంపల్లి జమున, ఉప సర్పంచ్ సుమన్ సందర్శించి ప్రమాదాలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

భారీ వర్షాల వల్ల అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై వీరభద్ర రావు

నవతెలంగాణ-పర్వతగిరి

గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల పర్వతగిరి మండలంలోని కొన్ని ప్రాంతాలలో రోడ్లు క్రాస్ చేయడానికి వీలు లేకుండా వరద వస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు బయట నుంచి వచ్చే వ్యక్తులు ఎవరు కూడా వరద ప్రవాహాన్ని క్రాస్ చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎస్సై ఇమ్మడి వీరభద్ర రావు తెలిపారు. ఈసందర్భంగా బుధవారం స్వయంగా కొంత మంది వృద్ధ బాటసారులను రోడ్డు దాటించి ఎస్సై తన మానవత్వాన్ని చాటుకున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

ఎడతెరిపి లేకుండా విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ రవిరాజు అన్నారు. ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ.. నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తడిసిన విద్యుత్ స్తంభాలను, గోడలను తాకవద్దని, ఇనుప వైర్ల పై బట్టలు ఆరవేయవద్దన్నారు. శిథిలావస్థకు చేరిన మట్టిగోడల ఇళ్లలో ఉండరాదన్నారు. రైతులు బోరుబావుల వద్ద తడిసిన స్టార్టర్ బాక్స్ ఫ్యూజ్ బాక్స్‌లను తాకరాదన్నారు.అలాగే వరద నీటిలో కొట్టుకుపోయే ప్రమాదం ఉన్నందున ఎవరూ చెరువులు, కుంటల వద్దకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలకు ఏఅవసరం వచ్చినా ఆత్మకూరు పోలీస్ స్టేషను, 100కు ఫోన్ చేస్తే వెంటనే పోలీసులు స్పందిస్తారని సీఐ రవి రాజు పేర్కొన్నారు.

ఎస్సైని సన్మానించిన ఆరెకుల సంక్షేమ సంఘ నాయకులు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గోదారి రాజ్ కుమార్‌ను ఆరె సంక్షేమ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు కుడితాడి రాజు, జిల్లా అధ్యక్షులు, హింగే శివాజీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సుకినే సంతాజీ, జిల్లా ఉపాధ్యక్షులు, సుకినే సుధాకర్‌రావు, జిల్లా కార్యదర్శి అంబీరు శ్రీనివాస్, హింగే రాజేశ్వర్‌రావు, మోరె బాబురావు, మండల నాయకులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు వ్యక్తులకు నాలుగేళ్ల జైలు శిక్ష, 6 వేల జరిమానా,

నవతెలంగాణ- శాయంపేట

పరకాల జూనియర్ సివిల్ కోర్టులో రెండు కేసులలో సాక్షులను విచారించిన పరకాల మెజిస్ట్రేట్ లింగం శాలిని ముగ్గురు వ్యక్తులకు నాలుగేళ్ల కఠిన కారాగార శిక్ష, 6 వేల జరిమానా, మరొక కేసులో నల్లెల్ల రమేష్‌కు రెండేళ్ల ప్రొహిబిషన్ అఫండర్ యాక్ట్‌తో పాటు, రూ.ఐదు వేల జరిమానా విధించినట్లు ఎస్సై డి.దేవేందర్ తెలిపారు. సాక్షలను సక్రమంగా కోర్టులో ప్రవేశపెట్టి నిందితుడికి శిక్షపడేలా కోర్టు విధులు సక్రమంగా నిర్వర్తించిన కోర్టు కానిస్టేబుల్ జె.శ్రీనివాస్‌ప్రసాద్, పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్, రూరల్ సిఐ శ్రీనివాసరావు, ఎస్సై డి.దేవేందర్ లను పరకాల మెజిస్ట్రేట్ లింగం శాలిని అభినందించారు.

ఏజెన్సీలో పర్యటించిన పోలీసు అధికారులు



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అత్యంత మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన మట్టేవాడ గ్రామపంచాయతీ పరిధిలోని దొరవారి తిమ్మాపురం గ్రామానికి వెళ్లే వాగులను గూడూరు సీఐ ఫనిధర్, ఎస్ఐ రాణా ప్రతాప్‌లు బుధవారం ఏజెన్సీలో పర్యటించి పరిశీలించారు. ఏజెన్సీలో దట్టమైన అటవీ ప్రాంతంలో భారీ వర్షం లెక్కచేయకుండా పోలీస్ అధికారులు కాలి నడకన వెళ్లి వాగు ఉధృతతను పరిశీలించారు. దొరవారి తిమ్మాపూర్ గిరిజనుల సంక్షేమం గురించి తెలుసుకున్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉండటం గిరిజనుల్లో వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రాకూడదని ఏలాంటి అవసరం ఉన్న ఫోన్ల ద్వారా సమాచారం అందజేయాలని గిరిజనులకు సూచించారు.

పలు గ్రామాలలో మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ పర్యటన



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని గూడూరు, సీతానాగారం, భూపతిపేట గ్రామాలలో మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ బుధవారం పర్యటించి ఇటీవల చనిపోయిన మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. సీతానగరం గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.భారీ తుఫాను కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. పొంగి పొర్లుతున్న వాగులను, కాలువలను సందర్శించారు. బలరాం నాయక్ వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్, మాజీ మండలాధ్యక్షులు కత్తి స్వామి, మైనార్టీ రాష్ట్ర నాయకులు యాకుబ్ పాషా, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయికుమార్

నవతెలంగాణ-కొత్తగూడ/గూడూరు

విద్యారంగ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మా పోరాటం ఆగదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జీపు యాత్ర రథసారథి కేలోతు సాయికుమార్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్యప్రకాష్‌లు అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి, సంక్షేమ హాస్టల్ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 24న చేపట్టిన జీపు యాత్ర మూడవ రోజులో భాగంగా బుధవారం కొత్తగూడ,గూడూరు మండలాలకు చేరుకుంది.ఈ సందర్భంగా ఆయా మండల కేంద్రాల్లో విద్యార్థులతో కలిసి ర్యాలీలు తీసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. పాఠశాలలో ప్రారంభమై నెలలు గడుస్తున్న ఇప్పటివరకు పూర్తి పాఠ్యపుస్తకాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం మండల కేంద్రంలో కళాశాల నూతన వసతి గృహ నిర్మాణం ఏర్పాటు చేసి విద్యార్థులకు రక్షణ కల్పించాలన్నారు. ఏజెన్సీ విద్యార్థుల సౌకర్యార్థం గూడూరు, కొత్తగూడ మండల కేంద్రాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను వెంటనే ప్రారంభించాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం, సంక్షేమ హాస్టల్లో సమస్యలు విపరీతంగా పెరిగిపోయాయని, గడిచిన 10 సంవత్సరాలలో ఏలాంటి విద్యాభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతియ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ యాత్రలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సింహాద్రి, జిల్లా మహిళా విద్యార్థి నాయకురాలు సౌమ్య, మహేశ్వరి, శ్రావణి, భూక్య రాజేష్, హరి చందర్, అరవింద్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

టియుడబ్ల్యుజే (ఐజేయు) స్టేట్ కౌన్సిల్ సభ్యులు బండి సంపత్ కుమార్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో అమలయ్యే విధంగా చూడాలని సీఎం కేసీఆర్‌ను టియుడబ్ల్యుజే (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండి సంపత్ కుమార్ కోరారు. టియుడబ్ల్యుజే (ఐజేయు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం కేసముద్రం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్‌కు పోస్టు కార్డులు రాశారు. అనంతరం కేసముద్రం పోస్ట్ ఆఫీస్‌లో లేఖలను పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ స్వరాష్ట్రం సిద్ధిస్తే జర్నలిస్టుల సమస్యలు తొలగిపోతాయని, ఉద్యమ సమయంలో కీలకపాత్ర వహించి తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి పోరాడిన జర్నలిస్టులకు స్వరాష్ట్రంలో ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 40 ఏళ్ల నుంచి పత్రికా విలేకరులుగా ప్రభుత్వానికి ప్రజలకు అందుబాటులో పనిచేస్తున్న జర్నలిస్టులకు సీఎం కేసీఆర్ అనేక పర్యాయాలు డబుల్ బెడ్ రూమ్, త్రిబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి దశాబ్ద కాలం గడుస్తున్నా అమలకు నోచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కావడంలేదని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు ఇళ్ల స్థలాలు కేటాయించి, సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వేల్పుల రాజేశ్వర్ రావు, బండారు మధు, దూది కట్ల రామాచారి, శాగంటి శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి క్రిష్టారెడ్డి ఆధ్వర్యంలో చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షుడు భోగం శ్రీనివాస్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు భోగం లావణ్య బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా కడియం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు, సుభిక్షమైన పాలన చూసి ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయన్నారు. మల్కాపూర్‌లో ఎస్సీ (మాల) కమ్యూనిటీ భవన నిర్మాణంకు సహకరించాలని కోరగా స్పందించిన కడియం తన సీడీఎఫ్ నిధుల నుంచి రూ 5లక్షలు మంజూరీ చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంగరి రవి, ఉప సర్పంచ్ బబ్బుల వంశీ, గ్రామ శాఖ అధ్యక్షుడు వెన్నం మాధవరెడ్డి, వార్డు మెంబర్ భోగం రాజేందర్, మంచినీళ్ల వెంకటస్వామి, నామాల మల్లేష్, బోగం రాజయ్య, తిరుపతి, రాజు, యాదగిరి, శ్రీనివాస్, వివేక్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా సుమన్ నాయక్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ఆదివాసీ జిల్లా అధ్యక్షుడుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఆదివాసీ కమిటీ రాష్ట్ర చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ చేతుల మీదుగా మండలంలోని జిట్టేగూడెం గ్రామానికి చెందిన నునావత్ సుమన్ నాయక్‌కు నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం నియోజక వర్గ కేంద్రంలో సుమన్ నాయక్ విలేకరులతో మాట్లాడారు. తననియామకానికి సహకరించిన రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివాసీ ప్రజల ఉన్నతికి, సంఘ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీంద్ర

నవతెలంగాణ-తొర్రూరు

దేశం కోసం ప్రాణాలర్పించిన కార్గిల్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్ర అన్నారు. బుధవారం కార్గిల్ దివాస్ దినోత్సవం సందర్భంగా నితిన్ భవన్‌లో అగ్నివీర్ ఉత్తీర్ణత సాధించిన 100 మంది అభ్యర్థులు, కలాం 100 విద్యార్థులతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడారు. కార్గిల్ యుద్ధంలో దేశం కోసం, ధర్మం కోసం అంతిమ త్యాగం చేసిన భారత సైనికుల ధైర్యసాహసాలు మరియు పరాక్రమాలకు నివాళులు అర్పించేందుకు ప్రతి సంవత్సరం జూలై 26న దేశవ్యాప్తంగా కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకుంటారని తెలిపారు.దేశం కోసం, ధర్మం కోసం,తమ ప్రాణాలను పణంగా పెట్టి భరతమాత సేవలో దేశ ప్రజల రక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మన వీర జవానులకు మనస్ఫూర్తిగా నివాళులర్పిస్తున్నామన్నారు.దేశం కోసం, ధర్మం కోసంవీర జవాన్ల బలిదానం ఎన్నటికీ మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నివీర్ అభ్యర్థులు, విద్యార్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల వినూత్న నిరసన









నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 21వ రోజుకు చేరిన సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిలబడి నిరసన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,21 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి కొన్ని జిల్లాల్లో గ్రామపంచాయతీ కార్మికులు చనిపోయిన కూడా పట్టించుకోవడంలేదని గ్రామపంచాయతీ కార్మికులు నిరసన చేపట్టారు.ఇప్పటికైనా బిఆర్ఎస్ ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్ష కార్యదర్శులు బోళ్ల, రాములు బూర, యాకలక్ష్మి, బిక్షం, దేవేంద్ర, వెంకటమ్మ, ఉమా, సమ్మక్క, ఇద్దమ్మా ఏకలక్ష్మి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

తలకిందులుగా జీపీ కార్మికుల నిరసన

లింగాలగణపురం : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేపట్టారు. బుధవారం మండల కేంద్రంలో 21వ రోజు సమ్మెలో భాగంగా తలకిందులుగా గ్రామపంచాయతీ కార్మికులు నిరసనలు వ్యక్తం చేశారు.ఈసందర్భంగా ఆ మండల సంఘం అధ్యక్షుడు యాకుబ్ మాట్లాడుతూ సపాయి కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ నిరసలలో వివిధ గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

కొడకండ్ల : మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉద్యోగుల పనిచేస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి 21 రోజుకు చేరుకోగా బుధవారం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జీపి కార్మికులు తలకిందుకి కాళ్లపైకి పెట్టి నిరసన తెలియజేశారు. అనంతరం భారీ వర్షం కురుస్తున్న తడుసుకుంటూ గ్రామపంచాయతీ కార్మికులు తెలంగాణ బ్లాక్ ఆఫీస్ చౌరస్తా నుండి బస్టాండ్ చివరస్త వరకు భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యాకన్న, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్మికుల వినూత్న నిరసన

స్టేషన్‌ఘన్‌పూర్ : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మె బుధవారంతో 21వ రోజుకు చేరింది. ఈ క్రమంలో సమ్మె శిబిరంలో కార్మికులు మెడకు ఉరి తాడు వేసుకుని విన్నూత్న నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జేఏసి మండల అధ్యక్షుడు కందాలోజు రాజు మాట్లాడుతూ తమ సమస్యల్ని పరిష్కారం కోరుతూ 21రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికులను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మండల కార్యదర్శి రావుల జగన్నాథం, మండల నాయకులు సింగపురం కుమార్, గాదరి యాకూబ్, మారపాక దేవయ్య, బొమ్మ గళ్ళ కుమారస్వామి, ఇస్లావత్ రాజశేఖర్, చేపూరి లక్ష్మి, గుండె లక్ష్మి, మేడ కోమల, గుర్రం లక్ష్మి, గోవింద లక్ష్మి ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిల్పూర్‌లో...

మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఎదుట సమ్మె బుధవారంతో 21వ రోజుకు చేరిన సందర్భంగా 21 ఆకారంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసి గౌరవ అధ్యక్షులు గూడూరి భాస్కర్ మాట్లాడుతూ నేటి కలెక్టర్ కార్యాలయ ధర్నాలో కలిసికట్టుగా కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శుల జిల్లా గౌరవ అధ్యక్షులు కుందూరి శ్రీ రంగారెడ్డి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు జీడి ఆనందం, గుగులోత్ రతన్ సింగ్, సారయ్య, రాజేష్, హరిలాల్, శ్రీను, వెంకట్రాజ్యం, సుమన్, రాజు, రేణుక, స్వర్ణ, రాధిక, రజిని, బాబు, అరవింద్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల రాస్తారోకో...

తొర్రూరు : తెలంగాణ రాష్ట్రంలో 50వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారానికై గత 21 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు తమ నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం తొర్రూర్ పట్టణంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికుల జేఏసీతో చర్చలు జరిపి డిమాండ్లను అంగీకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించనిచో సమ్మెను తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.అందులో భాగంగా (నేడు) గురువారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, కార్మికుల పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియా బీకు,మండల అధ్యక్షుడు గుండాల సోమనరసయ్య, మండల కార్యవర్గ సభ్యులు ధర్మారపు శ్రీను, రామరెడ్డి, యాకయ్య, రాము, వెంకటమ్మ, నాగమ్మ, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : తమ న్యాయమైన కోరికలు ప్రభుత్వం తీర్చే వరకు సమ్మె కొనసాగుతుందని గ్రామపంచాయతీ ఉద్యోగులు స్పష్టం చేశారు. బుధవారం నాటికి సమ్మె 21 వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా జిపి ఉద్యోగులు వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని పంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకుడు శ్రీనివాస్, కారోబార్లు ప్రభాకర్, రాజు,నాగయ్య,బాబుగౌడ్,శ్రీనివాస్, చంద్రశేఖర్,నరసయ్య, లలిత, అంజి, లచ్చమ్మ అశోక్, దయాకర్, కృష్ణయ్య, దేవయ్య, కర్ణాకర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పులలో....

మండలంలో 21వ రోజు సమ్మెలో భాగంగా బుధవారం గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు తలక్రిందులుగా వేలాడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్ సంఘీభావం తెలిపి మాట్లాడుతూ నేటికీ గ్రామపంచాయతీ ఉద్యోగుల సమ్మె 21వ రోజుకు చేరిన ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. నేడు కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనకు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్, యూనియన్ మండల అధ్యక్షులు బస్వ రామచంద్రు, జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి సంఘీ కరుణాకర్, ఉపాధ్యక్షులు గొడిశాల సోమయ్య కొంగరి సుధాకర్,వారాల సోమరాజు, చింత రామచందర్, సహాయ కార్యదర్శులు కారుపోతుల శంకర్, గుగులోతూ రమేష్, భాషిపాక ఎల్లయ్య, బాషిపాక లక్ష్మి, కోశాధికారి ఎడవెల్లి వెంకట్ రెడ్డి, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పైండ్ల వెంకటరమణ, దండంపెల్లి యాదయ్య, చింత అశోక్, గడ్డం సోమయ్య, మోత్కూర్ పరుశురాములు, కార్యవర్గ సభ్యులు బానోతు సైదులు, వారాల సోమరాజు, జోగు ఎల్లయ్య, బెజగం పరమేష్, బోనగిరి మురళి, సట్ల యాదగిరి, భిక్కు, ఇంద్రాల సైదమ్మ, మేడ ఎల్లయ్య, చింత సోమయ్య గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.







ఛత్రపతి సేవలు చిరస్మరణీయం

బీఎస్పీ పాలకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు రవికుమార్



నవతెలంగాణ-పాలకుర్తి

రిజర్వేషన్లు అమలు చేసిన ఛత్రపతి సాహు మహారాజ్ సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిఎస్పి పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు జిలుకర రవికుమార్ అన్నారు. రిజర్వేషన్లు కల్పించి ఆమోదించిన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో ఛత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి బిఎస్పి జిల్లా ఇన్చార్జి నిర్మాల రత్నం, జిల్లా అధ్యక్షులు బసవగల్ల సిద్ధయ్యతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో ఛత్రపతిసాహు మహారాజ్ కృషి చేశాడని తెలిపారు. సాహు మహారాజ్ కృషి ఫలితంగానే డాక్టర్ అంబేద్కర్ రిజర్వేషన్లను అమలు పరిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జీ సోమారపు ఉపేందర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు పడమటింటి భాస్కర్, పాలకుర్తి మండల అధ్యక్షులు చెరిపెల్లి కుమార్, రాయపర్తి మండల అధ్యక్షులు రంజిత్ కుమార్, పాలకుర్తి మండల కార్యదర్శులు బాబు, తదితరులు పాల్గొన్నారు.

శుభాంజలి మండల సమాఖ్య జిల్లాలో ఆదర్శం



నవతెలంగాణ-లింగాలఘనపురం

శుభాంజలి మండల సమాఖ్య జిల్లాలోనే ఆదర్శంగా ఉందని, ఆర్థికంగా ఎదగాలని డిపిఎంలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో దీప్తి ఫంక్షన్ హాల్ అధ్యక్షురాలు డి. సంధ్య అధ్యక్షతన శుభాంజలి మండల సమాఖ్య 14వ వార్షిక మహాసభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల సమాఖ్య ఆర్థిక లావాదేవీలు సభ్యులకు వివరించడం జరిగింది. నూతన కార్యవర్గం ఎంపిక చేయడం జరిగింది. డిపిఎం మాట్లాడుతూ మండల సమాఖ్య జిల్లాలో ఆదర్శంగా ఉందని ముందు సభ్యులు ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆర్థికంగా ఎదగాలని సూచించడం జరిగింది. అధ్యక్షురాలుగా కాటం రమ్యశ్రీ, ఉపాధ్యక్షురాలు కానుకంటి ఎల్లమ్మ, కార్యదర్శిగా బోట్ల సునీత, సహయ కార్యదర్శిగా లక్ష్మీ, కోశాధికారిగా మమతలు ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు సమ్మక్క, వరలక్ష్మీ అనిల్, ఎంపిఎంలు శంకరయ్య, రవి, సిసిలు శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీమతి, వివిధ గ్రామాల విఓ సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి



నవతెలంగాణ-తొర్రూరు

టియుడబ్ల్యుజే ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర సీఎం కేసీఆర్‌కి జర్నలిస్టుల సమస్యలపై తొర్రూర్ జర్నలిస్టులు పోస్ట్ కార్డ్ రాశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిలింగ్ సభ్యులు దూలం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణ, ఐజేయు నాయకులు గిరి కత్తుల శ్రీనివాస్ గౌడ్, పంజాల శ్రీకాంత్, సుమన్, సాంబశివ గౌడ్,బోలగాని రవి, ప్రవీణ్, ఏకాంతం, చిలుకమారి భాస్కర్, రవి, వీరాంజనేయులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మడిపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు వేల్పుల వెంకన్న, అశోక్, సంజీవ తండ్రి నరసయ్య ఇటీవల మృతి చెందగా బుధవారం జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ వారి ఇంటికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ నకరకంటి కొమురయ్య, బిఆర్ఎస్ మండల నాయకుడు రాయిశెట్టి వెంకన్న, మడిపెల్లి గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్, ముఖ్య నాయకులు పెద్ద వెంకన్న, చిన్న వెంకన్న, మందుల యాకయ్య, నకరకంటి సంపత్, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనివాసరావు



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతనంగా ఫుల్ అడిషనల్ చార్జి ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్‌గా రెబ్బ శ్రీనివాసరావు బాధ్యతలు బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల తొర్రూరు ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తు అదనంగా నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురుకు ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్‌గా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కళాశాలలో గతంలో ప్రిన్సిపాల్‌గా పని చేసిన పొక్కుల సదానందం వెళ్లిపోగా ఆస్థానంలో బాధ్యతలు చేపట్టారన్నారు. నాకు ఈ కళాశాల అధ్యాపక బృందం సహకరించాలని కళాశాల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా విధులు చేపట్టిన ప్రిన్సిపాల్ శ్రీనివాసరావుకి శాలువాతో ఘనంగా సత్కరించి బాధ్యతలను అప్పజెప్పినారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి సమ్మెట సత్యనారాయణ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల మాజీ ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం, జిల్లా ప్రిన్సిపాల్ సంఘం ప్రధాన కార్యదర్శి నాయిని వీరేందర్, జిల్లా ఇంటర్ విద్య గ్రంథాలయ సంఘ అధ్యక్షులు అశోక్, గజ్జేల రమేష్, కళాశాల అధ్యాపకులు దుప్పటి శ్రీనివాస్, కందికొండ బాబు, కూన సతీష్, మస్కకట్ల అనిల్ కుమార్, మహేందర్, యాకన్న, సుభాష్, చౌదరి, రఘునందన్, వెంకటేశ్వర్లు, ప్రకాష్,బాబు, రామ్మూర్తి, సుధాకర్, నాగేశ్వరరావు, స్పందన, అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

ఫైలేరియా బాధితులకు కిట్లు పంపిణీ



నవతెలంగాణ-మహబూబాబాద్

ఫైలేరియా బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న ఐదు ఉపకరణాలను జిల్లా కలెక్టర్ శశాంక అందజేశారు. వైద్యాధికారుల ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. ఎంఎండిపీ కింద పంపిణీ చేస్తున్న బకెట్, మగ్గు, టవల్, సోప్, యాంటీ ఫంగల్ క్రీమ్ వంటి ఐదు వస్తువుల కిట్‌ను జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజు ఆధ్వర్యంలో కలెక్టర్ బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేసిన వస్తువులను క్రమం తప్పకుండా వినియోగించుకొని ఉపశమనం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి, ఉపవైద్యాధికారులు డాక్టర్ మురళీధర్, అంబరీష, ఉమగౌరి, హెల్త్ ఎడ్యుకేటెడ్ పురుషోత్తం, ఎంపిహెచ్ఎస్ ఫైముద్దీన్, సబ్ యూనిట్ ఆఫీసర్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ పేద కుటుంబానికి అండగా ఉంటా : శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర

ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అవుతాపురం గ్రామానికి చెందిన మంకాల చంద్రయ్య(55), చింత లక్ష్మి(81) అనారోగ్యంతో మృతి చెందారు. దశదిన కార్యక్రమానికి హాజరైన ఆయన ఇరు కుటుంబాలకు క్వింట బియ్యం అందజేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమాచారి తాత పొల్లోజు అచ్చయ్య చారి (70) వృద్ధాప్యంతో మృతి చెందగా బాధ కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబానికి, కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. పేద ప్రజలు, కార్యకర్తలెవ్వరు అధైర్యపడవద్దని చెప్పారు. ప్రతి కార్యకర్తకు ఏసమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. విద్య, వైద్యం ఇతర ఏ సమస్యలు ఉన్నా పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మంకాల విఘ్నేశ్వర్, మాంకాల వెంకన్న, ముదిరాజ్ యూత్ అధ్యక్షుడు హనుమంత్,ఎస్సీసెల్ అధ్యక్షుడు గద్దల స్వామి,గద్దల సుధాకర్, గదెరాజు వెంకటేష్, పగిడిపాల గోపాల్, బొదేపెల్లి సందీప్, బొమ్మరబోయిన ప్రభాకర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలను పరామర్శించిన మురళీ నాయక్



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని సీతా నాగారం గ్రామం కొమ్మలవంచలో తోట కొమురమ్మ, అయోధ్య పురం గ్రామాలలో అజ్మీర బొంద్దాలు కుటుంబాలను మహబూబాబాద్ కాంగ్రెస్ నిజకవర్గ నాయకులు డాక్టర్ మురళి నాయక్ బుధవారం పర్యటించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్టె వెంకన్న, అక్రేమ్ వీర స్వామి, మండల సీనియర్ నాయకులు కంకటి ముక్తీశ్వర్,భీమగాని శ్రీనివాస్, పూజారి శంకర్,గోపగాని మహేందర్,గడిలా రమేష్,వాగ్య నాయక్,దామరవంచ ఎంపీటీసీ నూనావత్ స్వాతి-రవి, వార్డు సభ్యులు హెచ్చు శివ, వివిధ గ్రామాల అధ్యక్షులు కిషన్ రెడ్డి, ముత్యం లక్ష్మీ నారాయణ, బోజు, గూడూరు మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కిషన్, శ్రీధర్, రాజు, నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

హామీలను విస్మరించిన మంత్రి ఎర్రబెల్లి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి మండల ప్రజలను మోసం చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం వర్షాకాలంలో వరద ఉధృతికి కంటాయపాలెంలో మనిషి చనిపోతే కంటయపాలెం చెరువు అలుగుపై బ్రిడ్జి కట్టిస్తామని చెప్పి నేటికీ సంవత్సరం అవుతున్న అతి గతి లేదన్నారు. ఆనాటి నుండి ఈరోజు వరకు కూడా దాని ఉసేత్తని దయాకర్ రావు ఎన్నికలు వస్తున్నాయని ఈరోజు చెరువు వద్ద ఆర్భాటం చూస్తుంటే సిగ్గేస్తుందన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో చెరువుల కట్టలకు బుంగలు పడితే రిపేర్ చేయని మంత్రి నేడు చెరువులను సందర్శించడం సిగ్గు సేటు అని విమర్శించారు. గర్తురు చెరువు మత్తడికి బుంగబడితే ఇప్పటివరకు మరమత్తు చేయలేని మంత్రి మనకు అవసరమా అని అన్నారు. అంతేకాకుండా తొర్రూరు నర్సంపేట ప్రధాన రహదారిపై గుర్తూర్ దగ్గరలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మానించాల్సి అవసరం ఉన్న ఇప్పటివరకు ఎటువంటి నిర్మాణం చేపట్టకపోవడం వలన ఈరోజు అనేక గ్రామాలకు రాకపోకలు అంతరాయంజరుగుతోంది.ఇదేనా మంత్రిగా అభివృద్ధి చేసిన పాలకుర్తి నియోజకవర్గం అని ఎద్దేవా చేశారు. రబీలో పంట నష్టం జరిగిన రైతులకు ఇప్పటివరకు నష్టపరిహారం ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు.ఇన్ని రోజులు 100 పడకల ఆసుపత్రి గుర్తుకు రాలేదని ఝాన్సీరెడ్డికి భయపడి పత్రికలో మంజూరైనట్టు ప్రచారం చేసుకోవడం వారి దిగజారుడుతనానికి నిదర్శనంఅన్నారు.ఇంకా ఇలాంటి హామీలు గతంలో ఇచ్చిన ఫైర్ స్టేషన్, సబ్ రిజిస్టర్ ఆఫీస్, ఎస్‌టిఓ ఆఫీస్ నీటి మూటలుగానే మారిపోయాయి. తొర్రూర్ పట్టణంలో ఉన్న ప్రధాన చెరువు మినీ ట్యాంక్ బండ్ తీర్చిదిద్దుతా అని చెప్పిన మీరు ఈరోజు చెరువు కట్ట తెగే పరిస్థితిలో ఉన్న నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నావు. చెరువు కట్ట పరిస్థితిని చూసి చుట్టూ పక్కల ఉన్న ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. పాలకుర్తి నియోజకవర్గం ఆర్భాటలలో ముందంజలో ఉందని,అభివృద్ధిలో వెనుకంజులో ఉందన్నారు. ఎలక్షన్ల ముందు కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక ఝాన్సీరెడ్డి మీద టూరిస్టులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారని అనే ముందు నువ్వు మా ప్రాంతానికి నీకే సంబంధం ఒకసారి ఆలోచించాల్సింది ఉందన్నారు. అసలు టూరిస్టు దయాకర్ రావు అని అన్నారు. ఈకార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి, జిల్లా ముఖ్య నాయకులు మేకల కుమార్, కంచర్ల వెంకటాచారి, కందాడి అచ్చిరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుంచు సంతోష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు దీకొండ మధు, యూత్ అధ్యక్షుడు అభిరామ్, సురేందర్ పాల్గొన్నారు.

గత ఎన్నికల్లో కేసీఆర్ హామీలు అమలు చేయలే..!

డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆశావహ అభ్యర్థి బానోత్ ప్రభాస్ నాయక్

నవతెలంగాణ-నరసింహులపేట

గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హామీలు నేటికీ అమలు చేయలేదని, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పటివరకు నెరవేర్చలేదని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆశావహ అభ్యర్థి బానోత్ ప్రభాస్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పేదల కోసం కట్టిన ఇండ్లు కూలిపోతున్నాయని, తక్షణమే పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, డోర్నకల్ అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

కాళేశ్వరం వద్ద తగ్గుతున్న గోదావరి



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గోదావరి వద్ద క్రమక్రమంగా గోదావరి నీటిమట్టం తగ్గుముఖం పడుతుందని అధికారులు తెలిపారు. మంగళవారం పెరిగిన గోదావరి మళ్లీ బుధవారం తగ్గు మొఖం పడుతుందని వారు తెలిపారు మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో పాటు తెలంగాణలో లో కురుస్తున్న వర్షాలకు అన్ని ప్రాజెక్టు గేట్లు ఎత్తివేశారు. కాళేశ్వరం వద్ద ఇటు ప్రాణహిత అటు గోదావరి నదులు కలుస్తుండడంతో వరద పెరుగుతూ తగ్గుతూ వస్తుందని సిడబ్ల్యూసి అధికారులు తెలిపారు.

మద్దులపల్లి నుండి పలుగుల రోడ్డు మంజూరు చేయండి

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని ముద్దులపల్లి నుండి పలుగుల వరకు రోడ్డు రవాణా లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి వర్షాకాలం రోడ్డు నిర్మాణం లేకపోవడంతో కనీసం మండల కేంద్రానికి రావాలంటేఅనేక ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. ఇంతకుముందు అనేకసార్లు స్థానిక ఎంపీ ఎమ్మెల్యే జెడ్పిటిసి, ఎంపీపీ ఎంపీటీసీలకు జిల్లా కలెక్టర్‌కు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా రోడ్డు మంజూరు చేయలేదని వాపోయారు. ఇప్పటికైనా బాధలు అర్థం చేసుకొనిరోడ్డు మంజూరి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించాలి

జెడ్పీ సీఈవో ప్రసూన రాణి

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

గోదావరి వరద అతివేగంగా పెరుగుతుండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు జడ్పీ సీఈఓ ప్రసూన రాణి రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులతో బుధవారం సాయంత్రం సమావేశం అయ్యారు. వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున కార్యదర్శులు ఆయా గ్రామాల సర్పంచులు ఎప్పటికప్పుడు వరద ఉధృతిని అంచనా వేస్తూ ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో గోదావరి పెరుగుతున్న ప్రవాహాన్ని అధికారులు టామ్ టామ్ వేయించాలన్నారు. మురికి కాలువలు, నీటి గుంటలు ఉన్న ప్రదేశాల్లో ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శులు ఫాగింగ్, బ్లీచింగ్ చేయించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కుమార్, తాసిల్దార్ వీరస్వామి, లతోపాటు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



బీసీలు రాజ్యాధికారం దిశగా ఉద్యమించాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ

నవతెలంగాణ-మంగపేట

బీసీలు రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బట్ట మురళీకృష్ణ పిలుపునిచ్చారు. మగళ వారం సాయంత్రం మండల కేంద్రంలోని శ్రీఉమాచంద్రశేఖరస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బీసీ సన్నాహక సమావేశం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షులు ఆళ్ళ రాణి, మండల ఇంచార్జ్ గాదె శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా మురళీకష్ణ పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ కులాలకు పురిటి గడ్డగా ఉన్నప్పటికీ అగ్రకులాలకు చెందిన రాజకీయ నాయకులు రాజ్యాధికారంలో ఉండడంతో బీసీలు అనగదొక్క బడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడే సమయం ఆసన్నమైందని వచ్చే సాదారణ ఎన్నికల్లో ' ఓటు మనదే సీటు మనదే ' అనే నినాదంతో ఉద్యమించినప్పుడే బీసీలకు మెజార్టీ వాటా సీట్లు దక్కుతాయని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై బీసీ కులాలు ఏకధాటిగా పోరాడాల్సిన అవసరం ఉందని ములుగు జిల్లాలోని 9 మండలాల బీసీలంతా రాజకీయాలకు అతీతంగా ఏకమై ఎన్నికల్లో తమ సత్తా చాటాలని పిలపునిచ్చారు. వచ్చే నెల 8న వేలాది మందితో చలో ఢిల్లీ పార్లమెంటు ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మంచర్ల నాగేశ్వరరావు, బక్కి నవీన్, మాటూరి ఏడుకొండలు, తుమ్మల మల్లేష్, తోటకూరి శ్రీకాంత్ గౌడ్, పంపన పార్వతి, కొమరగిరి కోదండం, చిప్ప వెంకటేశ్వర్లు, పాశికంటి యాదగిరి, గుండు సరోజన, నిర్మల, దాగం శ్యామ్, పంపన సంతోష్, చింతల ఝాన్సీ, సజన తదితరులు పాల్గొన్నారు

సహాయ చర్యల్లో పాల్గొనాలి

జడ్పీచైర్ పర్సన్ బడే నాగ జ్యోతి పిలుపు

నవతెలంగాణ - ములుగు

మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల మూలంగా గోదావరి నీటి మట్టం పెరుగుతున్న క్రమంలో పార్టీ శ్రేణులు , ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో ముందుండి సహాయక చర్యలలో పాల్గొనాలని ములుగు జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి బుధవారం పిలుపునిచ్చారు. గోదావరి వరద ప్రవాహ ప్రాంతాల్లోని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ప్రభుత్వ అధికారులకు ఫోన్ చేసి సహాయ చర్యలలో సమన్వయంతో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మొదట కలక్టర్ ఇలా త్రిపా టితో ఫోన్ లో మాట్లాడి ములుగు జిల్లాలోని వర్షాపాత వివరాలు జిల్లా ప్రస్తుతం పరిస్థితులను అరా తీశారు. అనంతరం మంగపేట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, ఏటూరునాగారం సునిల్ కుమార్, కన్నాయిగూడెం సుబ్బుల సమ్మయ్య, వాజేడు రామకష్టారెడ్డి, వెంకటాపురం రాంబాబుతో మాట్లాడారు. గోదావరి పరివాహక ప్రాంత మండలాలలో తీసుకోవాల్సిన పునఃరావాస చర్యల గురించి స్థానిక తహశీల్దార్లు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని మండలాల్లో వరదముంపు పరిస్థితులను పూర్తిగా గుర్తించి నివేదికలు సిద్ధం చేసి తన దష్టికి తీసుకురావాలని అన్నారు. తాము ప్రభుత్వానికి అందజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. వీలైనంత వరకు వర్ష ప్రభావ బాధితులను పునఃవాస కేంద్రాలకు తరలిస్తూ సాధ్యమైనంత వరకు వారికి జరిగిన నష్టానికి నష్టపరిహారాలు అందించే విధంగా ప్రయత్నిం చాలని అధికారులకు సూచించారు.

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

అత్యవసర సమయాల్లో డయల్ 100 కి కాల్ చేయండి

తాడ్వాయి నూతన ఎస్సై ఓంకార్ యాదవ్

నవతెలంగాణ- తాడ్వాయి



భారీ వర్షాలు దృష్ట్యా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విపత్కర సమయాల్లో తమను సంప్రదిస్తే తక్షణ సహాయక చర్యలు చేపడతామని తడువాయి నూతన ఎస్సై బి ఓంకార్ యాదవ్ సూచించారు. ఈ సందర్భంగా బుధవారం 'నవ తెలంగాణ' తో ప్రత్యేకంగా మాట్లాడిన ఆయన ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఇప్పటికే కురిసిన వర్షాలతో చాలా ప్రాంతాల్లో వాగులు, వంకలు, జలాశ యాల వద్ద వరద ప్రభావం అధికంగా ఉన్నందున అక్కడికి ఎవరు వెళ్ళద్దు అన్నారు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని, వర్షం పడుతున్నప్పుడు విద్యుత్ స్తంభాలను వైర్లను చేతులతో తాకవద్దని అన్నారు. వర్షంలో ప్రయాణం చేయాల్సి వచ్చినప్పుడు రోడ్లపై నీరు ప్రవ హించే చోట అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటికి ప్ర యాణాలు పెట్టుకోవద్దని అన్నారు. ముఖ్యంగా మేడారం పరిసర ప్రాంతాల్లో జంపన్న వాగు ఏరియా ప్రాంతాల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్స్యకారులు ఎవరు చేపల వేటకు వెళ్లకూడదని సూచించారు. మండలంలో పాత ఇండ్లు, గుడిసెలలో శిథిలావస్థకు చేరిన నివాసాలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కూలిపోయే పరిస్థితిలో ఉంటే తమకు సమాచారం అందిస్తే అలాంటి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని అన్నారు. అత్యవసర సమయాల్లో డైలీ 100 కి కాల్ చేస్తే తక్షణ సాయం అందించేందుకు తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని అన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు ఆకుదారి రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్













గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలని సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు ఆకుదారి రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో కొనసా గుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీకి కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలన్నారు. అక్కడక్కడ వర్షాల కారణంగా ఎక్కడి చెత్త అక్కడే కుళ్ళిపోతుందని అనేక రకాల రోగాలు సంభవించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గ్రామపంచాయతీలో పనిచేసే కారోబార్లు ,బిల్లు కలెక్టర్లను కార్యదర్శులుగా నియమిం చాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులందరినీ ప్రభుత్వం పెర్మనెంట్ చేయాలన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, 11వ పి ఆర్ సి ప్రకారంగా పెరిగిన జీతాలు ఇవ్వవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంద న్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు హెల్త్ కార్డులు, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, గ్రాడ్యుటి సౌకర్యం కల్పించాల న్నారు. లేదంటే సమరశీల పోరాటాలకు దారి తీస్తుంద న్నారు. తద్వారా జరిగే పరిణామాలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. జనార్దన్,చిరన్, ఉదయ్, రాజమ్మ, సమ్మక్క, అంకమ్మ, హరి, మోహన్ హరికష్ణ . తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో గ్రామపం చాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు ప్రకటించి మాట్లాడారు. వర్షాల కారణంగా గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే కుళ్ళిపోతుందని,దీంతో ప్రజ లకు అనేక రకాల రోగాలు సంభవించే పరిస్థితి ఏర్పడుతుం దన్నారు. ప్రజల ఆరోగ్యాల రీత్యా గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించి, వారి సమ్మెను విరమింపజేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు న్యాయమైనదని, గ్రామపంచాయతీలో పనిచేసే కారోబార్లో ,బిల్లు కలెక్టర్లను కార్యదర్శులుగా నియమించాలి. గ్రామపంచాయతీ కార్మికులందరినీ ప్రభుత్వం పెర్మనెంట్ చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, 11వ పి ఆర్ సి ప్రకారంగా పెరిగిన జీతాలు అమలు చేయాలన్నారు.కారోబార్లు ,బిల్ కలెక్టర్లు, ఎలక్ట్రిషన్లు, పంప్ ఆపరేటర్లు, ట్రాక్టర్ డ్రైవర్లకు రూ. 19,500 చెల్లించాలని, సపాయి కార్మికులకు సిపర్లకు రూ.16,600 చెల్లించాలన్నారు. అలాగే వారి డిమాండ్లు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని కోరారు.

గణపురం : గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం భారీ వర్షంలో నిరసన తెలిపారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గొడుగులు పట్టుకొని నిరసన తెలిపారు. గ్రామపంచాయతీ ఉద్యోగులు చేసిన సమ్మె 21 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించ కపోవడం విడ్డూరమన్నారు. మండల గౌరవ అధ్యక్షులు కర్ర రాజమౌళి మండల అధ్యక్షులు చెప్యాల వేణు, వైస్ ప్రెసిడెంట్ పెంతలా శ్రీను, కోశాధికారి పొదిల్లా శివ శంకర్, మహబూబ్ పాషా. కారోబార్లు శివుడు. రంజిత్. మద్దెల రాజు, ప్రశాంత్, తిరుపతి, చంద్రమౌళి, రమేష్, మహబూబ్ పాషా. పొన్నం రఘు, సిబ్బంది జెన్నే రాధా, అమత, సమ్మయ్య, లక్ష్మి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు

మహాముత్తారం : జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొలం చిన్న రాజేందర్ కోరారు. బుధవారం సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. అక్కడక్కడ వర్షాల కారణంగా ఎక్కడి చెత్త అక్కడే కుళ్ళిపోతుందని, అనేక రకాల రోగాలు సంభవించే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రజల ఆరోగ్యాలరీత్యా గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పొలం రాజేందర్ పాల్గొన్నారు.

కాటారం: గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ డిమాండ్ చేశారు. బుధవారం మహేందర్ మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఎక్కడి చెత్త అక్కడే పేరకపోయి దీని ద్వారా ప్రజలకు అనేక రకాల రోగాలు సంభవించే పరిస్థితి ఏర్పడుతుందని, తక్షణమే ప్రభుత్వం వారి డిమాండ్లు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు.

మహాదేవపూర్ : మండలంలో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా 21వ రోజు బుధవారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జీపీ కార్మికులు సమ్మెను కొనసాగించారు. సంఘం నాయకులు కేసర్ సింగ్, రాజబాబురవీందర్ రెడ్డి రాజమౌళి, సరోజన పాల్గొన్నారు.

కలెక్టర్ కృష్ణ ఆదిత్య సేవలు జిల్లాకు చెరుగని ముద్ర

జిల్లా సమగ్రాభివద్ధి దిశగా
అత్యుత్తమ సేవలను అందించారు.
ములుగు ఎమ్మెల్యే
ధనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ- ములుగు





జిల్లా సమగ్రాభివద్ధి దిశగా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య అత్యుత్తమ సేవలనందించారని ములుగు శాసన సభ్యులు ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. రాష్ట్రంలో నిర్వహించిన ఐఎఎస్ అధికారుల బదిలీ నేపథ్యంలో తెలంగాణ పోలుషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీ గా బదిలిపై వెళు న కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య కు మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ఎం ఎల్ ఏ పాల్గొన్నారు. ములుగు శాసన సభ్యులు ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ములుగు జిల్లా కలెక్టర్‌గా ఎస్ క్రిష్ణ ఆదిత్య గత మూడున్నర సంవత్సరాలుగా జిల్లా సర్వతోముఖాభివద్ధికి కృషి చేసారని, 2020, 2022 మేడారం జాతరలు దిగ్విజయంగా చేశారని, ప్రజా సమస్యలను పకడ్బందీ పరిష్కారంలో కలెక్టర్ కషి, నాయకత్వం ఉన్నాయని ప్రశంసించారు. ములుగు జిల్లాను అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దడంలో విశిష్ట కృషి చేసారని అన్నారు. ఆయన బదిలీ కావడం జిల్లాకు లోటు ఏర్పడుతుందని తెలిపారు. తెలంగాణ పోలుషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీ సైతం కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య తన ప్రతిభను చూపించి అక్కడి సవాళ్లను అధిగమిస్తు మంచి పాలన అందించాలని ఆకాంక్షించాచరు. ఆయన కార్యక్రమాలు కొనసాగిస్తు, అవసరమైన మేరకు నూతన కార్యక్రమాలను సైతం ప్రారంభిస్తు ములుగు ని మరింత అభివద్ధి చేసే బాధ్యతను నూతన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమర్థవంతంగా నిర్వహించాలని ఆశిస్తున్నామన్నారు. జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని అన్నారు. నూతన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలో మూడున్నర సంవత్సరాలుగా యస్. క్రిష్ణ ఆదిత్య విశేషమైన సేవలు అందించారని అన్నారు. భవిష్యత్తులో అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో ములుగు జిల్లా మరింత అభివద్ధి సాధించే దిశగా తాను కృషి చేస్తానని అన్నారు. మ ఐటిడిఏ పిఓ అంకిత్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య, ప్రభుత్వ కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ ములుగు జిల్లా మంచి పేరు సాధించడంలో ఆయన కృషి ఎంతగానో ఉందని తెలిపారు.

అందరి సహకారంతో జిల్లా అభివద్ధి:

ప్రభుత్వ కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ ములుగు జిల్లా మంచి పేరు సాధించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కషి ఎంతగానో ఉందని కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య తెలిపారు. ములుగు జిల్లాలో విధులు నిర్వహించడం తనకు చాలా సంతప్తిని అందించిందని అన్నారు. మేడారం జాతర లు, పల్లె ప్రగతి, రైతు బంధు, రైతు బీమా అమలు, రైతు వేదికల నిర్మాణం, వరదలసమయంలో లోతట్టు ప్రాంతాల వారిని తరలింపు వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడం జరిగిందని అన్నారు. ములుగు జిల్లా తనకు ఎప్పుడు ప్రత్యేకంగా నిలుస్తుందని అన్నారు. జిల్లాలో పల్లె ప్రగతి చేపట్టిన ప్రతి కార్యక్రమాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులు మన జిల్లాకు వచ్చాయని, దీనికోసం సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద నాయక్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, డిఎఫ్ఓ, ఏటూర్ నాగారం ఏఎస్పి సంకీర్త్ , జిల్లా అధికారులు, తదితరులు పాల్గోన్నారు.



సిరికొండకు భూపాలపల్లి టిక్కెట్ కేటాయించాలి : జిల్లా నాయకులు రాజిరెడ్డి

నవతెలంగాణ-రేగొండ

భూపాలపల్లి అసెంబ్లీ టికెట్ ను బిఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభాపతి, ప్రస్తుతఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారికి కేటాయించాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు లేంకల రాజిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొడవటం ఆలయంలో ఎమ్మెల్సీ మధుసూదనా చారి వర్గీయులు, అభిమానులు టికెట్ రావాలని లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా నాయకులు రాజిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ఆవిర్భావం సమయంలో, తెలంగాణ ఉద్యమంలో మధుసూదన చారి పాత్ర కీలకం అని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కుగ్రామంగా ఉన్న భూపాలపల్లినీ జిల్లా కేంద్రంగా మార్చి, అనేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసిన ఘనత మధుసూదన చారిది అని కొనియాడారు. మళ్లీ మధుసూదనాచారికి టికెట్ వస్తే గెలుపొందడం ఖాయమని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సర్వే నిర్వహించి మధుసూదనచారికి టికెట్ కేటాయిం చాలని డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయం మేరకే భూపాలపల్లి టికెట్ న మధుసూదనచారికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సదానందం, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గోపు బిక్షపతి, నాయకులు కట్టంగూరి సుభాష్ రెడ్డి, సూర నర్సింగారావు, వావిలాల రమేష్, గుర్రాల సుమన్ రెడ్డి, చిలువేరు ఐలమల్లు గోగుల అశోక్ రెడ్డి, రూపిరెడ్డి లింగారెడ్డి, బోయిన వినోద్ కుమార్ మడికంటి ప్రభాకర్ కందకట్ల రాజు, తడక శ్రీకాంత్ గౌడ్,నడిపల్లి వెంకటరావు, అనుము రవి, బింగి బిక్షపతి, పసుల అశోక్, వాడికారి కిషన్ రావు, అన్నారపు రాజు, బూరుగుల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు నేరుగా జీతాలు ఇవ్వాలి

ఔట్సోర్సింగ్ మెడికల్ విభాగం ఉద్యోగుల వినతి

నవతెలంగాణ- ములుగు

కాంట్రాక్ట్ విధానం రద్దు చేసి ఉద్యోగులకు నేరుగా జీతాలు ఇవ్వాలనీ ఔట్సోర్సింగ్ మెడికల్ విభాగం ఉద్యోగులు జిల్లా ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ జగదీశ్వర్ కు డిసిహెచ్ఎస్ లకు బుధవారం ఉద్యోగుల సంఘం తరపున వినతి పత్రం అందించారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగులకు నేరుగా జీతాలు చెల్లించాల్సిందిగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ క్రమం ఉమ్మడి వరంగల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ గాదె రమేష్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ మెడికల్ విభాగం తరపున అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో పిఎఫ్ఐ ఐదో తారీఖున జీతాలు నేరుగా ప్రభుత్వం చెల్లించాలని అన్నారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మంత్రి హరీషరావు స్పందించి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, సానిటేషన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. మెడికల్ అండ్ హెల్త్ తెలంగాణ స్టేట్ యూనియన్ ప్రెసిడెంట్ కి కార్మిక విభాగ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్‌కు ఉద్యోగ సంఘాల తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఎండి ఎండి ఫజల్, గాదె రమేష్, శ్రీనివాస్, రజిత, సునీత, రమేష్ ,సురేష్, రమేష్, సూపర్వైజర్ వేణు స్టాఫ్ నర్స్ జయసుధ, బ్లడ్ బ్యాంక్ కృష్ణ,విజయ్, జనరల్ ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, అనిల్ కుమార్, అజిత, రాజయ్య వేణు, రాజు, రవి, సునీత, ధర్మమూర్తి, తిరుపతి ఉద్యోగులు పాల్గొన్నారు.

జయశంకర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-మహాదేవపూర్




జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామంలోని ముదిరాజ్ కులానికి చెందిన సుంకరి నాగరాజ్ (24) నిరుపేద కుటుంబానికి చెందిన నాగరాజ్ చిన్నప్పుడే అమ్మానాన్నలు కూడా చనిపోయారు. అప్పటినుండి సొంత అన్నయ్యలు సుంకరి సమ్మయ్య, రవి, దగ్గర ఉంటూ కూలి పనికి వెళ్లేవాడు. ఈ మధ్యకాలంలో లివర్ ఫెయిల్యూర్ అవ్వడంతో అనారోగ్యం పాలయ్యాడు. హాస్పటల్లో చూపించిన ప్రయోజనం లేకపోయింది. బుధవారం ఉదయం చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న ,కలసి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం స్వామి, రేగుల భాస్కర్, గడ్డం నాగేష్ ,బల్ల సంపత్, చింతకింది రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే ఎంఎల్ఏగా పోటీ చేయడానికి సిద్ధం

సీనియర్ నాయకుడు, రిటైర్డ్ డిఎస్పి బెల్లంకొండ నర్సింగరావు

నవతెలంగాణ-మహాదేవపూర్



అవకాశం ఇస్తే మంథని ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు సీనియర్ నాయకులు మాజీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బెల్లంకొండ నర్సింగరావు నవతెలంగాణ తో మాట్లాడారు. 1969 వపోలీస్ శాఖలు ఎస్సైగా డీఎస్పీ స్థాయికి ఎదిగి 2006 వ సంవత్సరంలో పదవి విరమణ పొం దానని అన్నారు. 1982వ సంవత్సరంలో తెలుగు దేశం పార్టీలో చేరి కరీంనగర్ జిల్లాలో పార్టీ నిర్వహ ణలో చురుకుగా పాల్గొన్నానని 1985 సంవత్సరం పదవికి రాజీనామా చేసి అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజక వర్గం నుండి తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థిగా కాంగ్రెస్ అభ్యర్థి దివంగత శ్రీపాదరావు పై పోటీచేసి ఓడిపోయానని అన్నారు. అసెంబ్లీ ఎన్ని కల్లో ఓడాపోయాక 1987లో కరీంనగర్ జిల్లా తెలు గుదేశం కార్యదర్శిగా, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, కాళేశ్వరం దేవస్థాన ఛైర్మన్,రాష్ట్ర హౌజింగ్ బోర్డు సభ్యుడు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ చైర్మన్‌తోపాటు ఆంధ్రప్రదేశ్ వెలమ సంఘం అధ్యక్షునిగా పని చేసిన అనుభవం ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీలో రాజకీయ నాయకునిగా పనిచే స్తూ మంథని నియోజకవర్గం లోని ప్రజలతో తనకు న్న సత్సంబంధాలతో ఆరు ఏడు మండలాలతో పాటు 70శాతం సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకో వడంలో ప్రముఖ ప్రాత్ర పోషించానని అన్నారు. పదవీ విరమణ పొందాక తెలంగాణ ఆవిర్భావ సమ యంలో మహా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వానికి రాష్ట్ర ప్రజల కోసం ఆయన చేస్తున్న ఆశయాలకు ఆకర్షితుడినై ఆయన ఆశయా లకు అనుగుణంగా నిస్వార్థ నాయకుడిగా మంథని నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ రాజకీయ నాయకుడిగా నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలతో సాధారణ సంబంధాలు కొనసాగిస్తూ పాత పరిచయాలతో పాటు ప్రస్తుత యువతతో అనుబం ధం పెంచుకున్నానని అన్నారు. జాతీయస్థాయిలో దేశానికి కేసీఆర్ లాంటి మహానాయకుడి అవసరం ఎంతైనా ఉందని అన్నారు.రాబోయే రోజుల్లో దేశ రాజకీయాల్లో తన సత్తాను చాటుతారని ఇది వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దేశానికి తెలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహా నాయకుడు కేసీఆర్ తోపాటు కేటీఆర్ లాంటి చైతన్యవంతమైన నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. తనకున్న సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని బట్టి మంథని నియోజకవర్గం అసెంబ్లీ టికెట్ ఆశిస్తూ తన అభిమాన నాయకుడు కేసీఆర్ కు లేఖ రాశానని అన్నారు. తనకు అసెంబ్లీ టికెట్ ప్రకటిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాదని ప్రస్తుత టిఆర్ఎస్ పార్టీ మంథని ఇంచార్జ్ పుట్ట మధుకు అసెంబ్లీ టికెట్ ఇస్తున్నట్లు ప్రకటించినా కెసిఆర్, కేటీఆర్ నాయకత్వంలో పుట్ట మధు తో కలిసి పనిచేస్తూ పుట్ట మధును మంథని నియోజక వర్గ ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి తన శాయశక్తుల కషి చేస్తానని అన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాల



మండలం లోని గోపాలపురం కాంగ్రెస్ మహిళా గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి తెలిపారు బుధవారం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు లక్ష్మి ఆధ్వర్యంలో గోపాలపురం గ్రామంలో మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు నూతన కమిటీ అధ్యక్షురాలుగా ఏకు సుగుణ ఉపాధ్యక్షురాలుగా తీర్థాల విజయ , అజ్మీర సుగుణ , నీలం సరూప , కటుకం అమరావతి, ప్రధాన కార్యదర్శి గా రాయరాకుల సప్న కార్యదర్శులుగా సులోచన , కవిత, లావణ్య , జయ , సౌందర్య కోశాధికారిగా తీర్థాల ఆదిలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా కొండ కోమల , వసంత , జ్యోతి , లక్ష్మి , సుమలత , భద్రమ్మ , సరోజన , వినోద , వనిత , చిన్న సారక్క. లను అనుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, ఏకు రవీందర్, గన్నారపు సదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి రక్కమేద్దీన్, తీర్థాల లక్ష్మీనారాయణ, గొర్రె సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏసి రెడ్డి వర్ధంతి సభను జయప్రదం చేయండి : సీపీఎం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



ఈనెల 28వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులు అమర జీవి కామ్రేడ్ ఏసి రెడ్డి నరసింహ రెడ్డి 32 వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో ఏసి రెడ్డి వర్ధంతి కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం జరిగిన మహోత్తర వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో జనగామ ప్రాంతంలో ప్రముఖ పాత్ర పోషించిన త్యాగధనుడు నిరాడంబర జీవి ఏసి రెడ్డి నరసింహా రెడ్డి త్యాగాల స్ఫూర్తితో మండలంలో పార్టీ బలోపేతం కోసం పార్టీ కార్యకర్తలు పాటుపడాలని కోరారు. ఈ నెల 28న జరిగే బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీపీఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బీవీ రాఘవులు హాజరవుతున్నారని. ఈ సభకు పార్టీ సభ్యులు ఏసి రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు, మూస్కు ఇంద్రారెడ్డి, పనికిరా రాజు, వేల్పుల కొమురయ్య, సిఐటియు నాయకులు ఏనుగతాల వెంకన్న, తోటరాజు, పెండ్లి భాస్కర్ రెడ్డి, రాచర్ల రాజు, గుండె సమ్మన్న, ఎం ఉప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : ఈనెల 28న జిల్లా కేంద్రంలో జరిగే వీరతెలంగాణ సాయుధ పోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ ఏసిరెడ్డి నరసింహారెడ్డి 32వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ ఘన్‌పూర్, చిల్పూర్ మండలాల కార్యదర్శులు మునిగెల రమేష్, సాదం రమేష్ పార్టీ శ్రేణులకు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎన్నకూస కుమార్, కోడెపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు సాదం పరమేష్, పోలు సంపత్, శ్రీనివాస్, ఊరడి రవి, మంద మహేందర్, భాస్కర్, గద్ద కుమార్, బిక్షపతి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



భారీ వర్షాలకు చెరువుల జలకళ - మత్తడి పోస్తున్న చెరువులు

నవతెలంగాణ-పాలకుర్తి

గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని చెరువులు, కుంటలకు జలకళ సంతరించకుంది. భారీ వర్షాలకు వరదల ఉధృతి పెరగడంతో మండలంలోని రాఘవాపురం శివారులో ఉన్న లో లెవెల్ కల్వర్టుల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. రాఘవాపురం, కిష్టాపురం గ్రామాల మధ్య వరద ఉండడంతో కార్మికులకు అంతరాయం కలిగింది. గూడూరు చెరువు మత్తడి ఉధృతంగా పోయడం వల్ల గోపాలపురంతో పాటు జఫర్‌గడ్ మండలాలకు వెళ్లే ప్రజలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. వరుస వర్షాలకు పాత ఇండ్లు కూలి పోవడంతో ప్రజలు పునరావాసం కోసం ఎదురుచూస్తున్నారు. భారీ వర్షాలకు మండలంలోని చెరువులు, కుంటలు నిండడంతో పాటు వరదల ఉధృతి ఎక్కువగా ఉందని చేపల వేటకు ఎవరు వెళ్లరాదని, వరదలు దాటే ప్రయత్నం చేయరాదని తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, ఎస్సై తాళ్ల శ్రీకాంత్ లు బుధవారం ప్రజలను కోరారు.భారీవర్షాల, వరదల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఎడతెరపి లేని వర్షాలు... ఉప్పొంగుతున్న వాగులు

నవతెలంగాణ-బయ్యారం

ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ఏజెన్సీ గ్రామాలలో నీరు చేరి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని పెద్ద చెరువు తీవ్ర ఉద్రిక్తంగా 4 అడుగుల ఎత్తులో మత్తడి పోస్తుంది. మండలంలోని పాకాల యేరు, అలిగేరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని తిమ్మాపురం, సుద్దరేవు వద్ద రాకపోకలు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



మణిపూర్ నిందితులను... కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-నరసింహులపేట

మణిపూర్లో మహిళలపై సామూహిక అత్యాచారం జరిపి వారిని నగ్నంగా ఊరేగించిన నిందితులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని గిరిజన శక్తి కురవి మండల అధ్యక్షులు జి.రమేష్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముగ్గురు మహిళలను హత్య చేసిన కిరాతకులను అనాగరికతను బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షాలే బాధ్యత వహించాలన్నారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అరాచకాలను అంతం చేయడంలో కేంద్ర, రాష్ట్రం ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయాయని ఆయన ఆరోపించారు. దేశంలో ప్రతిరోజు ఏదో ఒకమూల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని భారత దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దాడులు రోజురోజుకు పెరుగుతుందని ఆయన ఆరోపించారు. ఈ దాడులను ఎదుర్కోవాలంటే బడుగు బలహీన వర్గాల ప్రజలంతా ఐక్యమత్తంగా ఉండాలన్నారు. మణిపూర్‌లో జరిగిన సంఘటన మరొకచోట జరగకుండా ఉండాలంటే బాధ్యులైన వారిని బహిరంగంగా ఉరితీయాలని పేర్కొన్నారు.అప్పుడే అన్యాయానికి గురైన వారికి తగిన న్యాయం జరుగుతుందని ఆయన డిమాండ్ చేశారు.

డాక్టరేట్ సాధించిన గుగులోది యాకన్న



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని అక్యతండ గ్రామపంచాయతీకి చెందిన గుగులోతు ఆకు డాక్టరేట్ సాధించి ప్రజల మన్ననలు పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సింథసిన్ క్యారక్టరేషన్ బయోలాజికల్ అప్లికేషన్ ఆఫ్ సిల్వర్ గోల్డ్ కార్బన్ డాక్టరేట్ అనే అంశంపై పరిశోధన చేసి నివేదిక సమర్పించినందున ఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్రంలో ఆయనకు డాక్టర్ ప్రధానం చేశారు. డాక్టరేట్ సాధించడం పట్ల డిసిసి వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ రాజ్య నాయక్, రాజు, యాకూ అభినందించారు.

జూలై 30 మహబూబాబాద్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30 ఆదివారం మహబూబాబాద్‌లో ఎన్‌టీఆర్ స్టేడియంలో ఉదయం 8 గంటల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభించనున్నట్లు జిల్లా కార్యదర్శి బాస నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. 12 సంవత్సరాల పై బడిన క్రీడాకారులకు మహబూబాబాద్ జిల్లా స్థాయి జావెలిన్‌త్రో, 100 మీ, 400మీ పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఆగస్టు 7న హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి రెండవ నేషనల్ ఏఎఫ్ఐ జావెలిన్ డే స్పోర్ట్స్ మీట్‌కు ఎంపిక చేయనున్నట్లు నాగమణి తెలిపారు. పూర్తి వివరాలకు 9052670288 కార్యదర్శి బాస నాగమణి సంప్రదించగలరు.

కాంగ్రెస్ వేసే ప్రతీ అడుగు ప్రజా సంక్షేమం కోసమే : నవీన్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ వేసే ప్రతి అడుగు, చేసే ప్రతిపని ప్రజా సంక్షేమం కోసమేనని టీపీసీసీ రాష్ట్ర సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పెట్టం నవీన్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా సోషల్ మీడియా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, దాంట్లో సోషల్ మీడియా డిపార్ట్మెంట్ కీలకపాత్ర వహించి ప్రతి సమాచారాన్ని ప్రజలకు చేరవేసే విధంగా పాటుపడాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ పాలన చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఆ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కోరారు. స్థానిక సమస్యల మీద పోరాటం చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు, యువతకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇంటికి ఐదులక్షల సహాయం, రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 1500పెట్టుబడి, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, అమరుల తల్లిదండ్రులకు 25వేలపెన్షన్,అమరుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం, భూమి లేని నిరుపేదలకు ప్రతి ఏడాదికి 12,000, ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదికి రెండు లక్షలు ఉద్యోగాలు, నిరుద్యోగులకు 4000 నిరుద్యోగ భృతి, మహిళలకు ఎలక్ట్రిక్ స్కూటీ, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే ఇద్దరికి కనీస 5000 రూపాయల పెన్షన్, వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు, గౌడన్నలకు 4వేల రూపాయల పెన్షన్ అమలు చేస్తామని, సంక్షేమ పథకాలు గడపగడపకు చేరవేసే విధంగా వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి రామ్మూర్తి, జనగామ పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోటే శ్రీనివాస్, బండారి శ్రీనివాస్, కోడం శ్రీనివాస్, బిర్రు సత్యనారాయణ, మండల సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర కరుణాకర్, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ నరసింహ, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉపయోగపడని ప్రభుత్వం అవసరమా..?

బీఎస్పీ జనగామ జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం

నవతెలంగాణ-పాలకుర్తి

సామాన్య ప్రజలకు లబ్ధి చేకూర్చకుండా ఉపయోగపడని తెలంగాణ ప్రభుత్వం, పేద ప్రజలకు అవసరమా అని బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం ప్రశ్నించారు. అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు జిలుకర రవికుమార్ ఆధ్వర్యంలో మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన పేదలు తహసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ భూక్య పాల్‌సింగ్ నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జిలుకర రవికుమార్, జిల్లా అధ్యక్షుడు బసవగల్ల సిద్దయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్‌లు నిర్మించి ఎవరికి కేటాయించకుండా ఉత్సవ విగ్రహాలుగా ఉంచడంలో ఆంతర్య మేంటని ప్రశ్నించారు. ప్రజలను మభ్య పెట్టడానికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టార అని ప్రశ్నించారు. పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో నిరుపేదలు నిలువ నీడ లేకుండా ఉన్న పరిస్థితిలో భారీ వర్షాలకు తలదాచుకోడానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి వెళ్తే అధికార బలంతో పేదలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోంచి తరిమికొట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే గూడూరు గ్రామంతో పాటు అన్ని గ్రామాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు అందజేయాలని డిమాండ్ చేశారు. పేదలకోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ గ్రామాల్లోని పేదలను ఐక్యం చేసి బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పాలకుర్తి నియోజకవర్గంలో దొంగల పాలనా కొనసాగుతోందని ఆరోపించారు. అర్హులైన వారికి వెంటనే డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించకుండా కాలయాపన చేసి వచ్చే ఎన్నికలలో లబ్ధి పొందాలనుకుంటున్న మంత్రి ఎర్రబెల్లికి పేదలు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమని తెలిపారు. ఈకార్యక్రమంలో పాలకుర్తినియోజకవర్గం ఉపాధ్యక్షులు పడమటింటి భాస్కర్, నియోజకవర్గ ఇన్చార్జి సోమారపు ఉపేందర్, పాలకుర్తి మండల అధ్యక్షులు చెరిపెల్లి కుమార్, రాయపర్తి మండల అధ్యక్షులు రంజిత్ కుమార్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ తనిఖీ చేసిన తహసీల్దార్ అశోక్‌కుమార్

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తహసిల్దార్ ఎం.అశోక్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లోనే బాలికలతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా..? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని పరిశీలించారు. వసతి గృహంలో సౌకర్యాల గురించి హాస్టల్ వార్డెన్ రజినీ దేవిని అడిగి తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

చెట్ల కొమ్మలను తొలగించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-గూడూరు

కొత్తగూడ-గూడూరు మధ్య మార్గంలో నాజి తండా వద్ద లో లెవెల్ వంతెన వద్ద వరద ఉధృతి ఉండడంతో మధ్యలో ఎండిన చెట్లు కొమ్మలు అడ్డు రావడంతో ఇరువైపులా రాకపోకలు నిలిచిపోయాయి. గూడూరు మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పేనుక ప్రభాకర్, రమేష్, శ్రీనివాస్‌లు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. దీంతో కొత్తగూడ-గూడూరు మండలాల మధ్య నిలిచిపోయిన వాహనాలు ఇరువైపులకు వెళ్లిపోయాయి.



జిన్నెల వాగుపై బ్రిడ్జి నిర్మాణం జరిగేనా..?

వీడని నిర్లక్ష్యపు నీడలు - ఎందుకింత ఉదాసీనత - ప్రభుత్వాల, నాయకుల నిర్లక్ష్య వైఖరి - వాగు ప్రవహిస్తే, రాకపోకలు బంద్

నవతెలంగాణ-చిన్నగూడూరు

దేశ స్వతంత్రం సిద్ధించినా.. ప్రభుత్వాలు ఏర్పడినా...నూతనంగా రాష్ట్ర, జిల్లా, మండలాలుగా ఏర్పడిన కూడా ఇంకా పల్లే గ్రామాలకు రహదారులపై ప్రవహించే వాగు దాటుటకు సరైనా కల్వర్టు, బ్రిడ్జిలను ఏర్పాటు చేయ్యక పోవడం ప్రజలు నాయకులపట్ల పూర్తిస్థాయిలో విశ్వాసం కోల్పోతున్నారనేది జగమెరిగిన సత్యం. నాయకులు, ప్రజా ప్రతినిధులు గ్రామాలను అది చేశాం, ఇది చేశాం, అభివృద్ధి చేశాం అంటూ సొల్లు కబుర్లు చెప్పుతూ కాలం వెళ్లదీస్తున్నారు. ప్రజలుకు అవసరమయ్యే విధంగా నేటికీ కొన్ని గ్రామాలకు వాగులు, వంకలు ప్రవాహంతో రాకపోకలు బంద్ అవుతున్న ఘటనలను మనం వర్షాకాలం పరిస్థితుల్లో గమనిస్తూనే ఉన్నాం. అటువంటి పరిస్థితుల్లోనే చిన్నగూడూరు మండలంలోని మండల కేంద్రం నుండి పగడిపల్లి మధ్య జిన్నేల వాగు ఉంది. ఒకరోజు వర్షానికే జిన్నెల వాగు ప్రవహిస్తుంటది. ఏళ్ల తరబడి చుట్టుపక్క గ్రామాలు మండల కేంద్ర దాటి వెళ్లాలంటే వాగు ప్రవాహం తగ్గేవరకు ఆగవలసిందే. మరి ఎందుకు ఇంత జిన్నెల వాగుపై ఉదాసీనత ఉందో అర్థం కావటం లేదు. రెండు గ్రామాల ప్రజలు పలుమార్లు ఎమ్మెల్యే రెడ్యానాయక్ దృష్టికి తెచ్చిన కూడా స్పందన కరువైంది. ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి గ్రామీణ ప్రాంతాలకు సరైన రోడ్డు సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డంబాచారంగా ప్రచారం చేసుకుంటున్నాయి. కానీ అవి ఆచరణలో మాత్రం కనబడటం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి వీడిపోయి ఉద్యమాల ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికీ పది సంవత్సరాల



దశాబ్ది ఉత్సవాలు చేసుకుంటున్నాం. గ్రామాభివృద్ధి అంటే కేవలం గ్రామంలోని మౌలిక సదుపాయాల ఏర్పాటే కాక. ఊరు అవతల వాగులు, వంకలపై కూడా ప్రభుత్వాలు దృష్టి సారించి, బ్రిడ్జినో, కల్వర్టు ఏదో ఒకటి ఏర్పాటు చేసి ప్రజల కనీస అవసరాలను తీర్చాలనేదే నిజమైన ప్రజాస్వామ్యమని భావించవచ్చు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి జిన్నెల వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు : గునిగంటి మోహన్

చిన్నపాటి చినుకు పడిన జిన్నెల వాగు దాటకుండా వాగు ప్రవహిస్తుంటది. తెలియని వాళ్ల వాగు దాటే ప్రయత్నంలో కొట్టుకుపోయి చెట్ల సహాయంతో బయటపడిన సంఘటనలు ఉన్నాయి. పశువులు వాగు దాటుతున్న క్రమంలో కొట్టుకుపోయిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఒక రోజు వర్షానికే వాగు ఉధృతంగా ప్రవహిస్తుంటది. ఉదయం పూట వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులు, కూలీలు సాయంత్రం పూట ఇంటికి వచ్చే క్రమంలో వాగు దాటనీయకపోవడంతో కొన్ని కిలో మీటర్ల దూరం నుండి రావాల్సిన పరిస్థితి ఏర్పడ్డాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేయాలని కోరుకుతున్నారు.

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు : గూగులోత్ బిక్కు నాయక్

వాగు దాటాలంటే అత్యవసర సమయంలో సాహసపేతమైన ప్రయాణం చేస్తేనే అవతలి వైపుకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయి. వాగు వచ్చినప్పుడాల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు వాగు ప్రవాహాన్ని చూసి ఇరువైపుల కంచెలు ఏర్పాటు చేసి ప్రజలు దాట కుండా చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజల ఓట్లు కావాలి.. ప్రజల అవసరాలు మాత్రం పట్టవా..? అని ప్రశ్నించారు.

పగిడిపల్లి సర్పంచ్ : బానోత్ శిరీష మంగీలాల్

జిన్నెల వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు వినతి పత్రం ఇచ్చామని సర్పంచ్ శిరీష మంగీలాల్ తెలిపారు.

పంచాయతీ కార్మికుల సమ్మెతో...

గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త

నవతెలంగాణ-కాటారం

రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె బుధవారంతో 21 రోజుకు చేరుకుంది. పంచాయతీ కార్మికులు సమ్మెకు దిగడంతో చెత్త సేకరణ, తరలింపు నిలిచిపోయి, వీధుల్లో, రోడ్ల పక్కన, చెత్తా చెదారం దర్శనమిస్తోంది. దుర్వాసన వస్తోంది. డ్రెయినేజీల్లో మురుగునీరు స్తంభించింది. హోటళ్లు, వివిధ దుకాణాల వద్ద వ్యర్థాలంతా అక్కడే పడి ఉంటున్నాయి. దోమల బెడద కూడా పెరుగుతోంది. సమ్మె నేపథ్యంలో గ్రామాల్లో కనీస సేవలు కూడా అందకుండా పోతున్నాయని సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఆందోళన చెందుతున్నారు. చెత్త తరలింపు, రోడ్లు, డ్రెయినేజీలు శుభ్రం చేయడం, ట్రాక్టర్ల ద్వారా ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించడం, తాగునీటి సరఫరా తదితర సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొంటున్నారు. పలు చోట్ల వర్షాలతో మట్టిరోడ్లు బురదమయంగా మారగా, చెత్తాచెదారం బురదలో కలిసి దుర్వాసన వెదజల్లుతోందని చెబుతున్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు గ్రామ పంచాయతీ సిబ్బంది రోజురోజుకూ సమ్మె తీవ్రతను ఉధతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే ప్రయత్మం చేస్తున్నారు. తమను పర్మనెంట్ చేయాలని, జీతాలు పెంచాలని, తగిన రక్షణ పరికరాలు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ఆలోచించేసి పంచాయతి కార్మికుల సమస్య తీర్చాలని ప్రజలు పేర్కొంటున్నారు.

దనసరి సూర్య జన్మదిన వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు ఎమ్మెల్యే సీతక్క కుమారుడు ధనసరి సూర్య జన్మదిన వేడుకలు మణుగూరులో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలోపార్టీ యూత్ మండల అధ్యక్షుడు కోడి సతీష్, బీరెల్లి మాజీ సర్పంచ్ బెజ్జూరు శ్రీనివాస్, ఏసిఎస్ డైరెక్టర్ భాషా బోయిన, రమేష్, అల్లెం సాంబశివరావు, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రధాన కార్యదర్శి మర్రి నరేష్‌లు వేడుకలలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు సీతక్క వారసుడు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ విభాగం సెక్రటరీ సూర్య హాజరై కేక్‌కట్ చేసి పంచుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువాతో సూర్యనీ సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బెజ్జూరి శ్రీనివాస్, కోడి సతీష్, అల్లెం సాంబశివరావు, మరి నరేష్, భాష బోయిన రమేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా మేం ఉంటాం - మీ క్షేమం మా బాధ్యత

జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

నవతెలంగాణ-ములుగు



భారీ వర్షాలు కురుస్తున్న దష్టా ములుగు జిల్లా ప్రజలు తగిన జాగ్రత్తలతో అప్రమత్తంగా వ్యవహరించాలని అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. అనుకోని విధంగా ఏదైనా ప్రమాదం ఎదురైతే సహాయానికై వెంటనే డయల్ 100 చేయాలనీ లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించవలసిందిగా ఎస్పీ కోరారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలనీ విద్యుత్ తీగలకు దూరంగా ఉండవలెననీ, విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదనీ,చిన్నపిల్లలను బయటకు అస్సలే పంపరాదన్నారు. సాధ్యమైనంతవరకు ఇంట్లో గల ఎలక్ట్రానిక్ వస్తువుల కేబుల్స్ విడిగా ఉంచాలనీ, పిడుగుపాటు దృష్ట్య వర్షంలో ఎవరు చెట్ల కింద ఆశ్రయం పొందరాదనీ, పొలాల వద్దకు రైతులు ఎవరు మొబైల్ ఫోన్స్ తీసుకుపోరాదనీ, తీవ్రమైన ఈదురు గాలులు, భారీ వర్షాల వలన చెట్లు విరిగి ఎలక్ట్రిక్ వైర్స్ పై పడడం వల్ల రహదారులు, పొలాల పై పడి ఉంటాయి కావున రైతులు జాగ్రత్తగా గమనించాలన్నారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, విలువైన వస్తువులను ఆహారాన్ని జాగ్రత్త పరుచుకోవాలనీ,కూలిపోయే స్థితిలో ఉన్న మట్టి గోడలతో ఉన్న ఇల్లులు పాత భవనాలు వెంటనే కాలి చేసి సురక్షత ప్రాంతాలకు వెళ్ళాలనీ,వర్షాల కారణంగా బ్లాక్ అయిన రహదారులను జాగ్రత్తగా దాటాలన్నారు.రోడ్లపైగల మ్యానహోల్స్‌కు దూరంగా నడవాలనీ,వర్షం వల్ల వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది.కావున పరిమిత వేగంతో నడపాలి. అత్యవసరమైతే తప్ప రోడ్ల మీదకి రావద్దనీ, ఉధృతంగా ప్రవహిస్తున్న నదులు, వాగులు రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్లరాదని,వర్షాల కారణంగా ప్రభలే విషజ్వరాలు, అంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సాధ్యమైనంతవరకు కాచి చల్లార్చిన నీటిని త్రాగడం వలన ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచునని, అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలనీ అన్నారు.మీ క్షేమం -మా బాధ్యత అని దయచేసి సూచనలు పాటించాలని జిల్లా పోలీస్ యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు.

అధిక వర్షాల వేళ రైతులు మెళుకువలు పాటించాలి

నవతెలంగాణ -మహాముత్తారం



భారీ వర్షాల కారణంగా పత్తి పంటలకు తీ వ్ర నష్టం వాటిల్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మరి రైతులు ఇలాంటి పరిస్థితుల్లో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో మహాముత్తారం ఏవో రైతులకు వివరించారు. పత్తి చేనులో నీరు బ యటకు వెళ్లేలా కాలువలు ఏర్పాటు చేసుకోవా లి, వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత 10 గ్రా ములు 13-0-45లేదా 19:19:19 అనే నీటి లో కరిగిన ఎరువులను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. వారం వ్యవధిలో రెండు సార్లు పిచ్చికారి చేయాలి. తెగుళ్ల సోకకుండా కాంపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు, లీటర్ నీటికి కలిపి మొక్క మొదళ్ళ వద్ద నేల తడిచేలా వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి, తరువాత నెల ద్వారా ఎరువులు అందించేటప్పు డు ఎకరానికి 25 కిలోల యూరియాతో పాటు 10 కిలోల పొటాష్ ఎరువులను వేసి పోషకాలు అందించాలని ఆయన అన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన దుద్దిల్ల శ్రీను బాబు పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండలంలోని అడ్వాల చంద్రయ్య, చేతి రాజక్క, సుంకరి నాగరాజు గుండ్లపల్లి రాజయ్య, పొట్టల వంకయ్య, బెగుడా వీరయ్య ఇటీవల మృతి చెందారు. బుధవారం బాధిత కుటుంబ సభ్యులను శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే కోటిచింతల రామ్ మోహన్ రావు కూతురు అనారోగ్యంతో బాధపడుతుండగా పంరామర్శించారు. అలాగేమ హాదేవపూర్ కేంద్రంలో అ నారోగ్యంతో బాదపడుతున్న వారిని పరామ ర్శించారు. ఆ యనవెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.





కార్యకర్త అంతిమయాత్రలో పాల్గొన్న దుద్దిల్ల శ్రీను బాబు

నవతెలంగాణ-కాటారం



కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పాగే చంటి మృతి చెందగా పార్థివ దేహానికి దుద్దిళ్ల శ్రీనుబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతినీ తెలిపి అంతిమయాత్రలో పాల్గొన్నారు. శ్రీను బాబు వెంట మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు...

కళకళ్లాడుతున్న గోదావరి బేసిన్ జలాశయాలు

- శ్రీరామసాగర్, నిజాంసాగర్‌కు పెరిగిన ప్రవాహం
- రైతన్నలకు వరంగా వర్షాలు
- ముమ్మరంగా వ్యవసాయ పనులు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- హైదరాబాద్

రాష్ట్రంలో తాజాగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి బేసిన్ ప్రాజెక్టు పరిధిలోని జలాశయాలు కళకళ్లాడుతున్నాయి. నిండు కుండలా కనిపిస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో, రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రాజెక్టుల్లోకి వరద నీరు ఎక్కువగా చేరుతున్నది. పరీవాహక ప్రాంతాల్లోని ప్రాజెక్టులకూ వరద ప్రవాహాలు పెరిగాయి. శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు 1,21,008 ఇన్ ఫ్లో ఉండగా, 882 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 90.31 టీఎంసీలకు గాను,63.47 టీఎంసీలు నీళ్ల నిల్వఉన్నాయి. ఇప్పటికే నిండిన నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టుకు 48,475 క్యూసెక్కులు, కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 22.440 క్యూసెక్కుల వరద వస్తున్నది. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టుకు ప్రస్తుతం 5.99 క్యూసెక్కుల వరద వస్తుండగా, 385 క్యూసెక్కుల నీరు దిగువకు వెళుతున్నది. జలాశయం పూర్తి స్థాయి సామర్థ్యం 29.91 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 21.48 టీఎంసీలకు చేరుకుంది. మేడిగడ్డ వద్ద లక్ష్మీ బ్యారేజీకి 5,49,210 క్యూసెక్కుల వరద వస్తుండగా, 5.49 లక్షల క్యూసెక్కుల నీటిని 75 గేట్ల ద్వారా కిందకు వదులుతున్నారు. అదేవిధంగా మిడ్ మానేరు రిజర్వాయర్ లో 27.50 టీఎంసీల నీటీ సామర్థ్యం ఉండగా ప్రస్తుతం 15.72 టీఎంసీల నీరు నిల్వ ఉంది. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు రైతన్నలకు వరంగా మారాయి. వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నది. ఈమేరకు బుధవారం సమాచార, పౌరసంబంధాల శాఖ ఒక ప్రకటన జారీచేసింది.

దోస్త్ మూడోవిడత సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు 28

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మూడో విడతలో సీట్లు పొందిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసే గడువును ఈనెల 28 వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, విద్యాశాఖ కార్యదర్శి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వర్షాల నేపథ్యంలో బుధ, గురువారం రెండురోజులపాటు అన్ని విద్యాసంస్థలకూ ప్రభుత్వం సెలవులు ప్రకటించిందని పేర్కొన్నారు. దీంతో మొదటి, రెండు, మూడో విడతలో సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసిన వారు కాలేజీల్లో రిపోర్టు చేసే గడువు కూడా ఈనెల 28 వరకు పొడిగించామని తెలిపారు. అదేరోజు నుంచి డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మొదటి సెమిస్టర్ తరగతులు ప్రారంభమవుతాయని వివరించారు.

రైతులకు లాభాలను పెంచుకోవడంలో సహాయపడుతున్న గోద్రెజ్ ఆగ్రోవెట్ పీఐఎన్‌ఏ

నవతెలంగాణ-మహబూబ్ నగర్ : అగ్రో లిమిటెడ్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ కంపెనీ పీవైఎస్‌ఏ బ్రాండ్ ఉత్పత్తులు పత్తి రైతులకు ఎకరాకు అయ్యే సాగు ఖర్చును గణనీయంగా తగ్గించడంలో సహాయపడతాయని పేర్కొంది. ఈసందర్భంగా జీఏవీఎల్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్, సీఈఓ రాజవేలు ఎన్ కె మాట్లాడుతూ... జీఏవీఎల్ వద్ద తాము పర్యావరణ అనుకూల పత్తి ఉత్పత్తి పద్ధతులను ప్రోత్సహిస్తూ వ్యవసాయ ఉత్పాదకత, లాభదాయకతను మెరుగు పరచడానికి కట్టుబడి ఉన్నామన్నారు. తమ పీవైఎస్‌ఏ బ్రాండ్ ఉత్పత్తులు పత్తి రైతులకు గణనీయంగా ఖర్చును తగ్గిస్తున్నాయన్నారు. తద్వారా వారి ఆర్థిక విజయానికి సహకరించడం తాము గౌరవంగా భావిస్తున్నామన్నారు. భారతీయ రైతుల జీవనోపాధిని పెంచడమే తమ అంతిమ లక్ష్యం కాబట్టి, పీవైఎస్‌ఏ ఉత్పత్తి పోర్ట్ఫోలియో కింద కొత్త సాంకేతికతలను పరిచయం చేయడానికి, కొత్త మిశ్రమాలు, సూత్రీకరణలను ఆవిష్కరించడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. పీవైఎస్‌ఏ బ్రాండ్ విజయానికి 15 సహ-బ్రాండెడ్ కంపెనీలు, బహుళజాతి సంస్థలు, భారతీయ కంపెనీలతో కూడిన వ్యూహాత్మక భాగస్వామ్యం కారణమని చెప్పవచ్చన్నారు. పీవైఎస్‌ఏ బ్రాండింగ్ నాణ్యత నియంత్రణను నిర్ధారిస్తుందన్నారు. గోద్రెజ్, దాని సహ-మార్కెటర్ల మధ్య సహకారాన్ని మరింత పటిష్టం చేస్తూ రైతుల మధ్య నమ్మకాన్ని కలిగిస్తుందని ఆయన చెప్పారు.

వెట్టిచాకిరి

సర్కార్ ఆర్డర్ లేకుండానే పనులు

- వేతనం ఊసేలేదు
- పట్టించుకోని రెవెన్యూశాఖ
- మంత్రులు, కలెక్టర్లను కలిసినా ఫలితం శూన్యం
- ఇదీ కంప్యూటర్ ఆపరేటర్ల దుస్థితి
- మా కుటుంబాలు రోడ్డున పడ్డాయి :బాధితులు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ శాఖల్లో పర్మినెంట్ ఉద్యోగిగానో..కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలోనో ఇచ్చిన ఉత్తర్వుల మేరకు పనిచేయాల్సి ఉంటుంది. కానీ రెవెన్యూశాఖలో మాత్రం పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. ఆ శాఖలో ఏలాంటి ఆర్డర్ లేకుండానే కంప్యూటర్ ఆపరేటర్లతో పనులు చేయిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011లో భూ రికార్డులను ఆన్‌లైన్ చేశారు. అప్పటి నుంచి ఈ ఆపరేటర్లు పనిచేస్తున్నారు. రెవెన్యూశాఖ చేస్తున్న అన్ని పనులూ వీరి ద్వారానే కొనసాగున్నాయి. కానీ వీరికి వేతనం లేదు. ఉద్యోగ భద్రత లేదు. ఫలితంగా ఆయా ఉద్యోగుల కుటుంబాలు రోడ్డునపడ్డాయి. తమను ఆదుకోవాలని కోరుతూ మొరపెట్టుకోని మంత్రిలేడు...కలవని కలెక్టర్ లేరు. అయినా ఎక్కడేసిన గొంగళి అక్కడే చందంగా మారింది. అయితే బుధవారం సచివాలయానికి వచ్చిన వారు తమ గోడును వెళ్లబోశారు. తమను కనీసం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగానైనా గుర్తించాలని వేడుకుంటున్నారు.

2011 నుంచి...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మ్యాన్యువల్‌గా భూ రికార్డులను ఆన్‌లైన్ చేశారు. అప్పటి నుంచి కంప్యూటర్ ఆపరేటర్లు పనిచేస్తున్నారు. రాష్ట్రంలో 33జిల్లాలకు కలెక్టరేట్‌లు ఉన్నాయి. ఒక్కో కలెక్టరేట్‌కు ఐదుగురి చొప్పున 33జిల్లాలకు 165 మందిని ఆ కలెక్టర్లకు కేటాయించారు. 74 ఆర్‌డీఓ కార్యాలయాలకు ఒక్కో ఆర్‌డీఏకు ఇద్దరి చొప్పున 148 మందిని కేటాయించారు. 594 మండలాలకు ఒక్కొక్కరి చొప్పున 594 మందిని కేటాయించారు. వీరిలో 393 మందిని టీఎస్‌పీఎస్‌సీ ద్వారా రెగ్యులర్ టైపిస్టులుగా ప్రభుత్వం నియమించింది. 2006లో జీఓనెం.2618, 2011లో జీఓనెం.909 ద్వారా 302 మందిని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా నియమించింది. మిగిలిన 212 మంది కంప్యూటర్ ఆపరేటర్లకు మాత్రం ఏలాంటి ఆర్డర్‌లేదు. కానీ రెవెన్యూ శాఖ వారితో రెగ్యులర్‌గా పనులు చేయిచుకుంటోంది. అయితే వీరిని అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులుగా నియమించుకోవడానికి అనుమతి కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సీసీఎల్‌ఏ కమిషనర్ 2016లో లేఖ రాశారు. అప్పటి నుంచి ఈ ఫైల్‌లో ఏలాంటి కదలికలేదు.

పనులన్నీ వీళ్లకే

రెవెన్యూశాఖలో ఏ పని అయినా వీళ్లే చేయాలి. లేకపోతే అంతేసంగతులు. 12ఏండ్లుగా చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కంప్యూటర్ ఆపరేటర్ల శ్రమ ఎంతో ఉంది. వెబ్ ల్యాండ్, క్రాప్ బుకింగ్, జేఎల్‌ఆర్‌ఎంఎస్ పహణీలు, మీ-సేవా సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ప్రజావాణి, రేషన్‌కార్డుల జారీ, ఎన్నికల విధులు, సమగ్ర కుటుంబ సర్వే నివేదికలు, ధరణి, విపత్తుకు సంబంధించిన నివేదికలు, కోవిడ్-19లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ రిపోర్టులు, సాదాబైనమా నివేదికలు, ఇంటింటి సర్వేలు, కార్యాలయ ఉత్తర ప్రత్యుత్తరాలు, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ అంశాల వంటి వంటి పనులు రెగ్యులర్‌గా చేస్తున్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో ప్రాణాలను ఫణంగా పెట్టి పనిచేసినా ఫలితంలేకుండాపోయింది.

గుర్తింపు కరువు

'పర్మినెంట్ చేయాలని అడగడంలేదు. వేతనాలు పెంచాలని కోరడంలేదు. ఉద్యోగ భద్రత కల్పించాలి. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగానైనా నియమించాలి' అంటూ కంప్యూటర్ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆపరేటర్లకు ఏలాంటి వేతనం లేదు. మీ-సేవా కేంద్రాలకిచ్చే బడ్జెట్ ద్వారా వేతనాలు చెల్లిస్తున్నారు. దీంతో రూ.10వేలు దాటడంలేదు. ఒక్కోసారి రూ.5వేలు కూడా రావడంలేదని కొంత మంది ఆపరేటర్లు కంటతడి పెట్టారు. నాలుగేండ్లుగా వేతనం కరువైంది. కనీసం గుర్తింపులేదని వాపోయారు.

మంత్రులను కలిసినా..

తమ సమస్యలను పరిష్కరించాలని, రోడ్డున పడ్డ తమ కుటుంబాలను ఆదుకోవాలని ఆపరేటర్లు గతంలో మంత్రులను కలిసి విన్నవించారు.వారు సీసీఎల్ఏనూ కలిశారు. అన్ని జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లను కలిశారు. ఎక్కడికెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. కలెక్టర్లను కలిస్తే బడ్జెట్ లేదని సమాధానమిస్తున్నారు. విసిగివేసారిన వారు బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయానికి వచ్చారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్‌ను కలవడానికి వెళ్లారు. ఆయన బయటికెళ్తూ 'వీఆర్ఏ సమస్య పరిష్కారమయ్యాక చూద్దాంలే' అనుకుంటూ వెళ్లిపోవడం గమనార్హం.

చదువులకు పేదలు దూరం

నూతన విద్యా విధానంపై విద్యావేత్తల ఆందోళన

- వర్సిటీలు ప్రజా ఉద్యమాలతో మమేకం కావాలని పిలుపు



న్యూఢిల్లీ : నూతన విద్యా విధానం (ఎన్ఈపీ), యూనివర్సిటీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (సీయూఈటీ) కారణంగా అనేక మంది విద్యార్థులు విద్యకు దూరమవుతారని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పేదలు, బలహీన వర్గాల వారికి విద్య అందని ద్రాక్ష అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 'సంక్షోభంలో ఉన్నత విద్య' అనే అంశంపై జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో కేంద్ర విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయుల సంఘాల సమాఖ్య (ఫెడ్‌క్యూటా) ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు వందలాది మంది విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యూజీసీ మాజీ చైర్మెన్ సుఖ్‌దేవ్ థోరట్ ప్రసంగిస్తూ పేద విద్యార్థులు, విద్యార్థినులు, దళితులు, ఆదివాసీలు అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు దూరమై పోతారని చెప్పారు.

ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మాజీ డీన్ అనితా రాంపాల్ సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ కేంద్రంలోని పెద్దల అధికార దర్పం కారణంగా ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు తమ స్వతంత్రతను కోల్పోతాయని అన్నారు. విద్యార్థుల అవసరాలు కేంద్ర పాలకులకు అర్థం కావని చెప్పారు. మధ్య తరగతి వారిని ఎలా బుట్టలో వేసుకోవాలో నూతన విద్యా విధానానికి తెలుసునని వ్యాఖ్యానించారు. సెకండరీ స్థాయిలో ప్రస్తుతం ఐదు కోర్సులు మాత్రమే ఉన్నాయని, నూతన విద్యా ప్రణాళికలో 16 కోర్సులను చేర్చారని అంటూ పలు రాష్ట్రాలలో జరిగిన బోర్డు పరీక్షలలో యాభై శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాలేకపోయారని తెలిపారు.

విద్యార్థుల సమ్మెను పరిష్కరించాలంటూ అధికారులకు లేఖ రాసిన పాపానికి సస్పెన్షన్‌కు గురైన దక్షిణాసియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రవి కుమార్ ప్రసంగిస్తూ విశ్వవిద్యాలయాలు బలహీనంగా మారాయని చెప్పారు. సమాజం కులం, మతం ప్రాతిపదికన వ్యవహరిస్తే విశ్వవిద్యాలయాలు కూడా అదే దారిలో నడుస్తాయని అన్నారు. ఫీజుల పెంపుదలను వ్యతిరేకిస్తూ విద్యార్థులు ఆందోళనకు దిగడంతో జేఎన్‌యూపై దాడులు పెరిగాయని గుర్తు చేశారు. 'జామియా ఉపాధ్యాయ సంఘాన్ని సస్పెండ్ చేశారు. మమ్మల్ని కూడా సస్పెండ్ చేశారు. అయినప్పటికీ రెక్టార్లుగా పనిచేస్తున్న మా సహచరులు మౌనం వీడలేదు. విశ్వవిద్యాలయాలు తమ ప్రజాస్వామిక స్వభావాన్ని తిరిగి పొందాలంటే మేము ప్రజా ఉద్యమాలతో మమేకం కావాల్సిన అవసరం ఉంది' అని అన్నారు. మణిపూర్ హింసను, దళితులపై జరుగుతున్న దాడులను యూనివర్సిటీలు ఖండించాలని, ఇందుకోసం అందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయాలు ప్రజలతో కలిసిపోవాలని అంటూ మెక్సికో ఆందోళనను ప్రస్తావించారు.

ఉమ్మడి ప్రవేశ పరీక్ష పాఠశాల విద్యకు హాని కలిగిస్తుందని, విద్యార్థులు తరగతులకు హాజరు కాకుండా ప్రవేశ పరీక్ష కోచింగ్‌పై దృష్టి సారిస్తారని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రవేశ పరీక్షలో ఎక్కువగా సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగా ప్రశ్నలు అడుగుతారని, ఇది రాష్ట్ర బోర్డుల విద్యార్థులను నిరుత్సాహపరుస్తుందని ఢిల్లీ యూనివర్సిటీ హిందీ ప్రొఫెసర్ అపూర్వానంద్ చెప్పారు. యూజీసీకి పూర్తి స్వతంత్రత లేదని ఆయన అన్నారు.

పనులు పరిగెత్తించండి

- అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై సీఎస్ శాంతి కుమారి సమీక్ష



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. బుధవారంనాడామె డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బీ వెంకటేశం, కార్మిక శాఖ కమీషనర్ అహ్మద్ నదీమ్, పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్ సిన్హా, పశుసంవర్ధక శాఖ సంచాలకులు రామ్ చందర్, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ ,పౌర సరఫరాల శాఖ శాఖ కమీషనర్ అనీల్ కుమార్, రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జీఏడీ కార్యదర్శి శేషాద్రి తదితరులతో వారి శాఖల్లోని పనుల పురోగతిని సమీక్షించారు.

వర్షాలపై...

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్పీలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ అంజనీ కుమార్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, రజత్ కుమార్, సునీల్ శర్మ, విపత్తుల నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న బస్సులో రూ.28 లక్షలు అపహరణ

- సినీ పక్కీలో దోపిడీ
- వరుసగా ఒకే చోట మూడోసారి చోరీ

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

ఆగి ఉన్న ప్రయివేటు బస్సులో నుంచి రూ.28లక్షలు చోరీకి గురయ్యాయి. ఈ ఘటన బుధవారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం గోపులాయిపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి 65పై ఉన్న పూ.ఇత హోటల్ వద్ద జరిగింది. ఆ ప్రాంతంలో ఆగి ఉన్న బస్సుల్లో చోరీ జరగడం ఇది మూడోసారి. స్థానిక ఎస్ఐ సైదాబాబు, ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం..రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం మైలావర్ధపల్లిలోని కృష్ణాపురం కాలనీలో నివాసముంటున్న పాండా సుశాంత్‌కుమార్ త్రిశక్తి ప్లాస్టిక్ ట్రేడింగ్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఒడిశా రాష్ట్రంలో తనకు వ్యాపారంలో రావాల్సిన డబ్బుల కోసం వెళ్లారు. రూ.28లక్షలు తీసుకొని, ఒక బ్యాగులో రూ.24లక్షలు, మరొక బ్యాగులో రూ.4 లక్షలతోపాటు బట్టలు పెట్టుకొని హైదరాబాద్‌కు బయల్దేరాడు. ఈ క్రమంలో ఒడిశాలోని బరంపూర్‌లో ఆరెంజ్ ట్రావెల్స్ బస్సులో మంగళవారం రాత్రి ఎక్కాడు. ఆ బస్సును నార్కట్‌పల్లి శివారులోని జాతీయ రహదారి 65పై పూజిత హోటల్ వద్ద టీ, టిఫిన్ కోసం డ్రైవర్ ఆపారు. బ్యాగులను బస్సులోనే ఉంచి టీ కోసం అందరితోపాటు సుశాంత్ కూడా హోటల్‌కు వెళ్లాడు. అతడు తిరిగి వచ్చి చూడగా బ్యాగులు కనిపించలేవు. గుర్తు తెలియని వ్యక్తులు బ్యాగులు ఉన్న డబ్బును తీసుకుని పరారయ్యారు. బాధితుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.సినీపక్కీలో పక్కా ప్లాన్ ప్రకారం దోపిడీ జరిగింది. హోటల్ వద్ద అప్పటికే కాచుకూర్చుంటున్న దుండగులు.. ఆగి ఉన్న బస్సుల నుంచి ప్రయాణికులు దిగి హోటల్లోకి వెళ్లగానే చోరీకి పాల్పడుతున్నారు. ప్రయాణికులు దిగే వరకు వేచి ఉండి వెంటనే బస్సులోకి వెళ్లి బ్యాగులను వెతకడం.. డబ్బులు ఉన్న బ్యాగులను తీసుకొని వెంటనే వేరే వాహనంలో పరారవుతున్నారు. జాతీయ రహదారి వెంట ఇప్పటికే ఇలాంటి ఘటనలు మూడు జరిగాయి. ఆరెంజ్ ట్రావెల్స్ బస్సులో జరిగిన రూ.28 లక్షల దోపిడీ ముందస్తు ప్లాన్ ప్రకారమే జరిగినట్టు పోలీసులు ఒక నిర్ధారణకు వచ్చారు. స్థానిక పోలీసులతోపాటు జిల్లా యంత్రాంగం అప్రమత్తమై నిందితుల కోసం గాలింపు మొదలు పెట్టారు. అంతరాష్ట్ర దొంగలు ఈ చోరీలకు పాల్పడుతున్నట్టు అనుమానం వ్యక్తమవుతోంది.

ఒకే చోట మూడోసారి..

హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై పూజిత హోటల్ వద్ద మూడు సంవత్సరాల్లో మూడోసారి చోరీ జరిగింది. గతంలో రెండుసార్లు 20 లక్షల రూపాయలు, 20 తులాల బంగారం ఆగి ఉన్న బస్సు నుంచి అపహరణకు గురయ్యాయి. అదే తరహాలో బుధవారం రూ.28 లక్షల చోరీ జరిగింది.

సరికొత్త సంగీత ప్రయోగం

నవతెలంగాణ : వయాకామ్ 18 సహకారంతో బాలీవుడ్ మెలోడీని హిప్ - హాప్ గల్లితో సమ్మిళితం చేస్తూ పూర్తి సరికొత్త జోనర్ కు శ్రీకారం చుడుతూ చేపట్టిన మొట్టమొదటి సంగీత ప్రయోగం రాయల్ స్టాగ్ బూమ్బక్స్. పెహ్లే జైసీ బాత్ నహీ పాటను వయాకామ్ 18 భాగస్వామ్యంతో రాయల్ స్టాగ్ బూమ్బాక్స్ విడుదల చేస్తుంది. ఈ సందర్భంగా ర్యాపర్ డినో జేమ్స్ మాట్లాడుతూ... రాయల్ స్టాగ్ బూమ్బక్స్ వారు రూపొందించిన ఈ వినూత్న సంగీత ప్రయోగంలో తాను భాగం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సంగీతంపై తనకున్న విభిన్నమైన ఆలోచనకు ఈ సరికొత్త పాట ప్రతిబింబంగా నిలుస్తుందన్నారు.

టాలెంట్ హంట్ పరీక్ష ANTHE 2023 ను ప్రారంభించిన ఆకాష్ బైజూస్..

నవతెలంగాణ-హైదరాబాద్ : టెస్ట్ ప్రిపరేటరీ సర్వీసెస్‌లో జాతీయ అగ్రగామిగా ఉన్న ఆకాష్ బైజూస్ ఈరోజు తమ అత్యంత ఆదరణ పొందిన మరియు విస్తృతంగా కోరుకునే ANTHE (ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్) 2023 యొక్క 14వ ఎడిషన్‌ను ఆవిష్కరించింది. ఈ ప్రతిష్టాత్మక వార్షిక స్కాలర్‌షిప్ పరీక్ష IX-XII తరగతి విద్యార్థులు 100% వరకు స్కాలర్‌షిప్‌లు మరియు విశేషమైన నగదు అవార్డులతో తమ సామర్థ్యాన్ని వెలికితీయడానికి అవకాశాన్ని అందిస్తుంది. మెడిసిన్ లేదా ఇంజినీరింగ్‌లో ఆశాజనకమైన భవిష్యత్తు గురించి కలలు కనేలా యువ మనస్సులను శక్తివంతం చేస్తూ, ANTHE 2023 విజయానికి అసాధారణమైన గేట్‌వే గా నిలుస్తుందనే హామీ ఇస్తుంది. ANTHE స్కాలర్‌షిప్ గ్రహీతలు ఆకాష్‌లో నమోదు చేసుకోవచ్చు NEET, JEE, రాష్ట్ర CETలు, స్కూల్/బోర్డ్ పరీక్షలు మరియు NTSE మరియు ఒలింపియాడ్‌ల వంటి పోటీ స్కాలర్‌షిప్‌లతో సహా వివిధ పరీక్షలకు సిద్ధం కావడానికి నిపుణుల మార్గదర్శకత్వం మరియు మెంటార్ షిప్ పొందవచ్చు.

ఎవరి బలం ఎంత?

- ప్రభుత్వానికి అనుకూలం 356
- వ్యతిరేకం 153 • తటస్థం 28

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో గెలుపు పాలకపక్షానిదే అనే విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం లోక్‌సభలో బలాబలాలను బట్టి ప్రభుత్వానికి మద్దతుగా 356 మంది, వ్యతిరేకంగా153 మంది ఉండగా 28 మంది తటస్థంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయా పార్టీల బలాబలాలను పరిశీలిస్తే...

మోడీకి బాసటగా...

నరేంద్ర మోడీ ప్రభుత్వానికి లోక్‌సభలో 356 మంది సభ్యుల (స్పీకర్‌తో కలిపి) మద్దతు ఉంది. బీజేపీకి సొంతంగా 301 మంది సభ్యులు ఉన్నారు. భాగస్వామ్య పక్షాలైన శివసేన (షిండే)కు 13, రాష్ట్రీయ లోక్ జన్‌శక్తి పార్టీ (ఆర్‌ఎల్‌జేపీ)కి 5, అప్నాదళ్ సోనీలాల్ (ఏడీఎస్)కి ఇద్దరు సభ్యులు ఉండగా లోక్‌జనశక్తి పార్టీ (రామ్‌విలాస్), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్), అల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ (ఏజేఎస్‌యూ), నేషనలిస్ట్ డెమోక్రటిక్ ప్రొగ్రెసివ్ పార్టీ (ఎన్‌డీపీపీ), నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పీఎఫ్), నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ), సిక్కిం క్రాంతికారి మోర్చా (ఎస్‌కేఎం), మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్‌ఎఫ్) పార్టీలకు ఒక్కో సభ్యుడు ఉన్నారు. స్వతంత్ర సభ్యులు సుమలత, నవనీత్ కౌర్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారు. ఎన్డీఏలో భాగస్వాములుగా లేనప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లోని అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ పార్టీలు అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగానే ఉన్నాయి. వైసీపీకి 22 మంది, టీడీపీకి ముగ్గురు ఎంపీలు ఉన్నారు.

విపక్ష కూటమిలో...

కొత్తగా 26 పార్టీలతో ఏర్పడిన ప్రతిపక్ష కూటమి 'ఇండియా'కు 142 మంది సభ్యుల బలం ఉంది. కాంగ్రెస్‌కు 50 మంది ఎంపీలు ఉన్నారు. డీఎంకేకు 24, టీఎంసీకి 23, జేడీయూకి 16, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే)కు 6, ఎన్సీపీ (శరద్ పవార్)కి 4, సీపీఐ (ఎం)కు 3, ఎస్పీకి 3, ఐయూఎంఎల్‌కి 3, జేకేఎన్‌సీకి 3, సీపీఐకి ఇద్దరు సభ్యులు ఉండగా ఆప్, జేఎంఎం, ఆర్ఎస్పీ, వీసీకే, కేరళ కాంగ్రెస్ (మణి) పార్టీలకు ఒక్కో ఎంపీ ఉన్నారు. అయితే కూటమిలో లేని బీఆర్ఎస్ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చింది. ఆ పార్టీకి తొమ్మిది మంది ఎంపీలు ఉన్నారు. అలాగే ఎంఐఎంకు ఇద్దరు ఎంపీలు ఉన్నారు.

తటస్థంగా 28 మంది...

తీర్మానంపై తటస్థంగా ఉన్న పార్టీలకు 28 మంది ఎంపీలు ఉన్నారు. బీజేడీలో 12 మంది, బీఎస్పీలో 9, శిరోమణి అకాలీ దళ్ (సాద్)లో ఇద్దరు సభ్యులు ఉండగా జేడీఎస్, రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ (ఆర్ఎల్పీ), ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్), శిరోమణి అకాలీదళ్ (అమృత్‌సర్) పార్టీలకు చెందిన ఒక్కో సభ్యుడు, స్వతంత్ర అభ్యర్థి హీరా శరణ్య తటస్థంగా ఉన్నారు.

ఐదు స్థానాలు ఖాళీ

లోక్‌సభలో ఐదు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అందులో ఇటీవల అనర్హత వేటు పడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్థానం కూడా ఒకటి. ఘాజీపూర్, చంద్రాపూర్, పూణే, అంబాలా, వయనాడ్ స్థానాలు ఖాళీగా ఉన్నాయి.

బజాజ్ ఆటోలో ఎల్ఐసీ వాటాల విక్రయం

ఓపెన్ మార్కెట్‌లో 2% ఈక్విటీల అమ్మకం



ముంబయి : దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఓపెన్ మార్కెట్‌లో బజాజ్ ఆటోలో రెండు శాతం వాటాలను విక్రయించింది. బజాజ్ ఆటో లిమిటెడ్‌లోని తమ 147,12,999 షేర్ల నుంచి 89,77,945 ఈక్విటీ షేర్లకు తగ్గించుకున్నట్టు తెలిపింది. దీంతో పెయిడ్ అప్ కాపిటల్‌లోని వాటాలు 5.2 శాతం నుంచి 3.17 శాతానికి తగ్గాయని ఎల్ఐసీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ షేర్ ఒక్కంటిని సగటున రూ.4,772.18కు విక్రయించింది. 2022 నవంబర్ 16 నుంచి 2023 జులై 25 మధ్య కాలంలో ఓపెన్ మార్కెట్‌లో షేర్లను అమ్మేసింది. దీంతో 5.2 శాతం నుంచి 3.17 శాతానికి తగ్గడంతో దాదాపు 2.07 శాతం వాటాలను విక్రయించినట్లయ్యింది.

బజాజ్ ఆటో ద్విచక్ర, త్రిచక్ర వాహనాల తయారీలో ఉంది. దాదాపుగా 79 దేశాలకు ఎగుమతులు చేస్తోంది. ఇంతక్రితం మేలో హెచ్‌పీసీఎల్‌లో ఎల్ఐసీ తన వాటాలను 4.901 శాతం నుంచి 5,013 శాతానికి పెంచుకుంది. గడిచిన జూన్ మాసంలో ఎల్ఐసీ నూతన ప్రీమియం వ్యాపారం వసూళ్లు 21 శాతం పెరిగి రూ.24,970.82 కోట్లుగా నమోదయ్యింది. ఇదే సమయంలో ప్రయివేటు బీమా కంపెనీల వ్యాపారం 13 శాతం పెరిగి రూ.11,990.94 కోట్లుగా చోటు చేసుకుంది. బుధవారం బీఎస్ఈలో ఎల్ఐసీ షేర్ విలువ 0.84 శాతం పెరిగి రూ.628.50 వద్ద ముగిసింది.

స్విగ్గీ, హెచ్‌డీఎఫ్‌సీ నుంచి కోబ్రాండెడ్ క్రెడిట్ కార్డ్



న్యూఢిల్లీ : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీలు సంయుక్తంగా నూతన కో- బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్‌ను ఆవిష్కరించాయి. మాస్టర్ కార్డ్ పేమెంట్ నెట్‌వర్క్‌పై పని చేసే ఈ కార్డ్‌పై స్విగ్గీ ఫుడ్, గ్రాసరీ డెలివరీలపై 10 శాతం క్యాష్‌బ్యాక్ అందిస్తున్నట్లు తెలిపాయి. ఇతర రివార్డ్‌లు, ప్రయోజనాలు కల్పించనున్నట్లు పేర్కొన్నాయి. రవాణ అగ్రిగేటర్లు, ఇ-కామర్స్ వేదికలపై 5 శాతం క్యాష్ బ్యాక్ ఇస్తోన్నట్లు తెలిపాయి. ఇతర కొనుగోళ్లపై 1 శాతం క్యాష్‌బ్యాక్ కల్పిస్తోన్నాయి. ఆ మొత్తాలు స్విగ్గీ మనీలో జమ అవుతాయి.

బిజినెస్

సామ్‌సంగ్ ఐదో తరం ఫోల్డబుల్ ఫోన్ల విడుదల

సియోల్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ తన ఐదో తరం గెలాక్సీ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్లు జడ్‌ఫ్లిప్ 5 పేరుతో విడుదల చేసింది. ఇవి సొగసైన, కాంపాక్ట్ డిజైన్‌లు, లెక్కలేనన్ని కస్టమైజేషన్ ఎంపికలు, శక్తివంతమైన పనితీరుతో ప్రతి వినియోగదారునికి ప్రత్యేక అనుభవాలను అందిస్తాయని ఆ సంస్థ పేర్కొంది. సృజనాత్మక కోణాల నుంచి ఫోటోలను తీసేందుకు ఫ్లెక్స్ కామ్ వంటి అసాధారణ కెమెరా సామర్థ్యాలను కూడా అన్‌లాక్ చేస్తాయని పేర్కొంది. డ్యామేజ్ ప్రొటెక్షన్ కోసం గొరిల్లా గ్లాస్ విక్టస్ 2తో మరింత మన్నికగా ఉండేలా పలు జాగ్రత్తలు తీసుకుని తయారు చేసినట్లు పేర్కొంది.

ఎంఎస్ఎంఇలకు అన్‌సెక్యూర్డ్ రుణాలు

గోద్రేజ్ క్యాపిటల్ వెల్లడి

హైదరాబాద్ : గోద్రెజ్ గ్రూప్ ఆర్థిక సేవల విభాగం అయిన గోద్రెజ్ క్యాపిటల్ కొత్తగా ఎంఎస్ఎంఈల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన అన్‌సెక్యూర్డ్ (తనఖా రహిత) బిజినెస్ లోన్‌లను అందించనున్నట్లు ప్రకటించింది. ఈ రంగంలోని వ్యాపారాలు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తిస్తూ, గోద్రెజ్ క్యాపిటల్ వినూత్నమైన, సౌకర్యవంతమైన రీపేమెంట్ అవకాశాలతో వారి అవసరాలను తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు పేర్కొంది. పూర్తి డిజిటలైజ్డ్ ప్రాసెస్, వేగవంతంగా మంజూరు చేయటం, రుణాలను అందించటం, 60 నెలల వరకు చెల్లించే అవకాశం, సకాలంలో తిరిగి చెల్లింపులపై పరిశ్రమలో మొట్ట మొదటి రివార్డ్ ప్రోగ్రామ్‌తో సహా అనేక ఇతర ప్రయోజనాలను కూడా అందిస్తున్నట్లు పేర్కొంది. తొలుత 31 నగరాల్లో ఈ సేవలు అందించనున్నామని.. అందులో విజయవాడ, రంగారెడ్డి, విశాఖపట్నం, హైదరాబాద్ ప్రాంతాలు ఉన్నాయని తెలిపింది.

శ్రీరామ్ ప్రోటీన్స్‌కు భారీ ఎగుమతి ఆర్డర్

హైదరాబాద్ : కాటన్ సీడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలోని శ్రీరామ్ ప్రోటీన్స్ లిమిటెడ్‌కు 63,277 మెట్రిక్ టన్నుల పత్తికి ఎగమతి ఆర్డర్ దక్కినట్టు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలపింది. ఈ ఆర్డర్ నుండి కంపెనీకి రూ.50 నుండి 60 కోట్ల ఆదాయం రానుందని తెలిపింది. చైనాలోని షాంఘైకి 63277.20 మెట్రిక్ టన్నుల 100 శాతం కాటన్ నూలు ఎన్ఈసీసీహెచ్ 32ను ఎగుమతి చేయడానికి ఆర్డర్‌ను పొందినట్లు ప్రకటించింది. దీని ఫలితంగా వార్షిక లాభాల్లో 6 శాతం పెరుగొచ్చని అంచనా వేసింది.

డాక్టర్ రెడ్డీస్ లాభాల్లో 18% వృద్ధి

హైదరాబాద్ : ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీస్ 18 శాతం వృద్ధితో రూ.1,402.5 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,187.6 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.1,221 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ1లో 149 శాతం పెరిగి రూ.1,763.3 కోట్ల రెవెన్యూ నమోదయ్యింది.

వెల్‌స్పన్ కొత్త 'లోగో' ఆవిష్కరణ

న్యూఢిల్లీ : మౌలికవసతులు, వస్త్రాలు, పైపులు తదితర రంగాల్లో ఉన్న వెల్‌స్పన్ కంపెనీ నూతన బ్రాండింగ్‌లో భాగంగా లోగోను మార్చుకున్నట్టు ప్రకటించింది. ఈ నూతన బ్రాండ్ గుర్తింపు అనేది తదుపరి స్థాయి అవకాశాలు,విలువ,అనుభవాలను అందించడానికి దోహదం చేయనుందని పేర్కొంది.'ది ఎక్స్‌పోనెంట్' అని నామకరణం చేయబడిన కొత్త చిహ్నం చరిత్ర, భవిష్యత్తు రెండింటినీ సూచించడానికి ఆధునికీకరించిన వర్డ్‌మార్క్ చివరిలో పైకి ఎత్తినట్టుగా రూపొందించబడిందని తెలిపింది.

కార్ రుణాలపై బీఓబీ స్థిర వడ్డీ రేటు

హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) కార్లపై ఇచ్చే రుణాలపై స్థిర వడ్డీ రేటును ప్రవేశపెట్టినట్లు ప్రకటించింది. రుణగ్రహీతలకు కార్ లోన్‌లపై స్థిరమైన లేదా ఫ్లోటింగ్ వడ్డీ రేటు మధ్య ఎంపిక చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోన్నట్లు పేర్కొంది.